VISALAANDHRA Phone 6376 ఉదయం Regd. No. H. 20

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 103 | విజయవాడ 23—7—1967 ఆదివారం | 8 పేజీలు 15 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

20696

60 సం.లుగా ప్రఖ్యాతిగాంచినది!

నారసింహలేహ్యం [illegible] రు. 4-50

రోజాపుష్పలేహ్యం [illegible] 1-75

గంధకరసాయనం [illegible] 3-50

[illegible]

పి.శి.స. అండుకోల ఆయుర్వేద సమాజం
పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

ఆస్తి హక్కుల రద్దు ద్వారా గుత్త పెట్టుబడిదార్ల ఆటకట్టింపు

లోక్‌సభలో రాజ్యాంగ సవరణబిల్లుపై చర్చలో పాల్గొంటూ శ్రీ డాంగే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 22

ప్రాథమిక హక్కులనుండి ఆస్తి హక్కును మినహాయించాలని, లేకపోతే గుత్తాధిపతులనుండి దేశానికి ముప్పు తప్పదని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యస్ ఎ డాంగే ఈరోజు లోక్‌సభలో శ్రీ నాథ్‌పాయ్ తెచ్చిన అనధికార రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ స్పష్టంచేశారు

బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన రాజ్యాంగ సభకంటే, ప్రజలు ఎన్నుకున్న పార్లమెంటే ఉన్నతాధికార సంస్థ అని, అందువల్ల ప్రాథమికహక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు వున్నదని డాంగే స్పష్టం చేశారు.

అంతకుముందు చర్చలో పాల్గొన్న శ్రీ లోహియా, ప్రాథమిక హక్కుల్ని సవరించే అధికారం పార్లమెంటుకు వుంటే దేశంలో హిట్లర్‌లాంటి నియంతలు తలఎత్తే ప్రమాదం వున్నదని అన్నారు.

అందుకు డాంగే జవాబు చెపుతూ యిలా అన్నారు.

"ప్రాథమిక హక్కులు ముట్టుకోవటానికి వీలులేనంత పవిత్రమైనవి అయితే అవి దేవుని వరాలుగా మిగులుతాయి

అసలీ సందర్భంలో హిట్లర్ ప్రస్తావన ఎందుకో అర్థం కావటంలేదు. మన పరిస్థితులు వేరు. మన సంస్కృతి వేరు. దేశానికి నిజమైన ప్రమాదం ఈ రోజు హిట్లర్‌నుంచి కాదు, గుత్తపెట్టుబడిదారీవర్గంనుండి. అందువల్ల ఈ ఆస్తిహక్కు పోవాలనే నేను కోరుతున్నాను".

ఈ బిల్లు పాసయితే నియంతలు వస్తారని కొందరు చెప్పారు. నియంతలే అవతరించదలచితే పార్లమెంటులను సరితో [illegible] సంగతి గుర్తుంచుకోటం మంచిది."

బిల్లుపై సమగ్రంగా చర్చ జరగకుండానే సభ వాయిదా పడింది. వచ్చే వారం అనధికార బిల్లులకు వ్యవధి వచ్చినప్పుడు మిగతా చర్చ జరుగుతుంది.

శ్రీ [illegible] (పి ఎస్ పి.) మాట్లాడుతూ, ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయాలంటే పెద్ద ఎత్తున నష్టపరిహారాలను [illegible] చెల్లించవలసివస్తుందని, భూమి యివ్వాలంటే, ఈ బిల్లు ప్యాస్ కావాలి అని అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం సక్రమంగా వుండటానికి కొన్ని ప్రాథమికహక్కుల్ని సవరించాలని అన్నారు

అంతకుముందు న్యాయశాఖమంత్రి పి. గోవిందమీనన్ మాట్లాడుతూ, ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు వున్నదని స్పష్టంచేశారు

రాజ్యాంగం 368 నిబంధనను నాథ్‌పాయ్ ప్రతిపాదించిన బిల్లు కేవలం వివరణ యిస్తుందని చెప్పారు.

ప్రాథమిక హక్కుల విభాగంలోని ఏ క్లాజును మార్చే అధికారం పార్లమెంటుకు లేదని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుయిచ్చిన దృష్ట్యా ఈ రాజ్యాంగ సవరణబిల్లు తేవలసి వచ్చిందని నాథ్‌పాయ్ ప్రతిపాదించిన బిల్లు లక్ష్యంలో పేర్కొనబడింది.

గతంలో తెచ్చిన రాజ్యాంగ సవరణలన్నీ అంతకు పూర్వం ప్రజలకు యిచ్చిన హక్కులను హరించలేదని [illegible] న్యాయమంత్రి వివరించారు.

ప్రాథమిక హక్కుల్ని సవరించే అధికారం పార్లమెంటుకు యిస్తే ప్రాథమిక హక్కులు అన్నీ హరించుకుపోతాయనే భయానికి ఆస్కారంలేదని చెప్పారు.

(1950 ప్రాథమిక హక్కుల్ని హరించటానికి గతంలో పార్లమెంటు బాధ్యతారహితంగా వ్యవహరించిన ఉదాహరణ లేదు. బ్రిటన్‌లో పార్లమెంటుకు సర్వాధికారాలున్నాయి. కాని ప్రాథమిక హక్కుల్ని హరించటం వంటి చర్యలను బ్రిటిష్ పార్లమెంటు చేపట్టలేదు" అని మంత్రి చెప్పారు.

ఈ బిల్లు ప్యాసయితే తనవంటి వారికి [illegible] లోహియా అన్నారు.

బెంగాల్ శాసన మండలి ఉప ఎన్నికల ఫలితాలు

ఒక కాంగ్రెస్ అభ్యర్థి, మరొక ఐక్యసంఘటన అభ్యర్థి గెలుపు

కలకత్తా, జూలై 22

పశ్చిమ బెంగాల్ శాసనసభా నియోజక వర్గం నుండి శాసన మండలికి నేడు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి ఒకరు, ఐక్య సంఘటన అభ్యర్థి ఒకరు గెలుపొందారు.

కాంగ్రెస్‌పార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీమతి శాంతిదాస్, ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ జహోరా ముసుక్ [illegible] (ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ) గెలుపొందారు.

శాసనమండలి సభ్యులైన శ్రీ. కె. కె. భట్ పార్లమెంటుకు, శ్రీ మహమ్మద్ [illegible] శాసనసభకు గత ఎన్నికల్లో ఎన్నికైన కారణంగా నేడు ఈ ఉప ఎన్నికలు జరగవలసి వచ్చింది.

శ్రీమతి శాంతి దాసుకు 143 ఓట్లు రాగా, ఆమెతో పోటీచేసిన ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ సుధీర్‌చంద్ బనర్జీకి (రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ) 123 ఓట్లు వచ్చాయి. 7 ఓట్లు చెల్లలేదు.

రెండవ స్థానానికి జరిగిన పోటీలో ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ జహోరా ముసుక్‌మండికి 152 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థికి 135 ఓట్లు వచ్చాయి. ఆరు ఓట్లు చెల్లలేదు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ అనిల్ మండల్‌కు ఒక్క ఓటు కూడా రాలేదు.

బెంగాల్ శాసనసభలోని మొత్తం సభ్యుల సంఖ్య 284 కాగా, 283 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ అజయ్‌కుమార్ అనారోగ్యకారణంగా ఓటింగ్‌లో పాల్గొనలేదు.

శాసనసభలో ఐక్యసంఘటన బలం 15[illegible] ఇందులో 151 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీబలం 132. కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాలపై శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సి. సేన్ వ్యాఖ్యానిస్తూ "శాసనసభలో మా బలం క్రమంగా పెరుగుతున్నట్లు ఎన్నికల ఫలితాలు చూపిస్తున్నాయి. ఐక్యసంఘటన వేరు పడిపోతున్నారు" అని అన్నారు.

రాష్ట్ర సమాచారశాఖమంత్రి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సోమనాథ్ లాహిరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 'ఊహించినట్లే' ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయి. గతంలో అలా జరిగాయి కూడా. ఏ విధమైనప్పటికి మాకు ఈ ఎన్నికలు సంతోషకరమైనవి కావు' అని అన్నారు.

మధ్యంతర ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వ సుముఖత?

న్యూఢిల్లీ, జూలై 22

మధ్య ప్రదేశ్‌లో శ్రీ డి పి మిశ్రా ప్రభుత్వం అధికార భ్రష్టత్వం పొందినపక్షంలో, శ్రీ మిశ్రా సూచన మేరకు మధ్యంతర ఎన్నికలకు కేంద్రం అంగీకరించవచ్చుననే అభిప్రాయం, రాష్ట్రపతితో చర్చల సందర్భంగా తనకు కలిగినట్లు సంయుక్త విధాయక దళ్ నాయకురాలు గ్వాలియర్ రాజమాత నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

రాష్ట్రంలోని పెద్ద జిల్లాలో వర్షం కొరత తదితర కష్ట పరిస్థితుల దృష్ట్యా, మధ్యంతర ఎన్నికలవ్యయాన్ని అనవసరంగా రుద్దటం భావ్యం కాదని భావిస్తున్నానని, శాసనసభలో ఉన్న మెజారిటీతో [illegible] సంయుక్త విధాయకదళ్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరుతున్నానని అన్నారు.

అయితే మధ్యంతర ఎన్నికలను కేంద్ర ప్రభుత్వం మధ్యప్రదేశ్ పై రుద్దితే ఆ సవాలును ఎదుర్కొంటాం అని ఆమె అన్నారు.

కాంగ్రెస్ దుష్పరిపాలనతో విసిగి వేసారి వున్న రాష్ట్ర ప్రజలు మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తుడిచిపెడతారని ఆమె అన్నారు.

మధ్య ప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలను ఎదుర్కొనవలసివస్తే ముఖ్యమంత్రి శ్రీ డి.పి.మిశ్రాను సవాల్ చేసేందుకు తాను సిద్ధంగా వున్నానని గ్వాలియర్ రాజమాత నేడిక్కడ అన్నారు

అధికార పార్టీ ఇప్పుడు తనకి లేనప్పటికీ, [illegible] చేసి ఆయన పదవి కాంగ్రెస్‌ను ఓడించి దానిని అంతం చేస్తానని చెప్పారు. రాష్ట్రపతిని కలుసుకున్న అనంతరం పత్రికల వారితో ఇష్టాగోష్ఠి మాట్లాడుతూ ఆమె పై విధంగా అన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన [illegible] పార్టీ ప్రతినిధులతో కాక రాష్ట్రప్రజల [illegible] దృష్ట్యా చేయాలని [illegible] ఐక్యసంఘటన నాయకురాలు రాజమాత చెప్పారు.

ముఖ్యమంత్రి [illegible] ఆమోదించవలసిన అవసరం లేదని తాను రాష్ట్రపతికి చెప్పానన్నారు. [illegible] మధ్యంతర ఎన్నికలు [illegible].

కాంగ్రెస్‌నుండి 36 మంది వెలుపలికి రావటానికి కారణం ఏమిటని [illegible] ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ శ్రీ డి.పి.మిశ్రా నిరంకుశత్వానికి విసిగిపోవటమే కారణమన్నారు. శాసనసభను సమావేశపరచటం కోసం ముఖ్యమంత్రి హక్కు అని ప్రధానమంత్రి చెప్పటం [illegible] రాజమాత చెప్పారు.

మిశ్రా ప్రకటన

మధ్యప్రదేశ్ సంక్షోభం విషయమై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డ్ ఏ నిర్ణయం చేసినా దానికి కట్టుబడి వుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా ఈరోజు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ కమిటీ ప్రత్యేక సమావేశంలో శ్రీ మిశ్రా మధ్యప్రదేశ్ ప్రభుత్వ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు.

సమావేశంలోని కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ మిశ్రా సమాధానమిస్తూ కాంగ్రెస్ నుండి వెళ్ళిపోయిన సభ్యులు స్వంత ప్రయోజనాల కోసం పార్టీని వదలి వెళ్ళారని చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ

(మిగతా 7వ పేజీలో)

కార్మిక సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నత్తనడక

శాసనసభలో ప్రభాకరచౌదరి విమర్శ

('విశాలాంధ్ర' విలేకరి)

హైదరాబాద్, జూలై 22

కార్మిక సమస్యలను పరిష్కరించుటలో కార్మికశాఖ నెమ్మదిగా నత్తనడక నడుస్తున్నదని నేడు శాసనసభలో కార్మిక ఉద్యోగ వసతుల పద్దుపై జరిగిన చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి విమర్శించారు

ధరల పెరుగుదలను గమనంలోకి తీసుకుంటే 1964 నుంచి నేటివరకు ఆహార పదార్థాల ధరలు 97 పాయింట్లు పెరిగాయని అంతకుముందు 14 ఏండ్లలో దాదాపు 30 పాయింట్లు మాత్రమే పెరిగాయని వివరించారు.

ఒకవైపు ధరలు ఆకాశమంటుతున్న దశలో కార్మికుని ఆదాయాలు పెరగనిస్థితిలో పారిశ్రామిక శాంతి ఎలా వుంటుందని సూటిగా ప్రశ్నించారు.

సమ్మెల కారణంగా ఉత్పత్తి దెబ్బతిన్నదని చెబుతున్నారు. 1962లో 1,53,000 సమ్మె రోజు లుంటే 1964 లో 4,00,000 సమ్మె రోజు లున్నాయి. సమ్మె రోజులు పెరగటానికి గల, తద్వారా ఉత్పత్తి తగ్గుదలకు గల కారణం యాజమాన్యం బాధ్యత కార్మికశాఖదే. కార్మికశాఖ జాగ్రత్త వహించి సమస్యలను పరిష్కరించ గలిగివుంటే ఈ పరిస్థితి వుండేది గాదని ఆయన తెలిపారు.

ఎన్నడో తయారుచేసిన కనీస వేతనాల పట్టాన్ని నేటికీ పునర్వ్యవస్థీకరించకపోవటం సమ్మెలకు మూలకారణమని, ప్రెస్‌కార్మికుల, మెటల్ ఫౌండ్రీల కనీసవేతనాల చట్టాలను ప్రభుత్వం నోటిఫికేషన్ చేయకపోవటం వల్లనే ప్రెస్ కార్మికులు సమ్మె చేయవలసి వస్తున్నదని శ్రీ ప్రభాకర చౌదరి తెలిపారు.

కార్మికశాఖ చాలా లోపభూయిష్టంగా వున్నదని, ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిన ఈ సంక్షోభ సమయంలో కార్మికుల వేతనాల పెంపుదలను పూనుకోకపోతే అవాంఛనీయ పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

కార్మికశాఖ అసమర్థతను తెలుపడానికి ఒకటి, రెండు ఉదాహరణలు పేర్కొంటే చాలు. శ్రీకాకుళంలో 12 ఏండ్ల క్రితం ఒక కార్మికునికి నష్టపరిహారం అవార్డు ఇస్తే ఇంతవరకు అమలు జరపలేదు. విజయవాడలోని మాక్‌మిన్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజ్‌మెంటు 14 నెలలుగా నష్టపరిహారం అవార్డు తీర్మానాన్ని అమలు జరపలేదని ఆయన పేర్కొన్నారు.

చార్మినార్‌కంపెనీ లాకౌట్: కార్మికశాఖ పత్తాను

ప్రభుత్వానికి రోజుకు రు. 5 లక్షల ఎక్సైజు సుంకం లభించే వజీర్ సుల్తాన్ కంపెనీ (చార్మినార్) యాజమాన్యం లాకౌట్ ప్రకటిస్తే కార్మికశాఖ మిన్నకుండా వున్నదని విమర్శించారు.

కార్మికులకు జీతాలు ఇవ్వవలసిన తేదీ [illegible], సరిగా 10 వ తేదీన హఠాత్తుగా లాకౌట్ ప్రకటించారని, కార్మికశాఖ పత్తాలేకపోతే అంత ధైర్యంగా యాజమాన్యం వ్యవహరించగలదా అని మంత్రిని ప్రశ్నించారు.

గతంలో కార్మిక సంఘంతో చేసుకున్న ఒప్పందానికి, పారిశ్రామిక ప్రతిపత్తికి వ్యతిరేకంగా సుల్తాన్ టుబాకో కంపెనీ యాజమాన్యం వ్యవహరించిందనీ, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పేరుతో 578 మంది కార్మికులను పనినుండి తొలగించిందని పేర్కొన్నారు.

ఏకార్మికుడు కూడా తన జీవనోపాధిని వదులుకోడని, ఆకంపెనీ యాజమాన్యం రకరకాలుగా భీభత్స వాతావరణాన్ని సృష్టించటం వల్లనే ఉద్యోగ విరమణ గావించవలసిన పరిస్థితులు వచ్చాయని ఇంత బీభత్సం జరిగితే కార్మికశాఖ ఏమి చేస్తున్నదని ప్రశ్నించారు. కార్మిక శాఖామాత్యులు తన సమాధానంలో అధికారులు అందజేసిన యాజమాన్యం వాదనను చెబుతారని తెలిసినప్పటికీ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నానన్నారు.

రాజ్యసంస్థ ఆంధ్ర పేపరుమిల్లులో సంవత్సరాల తరబడి కార్మికులకు [illegible] వేతనము చెల్లించటం లేదని అన్నారు.

దినసరి చేస్తున్న కార్మికులకు అంతకుముందున్న కార్మికుల కంటే వేతనాలు 3, 4 రెట్లు ఎక్కువ యిస్తున్నారని, ఇతర ప్రాంతాలనుండి తీసుకొచ్చి నియమించిన వాచ్‌మెన్‌లకు స్థానిక వాచ్‌మెన్‌లకన్నా ఎక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు.

ఈ రకంగా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంటే కార్మికశాఖ అధికారులు చేసినదేమిటని ఆయన ప్రశ్నించారు.

ఈ పద్దుపై చర్చను ప్రారంభిస్తూ డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ ఈశ్వరరెడ్డి ప్రభుత్వం మాటల్లో సామ్యవాద సిద్ధాంతాలను వల్లిస్తుందేగాని కార్మికులకు ఎలాంటి మేలు చేకూర్చటంలేదని విమర్శించారు.

శ్రీ జి సంజీవరెడ్డి (కాం), మాట్లాడుతూ కార్మికశాఖ అసమర్థవంతంగా పనిచేస్తున్నదని విమర్శించారు.

తరువాత ఇంకా నేటిచర్చలో శ్రీయుతులు ఇ. వాదపల్లి (కాం), శ్రీ రజబలి (మార్క్సిస్టు) టి నాగయ్య (కాం) వి.రామారావు (జనసంఘ్) లు కూడా పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ పరిస్థితిపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 22

మధ్యప్రదేశ్ పరిస్థితిపై సోమవారం నాడు రాజ్యసభలో చర్చజరగగలదని తెలియ వచ్చింది.

సి. ఎస్. పి. సభ్యులు శ్రీ [illegible] ప్రవేశ పెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై సోమవారంనాడు సభలో చర్చ జరుగుతుంది.

బెంగాల్ కాంగ్రెసు చీఫ్ విప్ తీవ్ర నిరసన; హెచ్చరిక

కలకత్తా, జూలై 22

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ పార్టీ నాయకత్వం అవలంబిస్తున్న ధోరణి శోచనీయంగా వుందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాసనసభాపక్షం చీఫ్ విప్ శ్రీజగన్నాథ్‌కోలే నేడుపత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ విమర్శించారు.

పార్టీలను మార్చే ధోరణిని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ప్రోత్సహిస్తున్నదని తీవ్రంగా పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయ చూస్తున్నదని ఆయన విమర్శించారు

శ్రీ జగన్నాథ్‌కోలే కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా యిస్తారంటూ కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను గురించి విలేకరులు ప్రశ్నించగా, ఇంకా తానొక నిర్ణయానికి రాలేదని ఆయన సమాధాన మిచ్చారు.

ఆగష్టు 3 వరకు రాష్ట్ర శాసనసభ సమావేశం

హైదరాబాద్, జూలై 22

రాష్ట్ర శాసనసభ సమావేశం ఆగష్టు 3 వ తేదీవరకు కొనసాగుతుందని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు.

భూమిశిస్తు బిల్లు ఆగష్టు 1, 2 తేదీలలోనూ, ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ చట్టం సవరణ బిల్లు ఆగష్టు 3 వ తేదీన చర్చకు వస్తుందని చెప్పారు

శాసనమండలి సమావేశం తిరిగి జూలై 31 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుంది

ఆగస్టు 4 న ప్రధానిచే సాగర్ నీరు విడుదల

హైదరాబాద్, జూలై 22

ఆగష్టు 4 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాగార్జునసాగర్ నీటిని విడుదల చేస్తారని ముఖ్య మంత్రి నేడు శాసన సభలో చెప్పారు.

శ్రీ వావిలాల ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రిపై విషయాన్ని చెప్పారు.

డి.ఎం.కె. ఆధ్వర్యాన తమిళనాడ్‌లో 'కోర్కెల దినం'

మద్రాసు, జూలై 22

సేలంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలని, [illegible] కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, గత ఎన్నికల్లో ఐక్యసంఘటనగా పోటీచేసిన డి. ఎం. కె. తదితర పార్టీలు నేడు రాష్ట్ర వ్యాపితంగా 'కోర్కెల దినాన్ని' జరుపుకున్నాయి.

రాష్ట్రంలోని అన్ని పట్టణాలలోనూ 'కోర్కెల దినాన్ని' పాటించి సభలు జరుపవలసిందిగా పాలకపక్షమైన డి. ఎం. కె. పిలుపునిచ్చింది.

ఈ ఆందోళనోద్యమంలో పాల్గొనవలసిందిగా కాంగ్రెస్‌పార్టీకి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఆహ్వానం పంపారు. అయితే ఈ ఉద్యమంలో పాల్గొనరాదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ కాంగ్రెస్ కార్యకర్తలను ఆదేశించారు.

తమిళనాడ్‌కు అత్యంత అవసరమైన ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణిని [illegible] సభలో తీర్మానాలు ఆమోదించవలసిందిగా డి. ఎం. కె. ఒక సర్క్యులర్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఒక [illegible] డి. ఎం. కె. ప్రారంభించింది.

'కోర్కెల దినం' సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై, మంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రభృతులు పాల్గొన్నారు.

ఫెర్నాండెజ్ ఆంధ్ర పర్యటన రద్దు

హైదరాబాద్, జూలై 22

ఆంధ్రప్రదేశ్‌లో రెండురోజులు పర్యటించే నిమిత్తం నేడిక్కడకు రావలసిన ఎస్. ఎస్. పి. నాయకులు పార్లమెంటు సభ్యులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తన ఆంధ్ర పర్యటనను రద్దుచేసుకున్నారు.

ముదివర్తి గ్రామంలో వ్యవసాయ కార్మికుల సమ్మె

4 రోజులపాటు గ్రామ రజకులచే సానుభూతి సమ్మె: చివరకు భూస్వాములు లొంగివచ్చిన ఉదంతం

నెల్లూరు, జూలై 21

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా ముదివర్తి గ్రామ వ్యవసాయ కార్మికులు 12 రోజుల పాటు సమ్మె సాగించి, తమ కోర్కెలను సాధించుకొన్నారు.

జూలై 6 నుంచి 18వ తేదీ సాయంత్రం వరకు ఈ సమ్మె జయప్రదంగా సాగింది ఈ సమ్మెకు సానుభూతిగా గ్రామంలోని రజకులు 4 రోజులపాటు సానుభూతి సమ్మె చేయటం ఒక విశేషం.

ఈ గ్రామంలో వందల ఎకరాలు కలిగి వున్న భూస్వాములు తమ [illegible] వాటిని [illegible] కోరవలసి వచ్చింది

గత ఎన్నికలలో ఈ గ్రామంలో భూస్వాములు [illegible] స్థానిక శాసన సభ్యులు శ్రీ [illegible] రెడ్డి [illegible] వుంది.

భూస్వాములంతా [illegible] సమ్మెను [illegible] చేయాలని [illegible] సాధ్యం కాలేదు. చివరకు వ్యవసాయ కార్మిక పెద్దల వద్దకు భూస్వాములు రాకతప్పలేదు.

రోగిష్ఠ వారికు యిచ్చే నెల జీతం 1 బస్తాకు [illegible] ఇచ్చిన ఒప్పందం ప్రకారం [illegible] 7 బస్తాలు రాగా, ఇక 10 బస్తాలు [illegible] వ్యవసాయ కార్మికులు అంగీకరించారు.

[illegible] రోజుకూలి 3 రూపాయలు వుండేవి. ఇకముందు రోజుకూలి [illegible] కూలి [illegible].

ఈ సమ్మె పోరాటంలో [illegible] శ్రీ [illegible] వ్యవసాయ కార్మిక సంఘ [illegible] కృషి చేశారు.

సమ్మె [illegible] వ్యవసాయ కార్మిక [illegible] ఈ సమ్మె విజయవంతం [illegible] వ్యవసాయ కార్మికుల [illegible] పోరాటాన్ని ఉత్తేజపరిచారు.

నోబెల్ బహుమతి గ్రహీత ఆల్బర్ట్ లుటూలి మృతి

[illegible], జూలై 21

[illegible] నోబెల్ శాంతి బహుమతి గ్రహీత [illegible] ఆల్బర్ట్ లుటూలి [illegible] ఆయన తీవ్రంగా గాయపడ్డారు. [illegible] ఆసుపత్రికి తరలించారు [illegible] లేకపోయింది.

1960 లో [illegible] నుంచి దక్షిణాఫ్రికా ప్రభుత్వం [illegible] చేసింది.

'నక్సల్ బరీ రైతాంగ పోరాటంలో కేంద్రం జోక్యాన్ని ప్రతిఘటిస్తాం'

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన

సికింద్రాబాద్, జూలై 21

"ఆదివాసులు తమ భూములను జోతేదార్లనుండి తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సాగిస్తున్న ఆర్థిక పోరాటమే నక్సల్‌బరీ రైతాంగ తిరుగుబాటు" అని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు గతరాత్రి ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ వక్కాణించారు.

అత్యంత [illegible] ద్వారా నక్సల్‌బరీ పరిస్థితిని [illegible] వుపయోగించుకొని ప్రయత్నిస్తున్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని [illegible]. కేంద్ర ప్రభుత్వం గనుక రైతాంగ పోరాటంలో జోక్యం కల్పించుకుంటే, ఆ స్థితికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పోరాడి తీరుతుంది అని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించారు.

కేంద్రంలో జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు [illegible] శ్రీయుతులు [illegible] వారి, [illegible] ప్రసంగంలో [illegible] కాంగ్రెస్ [illegible] ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని కేంద్రంలో ఏర్పాటు చేయటమే [illegible] అని ఆయన అన్నారు.

పాఠశాల విద్యార్థుల ఘెరావో

కొత్తగూడెం, జూలై 22

కొత్తగూడెంకి 21 మైళ్ల దూరంలో [illegible] విద్యార్థులు [illegible] తిరిగి [illegible] చేశారు. [illegible] ప్రదర్శన జరిపారు. [illegible] ప్రదర్శనలు జరిపారు.


రారా...సుందరా!
ఇటు రారా సుందరా!
రసతీరాల తేలింతు
ఈ రేయి!!
దేవకాంతలను సైతం మురిపించే
అందాల రాకుమారుని అపూర్వగాథ!
శేఖర్ ఫిలిమ్స్
భామావిజయం

మన రాజకీయాలు

పశ్చిమాసియా సంక్షోభం భద్రతాసంఘానికి నివేదన

ఐరాస ప్రత్యేక సమావేశం నెలరోజుల అనంతరం ముగిసింది. ఈ సమస్యను యావత్తూ తిరిగి భద్రతాసంఘానికి నివేదించాలనే తీర్మానానికి 63 రాజ్యాలు అనుకూలంగా వోటు చేశాయి. సోవియట్, అమెరికా, బ్రిటన్ తదితర రాజ్యాలన్నీ ఈ తీర్మానాన్ని బలపరచాయి.

26 అరబ్ రాజ్యాలు, తీర్మానాన్ని వ్యతిరేకించాయి. ఫ్రాన్స్, ఇజ్రాయిల్ వంటి 27 రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

సోవియట్ ప్రధాని కోసిగిన్ కోర్కె మేరకు జరిగిన ఈ ప్రత్యేక సమావేశం ఏమి సాధించ గలిగింది అనే ప్రశ్న సహజంగానే ఎదురౌతుంది.

ఇజ్రాయిల్ దురాక్రమణను నిరోధించటానికి, ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ నిష్క్రమణకు ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక సమావేశాన్ని సోవియట్ కోరింది. ఆ లక్ష్యంతోనే ఆదినుండి అంతం వరకూ కృషి చేసింది.

భారత్ యుగోస్లావియా వంటి తటస్థ రాజ్యాలూ ఇదే లక్ష్యంతో కృషి చేశాయి.

ఇజ్రాయిల్ దురాక్రమణ ఖండన, ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ నిష్క్రమణ కోరుతూ, సోవియట్ యూనియన్ ఒక తీర్మానం ప్రతిపాదించింది. దురాక్రమణ ఖండన ప్రస్తావన లేకుండా, ఆక్రమిత ప్రాంతాల నిష్క్రమణను మాత్రం కోరుతూ, అలీన దేశాలు వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

అమెరికా, బ్రిటన్లు మొదటి నుండి ఈ కృషికి అడ్డంకులు కలిగిస్తూ వచ్చాయి. ఇజ్రాయిల్ దురాక్రమణకు పరోక్ష ప్రోత్సాహమిచ్చిన దేశాలు అమెరికా బ్రిటన్లు. కాగా ఐరాస వేదికపై తమ మోసాన్ని సమర్ధించుకోలేక డొంకతిరుగుడు వాదనలు చేయసాగాయి. పశ్చిమాసియాలో ప్రశాంత పరిస్థితులు ఏర్పాటుకాలంటూ ఒక తీర్మానాన్ని, లాటిన్ అమెరికా రాజ్యాలచే ప్రతిపాదింపజేశాయి.

ఐరాసలో వివిధ దేశాలకుగల ప్రాతినిధ్యం, ముఖ్యంగా లాటిన్ అమెరికా మరికొన్ని దేశాలపై సామ్రాజ్యవాదులకుగల పట్టు మొదలైన కారణాలవలన సోవియట్ తీర్మానానికి మూడింట రెండు వంతుల మెజారిటీ లభించలేదు. అలీన రాజ్యాల ప్రతిపాదన కూడా ఓడిపోయింది.

ఐరాసలో ప్రతిష్టంభన

అదేవిధంగా అమెరికా ప్రోత్సాహంతో, ప్రవేశపెట్టబడిన లాటిన్ అమెరికా రాజ్యాల తీర్మానానికి సైతం మూడింట రెండు వంతుల మెజారిటీ రాలేదు. ఏ తీర్మానమూ ఆమోదించలేని ప్రతిష్టంభన ఐరాసలో ఏర్పడింది.

ఆ పిమ్మట కూడా సోవియట్, తదితర అలీన దేశాలు, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టటానికి ఆనాంతిక చర్చలు సాగిస్తూనే వున్నాయి.

ఇజ్రాయిల్ దురాక్రమణకు ప్రోత్సాహమిచ్చే స్థితి నుండి, అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర రాజ్యాలను వెనక్కు నెట్టటం సోవియట్ విధానంలోని మూల సూత్రం. ఆ లక్ష్యం కోసమే ఐరాసలో నిరంతరం కృషి సాగిస్తూ మరో వైపున, అరబ్ రాజ్యాలకు ఇతోధిక, ఆర్థిక సైనిక సహాయాన్ని సోవియట్ అందచేస్తూ వచ్చింది.

ఈజిప్టు, సిరియా, ఇరాక్, అల్జీరియా రాజ్యాధినేతలతో సోవియట్ అగ్రనాయకులు, దౌత్యవ్యవహర్తలు సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. ఈజిప్టుకు జరిగిన సైనిక నష్టాన్ని యావత్తూ సోవియట్ భర్తీచేసింది. సోవియట్ మిస్సైల్ వాహక నౌకలు, పోర్టు సయీద్‌వద్ద వున్నాయి. తిరిగి ఇజ్రాయిల్ దురాక్రమణ సాగించినట్లయితే, సోవియట్ నౌకలు చూస్తూ ఊరుకోవు సుమా అని సోవియట్ నౌకాధికారులు హెచ్చరించారు.

ఈ చర్యల ఫలితంగా, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఏదోవిధంగా భగ్నం చేయటానికి ఇజ్రాయిల్ చేసిన దుష్టయత్నాలన్నీ భగ్నమైనాయి. సూయజ్ కాలువలో తమ నౌకలను దింపాలనే ఇజ్రాయిల్ ప్రయత్నాలన్నిటినీ ఈజిప్టు బలగాలు వమ్ముచేశాయి.

సూయజ్ కాలువ పొడుగునా ఐరాస పరిశీలకుల స్థాపనను ఇజ్రాయిల్ అంగీకరించక తప్పలేదు. తిరిగి అరబ్ రాజ్యాలపై దురాక్రమణసాగిస్తే రానున్న ప్రమాదాలను ఇజ్రాయిల్ గుర్తించక తప్పలేదు.

బహుముఖంగా సోవియట్ తోడ్పాటు

రుమేనియా మినహా సోవియట్ తదితర సోషలిస్టు దేశాలు, గత నెల రోజులలో రెండుసార్లు సమావేశం జరిపి, ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలను ఖండించాయి. ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నాయి. ఇజ్రాయిల్ ఒక స్వతంత్రరాజ్యంగా బతకవలెనంటే ఇరుగు పొరుగు రాజ్యాలైన అరబ్ దేశాలతో మైత్రి ద్వారానే సాధ్యం సుమా అని స్పష్టంచేస్తూ వచ్చాయి.

ఈ అన్నిచర్యల ఫలితంగా ఇజ్రాయిల్ మాత్రమేకాక, ఇజ్రాయిల్‌కు పరోక్ష ప్రోత్సాహాన్నిచ్చినట్లయితే అమెరికా బ్రిటన్లు సైతం తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని సోవియట్ స్పష్టంచేస్తూ వచ్చింది. సోవియట్ మిస్సైల్ వాహక నౌకలు, మొదట ఒకటి రెండు వారాలు మాత్రమే ఈజిప్టులో ఉండవలసి వున్నాయి. కాని తాజావార్తల ననుసరించి అక్కడ నిరవధికంగా ఆ నౌకలు వుండటానికే నిశ్చయించాయి.

అరబ్ రాజ్యాలు, అమెరికా బ్రిటన్లకు నూనె ఎగుమతులను నిషేధించాయి. సౌదీ అరేబియావంటి రాజ్యం ఈ నిషేధాజ్ఞలు ఉల్లంఘించినా, ఇతర రాజ్యాలన్నీ ఈ ఆంక్షలను పాటిస్తూనే వున్నాయి. ఈ చర్య ఫలితంగా బ్రిటన్, అమెరికాలు, ముఖ్యంగా బ్రిటన్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ముందుముందు ఈ సంక్షోభం మరింత తీవ్రం కానున్నది.

అరబ్ రాజ్యాల పునర్వ్యవస్థీకరణ

ఇంతేకాదు. సైనికంగా అరబ్‌రాజ్యాలు పొందిన ఆకస్మిక ఓటమికి గల కారణాలను ఈజిప్టు ఇప్పుడు వివరాలవరకు తొలగించుకుంటున్నది. సైనిక, ఆర్థిక, పరిపాలనారంగాలన్నింటిలోనూ, వ్యక్తమైన బలహీనతలను నాజర్ పరిష్కరించుకుంటున్నారు. తిరిగి ఇజ్రాయిల్ దురాక్రమణకు సాగితే దానిని ఎదుర్కోటానికి ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్‌ను ఖాళీ చేయించటానికి సైతం తగిన శక్తిసామర్థ్యాలను ఈనాడు అరబ్‌రాజ్యాలు, ముఖ్యంగా ఈజిప్టు సంపాదించుకున్నాయి.

ఒకవైపున అరబ్ దేశాలకు ఈవిధంగా ఇతోధిక సహాయం చేస్తూనే సోవియట్ యూనియన్ అరబ్‌రాజ్యాలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరిలోని బలహీనతలను సైతం తొలగించటానికి కృషిచేస్తూనే వచ్చింది.

ఇజ్రాయిల్‌ను ఒక స్వతంత్ర రాజ్యంగా గుర్తించేదిలేదు అని ప్రకటించడమూ, ఇజ్రాయిల్ సర్వనాశనమైతేనే, పశ్చిమాసియాలో శాంతి ఏర్పడుతుంది అనే వైఖరి అరబ్ రాజ్యాలు తీసుకోవటమూ సరియైనది కాదు.

ఇజ్రాయిల్ ఏర్పడిన పరిస్థితులు ఎలాంటివైనప్పటికీ 19 సంవత్సరాలుగా అదొక స్వతంత్ర రాజ్యంగా ఉంటున్నది. సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం మొదటి నుండి ఇజ్రాయిల్‌కు లభిస్తున్న మాట నిజమే. అయినప్పటికీ ఇజ్రాయిల్‌ను గుర్తించేదిలేదు అనే అరబ్ రాజ్యాల వైఖరి మొత్తం ఇజ్రాయిల్ ప్రజలందరినీ అరబ్ వ్యతిరేకులుగా మార్చి, ఇజ్రాయిల్‌లో తీవ్రయుద్ధోన్మాదులది పైచేయి అయ్యేటుగా చేసే ప్రమాదమున్నది. ఆ వైఖరి పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు దోహదకారి కాదు.

1947 లో ఇజ్రాయిల్ ఏర్పడినప్పుడు సోవియట్ యూనియన్, భారత్‌తో సహా తదితర పెక్కు రాజ్యాలు ఇజ్రాయిల్‌ను గుర్తించాయి. నాజీ హిట్లరు చేయించిన యూదుల ఊచకోత, చిత్రహింసలకు గురైన యూదు ప్రజలకు ఒక స్వతంత్ర రాజ్యం ఏర్పరచటం న్యాయసమ్మతంగా సరైనదని అంగీకరించాయి.

స్వతంత్ర రాజ్యంగా ఇజ్రాయిల్ ఉనికి

కాగా ఇజ్రాయిల్ ఏర్పడి నప్పటినుంచి నేటి వరకు ఇజ్రాయిల్ పాలకులు, అరబ్ రాజ్యాలపట్ల పగబట్టి ప్రవర్తిస్తున్నారు. ఇజ్రాయిల్ అవతరణ ఫలితంగా లక్షలాది అరబ్బులు కాందిశీకులై నేటికీ అతి హీనావస్థలో జీవిస్తున్నారు. 1949 లో ఒకసారి, తిరిగి 1957 లో రెండవసారి దురాక్రమణ ద్వారా తన భూభాగాన్ని విస్తరింప చేసుకోవటానికి ఇజ్రాయిల్ ప్రయత్నించింది.

ఈ దురాక్రమణను జయప్రదంగా నిరోధించాలంటే, అరబ్‌రాజ్యాలు ఇజ్రాయిల్‌పట్ల నమ్మకమైన వైఖరి అవలంబించాలి. ఇజ్రాయిల్ పాలకవర్గంలో యుద్ధోన్మాదశక్తులకు, సామ్రాజ్యవాదులు పైచేయి సంపాదించే విధంగా అరబ్ రాజ్యాలు తమ రాజకీయ వైఖరిని నిర్ణయించుకోవలసి వుంది.

సైనికంగా ఇజ్రాయిల్ దురాక్రమణను తిప్పికొట్టటానికి సకల సహాయం చేస్తూ, రాజకీయంగా సైతం అరబ్ రాజ్యాలు సక్రమ వైఖరి అవలంబించేటట్లు చేయటానికి సోవియట్ శాయశక్తులా కృషి చేసింది, చేస్తున్నది. ఈ కృషిలో ఇప్పటికే చాలావరకు జయప్రదమైంది.

నెలరోజులుగా జరిగిన ఈ పరిణామాలన్నిటి ఫలితంగా, ఇజ్రాయిల్ దురాక్రమణను బలపరచే తన వైఖరినుండి అమెరికా బ్రిటన్లు వెనక్కు తగ్గవలసివచ్చింది కనుకనే ఈ సమస్యను తిరిగి భద్రతాసంఘానికి నివేదించాలనే తీర్మానానికి అమెరికా, బ్రిటన్లు ఆమోదించకతప్పలేదు.

బహుశా ఇదివరకటివలె తన దురాక్రమణకు అమెరికా, బ్రిటన్లు తోడ్పాటు నొసగవన్న అనుమానం ఇజ్రాయిల్‌కు కలిగినట్లుంది. కనుకనే ఈ తీర్మానాన్ని ఇజ్రాయిల్ బలపరచలేదు. వ్యతిరేకించనూలేదు. తటస్థంగా వున్నది.

అరబ్ రాజ్యాలు, ఈ తీర్మానాన్ని వ్యతిరేకించటాన్ని సరిగా అర్థం చేసుకోవలసి ఉంది. ఏమంటే, ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ ఇప్పటికీ ఖాళీ చేయలేదు. పైపెచ్చు అలా ఖాళీ చేసేదిలేదు సుమా! అని ఇజ్రాయిల్ నాయకులు పదేపదే ప్రగల్భాలు పలుకుతున్నారు.

అరబ్ రాజ్యాల అనుమానాలు

నెలరోజుల క్రితం భద్రతా సంఘం, ఇజ్రాయిల్ దురాక్రమణను నిరోధించలేక పోయింది. కనుకనే ఈ సమస్య ఐరాస ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎదుటికి వచ్చింది. సర్వసభ్య సమావేశం సైతం ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ ఖాళీ చేయాలనే తీర్మానాన్ని ఆమోదించలేక పోయింది. కనుక తిరిగి భద్రతాసంఘం మాత్రం ఏమి చేయగలదు? అని అరబ్ రాజ్యాలు సందేహించటంలో ఆశ్చర్యం లేదు.

కాగా, ఈ నెల రోజులుగా ఐరాస వేదికపైన ఇజ్రాయిల్ దురాక్రమణపట్ల జరిగిన ఖండన, అరబ్ రాజ్యాల సైనిక, ఆర్థిక పునర్వ్యవస్థీకరణ, ఇజ్రాయిల్‌పట్ల సోవియట్ తదితర సోషలిస్టు రాజ్యాలు, రుమేనియామినహా, అవలంబిస్తున్న కఠినతరమైన హెచ్చరికతోకూడిన వైఖరి, మొదలైనవాటి ఫలితంగా, ఇజ్రాయిల్‌ను ఆక్రమిత ప్రాంతాలనుండి ఖాళీ చేయించేందుకు అనువైన పరిస్థితులు నేడు ఏర్పడుతున్నాయి.

ఈ వాస్తవం అవగాహనలో పెరిగేకొద్దీ అరబ్ రాజ్యాలలో కొన్నిటికి ఇప్పటికి గల అనుమాన సందేహాలు నివారణ కాగలవని ఎంచవచ్చు.

భారత ప్రభుత్వ వైఖరి

పశ్చిమాసియా సంక్షోభంపై భారత ప్రభుత్వం మొదటినుంచి సరైన వైఖరినే అవలంబించింది. విదేశాంగ మంత్రి ఛాగ్లా, ప్రస్తుతం కైరో, బెల్గ్రేడ్‌ల పర్యటనలో ఉన్నారు. భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ ఛాగ్లా సమగ్రంగా వ్యక్తం చేస్తున్నారు కూడా.

కాని మనదేశంలోని స్వతంత్రపార్టీ, జనసంఘం, తదితర కొన్నిపార్టీలవారు మాత్రమే కాక, కాంగ్రెసుపార్టీలోని ఒక వర్గం సైతం పశ్చిమాసియాపై ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తున్న విషయం గమనార్హం.

అరబ్ రాజ్యాలను బేషరతుగా బలపరచరాదనే పోజుతో మొదలుకొని అసలు అరబ్ రాజ్యాలే దురాక్రమణ జరిపాయనే వాదన వరకు కొందరు కాంగ్రెసు నాయకులు చేస్తున్నారు. ఈ సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో జరిగిన చర్చలో శ్రీమతి తారకేశ్వరిసిన్హా ప్రభుత్వ వైఖరిని బహిరంగంగానే ఖండించింది. దావన్‌వంటి మరికొందరు బహిరంగ ప్రకటనలు చేయకపోయినా ఇజ్రాయిల్‌ను సమర్థించే వైఖరిని ప్రదర్శిస్తూ మంత్రివర్గంలో వాదిస్తున్నారనే విషయమూ విదితమే.

పశ్చిమాసియాలో సుస్థిర శాంతి స్థాపన దృష్ట్యా మాత్రమేకాక, భారతదేశం పట్ల అరబ్ రాజ్యాల మైత్రీభావాన్ని పెంపొందింప చేసుకునేందుకు సైతం భారత ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న వైఖరే సరైనది. ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించటతోపాటు, ఇజ్రాయిల్‌ను స్వతంత్రరాజ్యంగా భారతదేశం గుర్తిస్తూనేవున్న విషయం కూడా మరచిపోరాదు.

సోషలిస్టు, అరబ్‌రాజ్యాలమైత్రి ఇజ్రాయిల్ దురాక్రమణ నిరోధానికి, ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ తొలగింపునకు మూల ప్రాతిపదిక. గత నెలరోజులుగా ఈ ప్రాతిపదిక ఎంతో దృఢపడింది. ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని, అటు సామ్రాజ్యవాదప్రచారకులు, ఇటు చైనా విచ్ఛిన్నకారులు చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమైనాయి.

సోవియట్, అరబ్ రాజ్యాల రాజకీయ ఎత్తుగడలలో పైకి వ్యక్తమౌతున్న వ్యత్యాసాన్ని అవకాశంగా తీసుకొని ఈకుట్రదారులు తిరిగి తమ సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగించనటంలో సందేహంలేదు. కానీవారి దుష్టయత్నాలు ఇంతకు పూర్వంవలెనే. ఇక ముందుకూడా విఫలమై తీరుతాయి.

బలరామమూర్తి

హైదరాబాద్‌లో నీటి పన్ను హెచ్చింపుకు నిరసన

హైదరాబాద్, జూలై 20

హైదరాబాద్‌లో నీటి సరఫరా రేటును పెంచుతూ, అన్ని కుళాయిలకు మీటర్లు పెట్టాలంటూ ప్రభుత్వంచేసిన నిర్ణయం పట్ల హైదరాబాద్ ఐక్య పౌరసమితి తన నిరసనను తెలిపింది.

కమిటీ సమావేశం ఇటీవల [illegible] అధ్యక్షతన జరిగింది.

శ్రీనిరంజనలాల్‌జీ, వెంకటేశ్వరరావు మేవాడ్ సయ్యద్ సిద్ధిక్, కె. ఎల్. మహేంద్ర ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

పబ్లిక్ నల్లాలను తొలగించాలనే నిర్ణయాన్ని సమావేశం ఖండించింది. దీనివల్ల పేదప్రజలకు గంపెడు కష్టం కల్గుతున్నదని, ఇదివరకటి మాదిరిగా [illegible] అందచేయాలని కోరింది. పేద ప్రాంతాలలో పబ్లిక్ నల్లాల సరఫరాకు కేంద్రాలను వుంచాలని కోరింది.

వ్యవసాయ సమస్యలపై ప్రత్యేక శాసనసభ సమావేశం

వ్యవసాయ మంత్రి సూచన

హైదరాబాద్, జూలై 20

వ్యవసాయ రంగంలో ప్రస్తుతమున్న యిబ్బందులను అధికమించి ముందుకు పోవటం యిప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నదని. అయితే పరిష్కరించవలసిన అనేక సమస్యలున్నాయని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్నరాత్రి శాసనసభలో చెప్పారు.

వ్యవసాయం, పశుపోషణ, మత్స్య పరిశ్రమ పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానం యిస్తూ యీ విషయం చెప్పారు.

రైతులనుమరింత ప్రోత్సహించాలన్న సమస్యపై జరిగిన చర్చను ఆహ్వానిస్తున్నానని తన కెంతో సంతోషంగా వుందని అన్నారు.

15 రోజులపాటు శాసనసభ్యులతో వ్యవసాయ సమావేశం యేర్పాటు చేయాలని తను ఆలోచిస్తున్నానని ఇక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి అవసరాలను ఇతర సమస్యలపై చర్చించ వచ్చునని ఆయన అన్నారు.

[illegible] ఎరువులు, విత్తనాలు తక్కువ ధరలకు, ఇతర సౌకర్యాలు రైతులకు కలిగించ ఉద్దేశపూర్వకంగా చేస్తున్నామని అన్నారు. ఇది సాధ్యమైతే చాలినన్ని ఆహార ధాన్యాలు పండించవచ్చుననీ, యితర రాష్ట్రాలకు కూడా సరఫరా చేయవచ్చుననీ అన్నారు.

అయితే సమ్మెలు జరుగుతాయని చెబుతూ 15 రోజులపాటు జరిగిన [illegible] కార్మికుల సమ్మెను ప్రస్తావిస్తూ యిందువల్ల 3 కోట్ల నుండి 5 కోట్లవరకూ నష్టం సంభవించిందని అన్నారు.

పంట భీమా చెయ్యటం ప్రవేశపెట్టినందువల్ల రైతులకు లాభం చేకూరగలదని అన్నారు.

అనివార్య పరిస్థితులలో యెప్పుడైనా [illegible] ఉత్పత్తిదారులకు గూడా యిలాంటి సహాయం చెయ్యవలసి వుంటుందని అన్నారు.

పొగాకుపై విధించే ఎక్సైజ్‌వల్ల కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 100 కోట్ల రూపాయలు వస్తున్నవి. పొగాకు పండించే రాష్ట్రాలలో ఆంధ్ర ముఖ్యమైనది కాబట్టి అవసరమైన సహాయం చేయాలని అన్నారు.

మొత్తం 1600 మంది వ్యవసాయశాస్త్ర పట్టభద్రులున్నారని, వారిలో 600 మందికి మాత్రమే ఉద్యోగాలు లభ్యమైనాయనీ, మిగిలినవారి భవిష్యత్తును గురించి ఆలోచిస్తున్నామని అన్నారు.

కోత తీర్మానాలు వీగిపోయిన తర్వాత పద్దులు ఆమోదించబడ్డాయి.

సుప్రీంకోర్టు తీర్పువల్ల పోయిన రు 25కోట్లు రాబట్టడానికి గారడి

కొత్త శిస్తు విధానంపై (ప్రదేశ్ శాసనసభలో పలువురి విమర్శ)

హైదరాబాద్ జూలై 21

రెవిన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజు భూమి శిస్తు విధాన ప్రకటనలో 10 రూపాయలలోపు శిస్తు చెల్లించేవారికి శిస్తునుండి మినహాయించటము వలన ఆచరణలో యెవ్వరికీ ప్రయోజనము లేదని నేటి సాయంత్రము శాసనసభలో ఆ ప్రకటనపై ప్రత్యేకముగా రెండు గంటలపాటు జరిగినచర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు నిశితముగా విమర్శించారు

ప్రభుత్వము రైతుల స్థితిగతులను ఆలోచించకుండా స్పెషల్ సెటిల్మెంట్ ఆఫీసరుపై ఆధారపడి శిస్తు లెక్కను తయారుచేసిందనీ అదనపు భూమిశిస్తును రద్దుచేస్తూ సుప్రీమ్‌కోర్టుయిచ్చిన తీర్పును వమ్ము చేయటానికి పూనుకొన్నారని కూడా విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ బి. వెంకటరెడ్డి ప్రసంగిస్తూ 23 ఎకరాలలోపువారికి శిస్తునుండి మినహాయించే ప్రతిపాదనను పరిశీలించి క్రమబద్ధమైన శిస్తుల విధానాన్ని అనుసరించాలని అన్నారు.

శ్రీ జంగారెడ్డి(జనసంఘం)మాట్లాడుతూ 10 రూపాయలలోపు శిస్తు మినహాయింపు [illegible] లాభించదు అన్నారు. [illegible] అన్నారు.

శ్రీ కె. అమృతరెడ్డి (కాం) ప్రసంగిస్తూ 1962నుంచి శిస్తుపెరుగుదలకు పూనుకొంటే తిరిగి కోర్టుకెళితే యేమి అవుతుందో చెప్పకాలని అంటూ క్రమానుగత విధానాన్ని అనుసరించాలని చెప్పారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇండి) మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి కనిపిస్తున్నదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పువలన తిరిగి మరొక రూపంలో యీ భూమి శిస్తు విధానము ఉపయోగించబడినదని తెలిపారు.

స్పెషల్ సెటిల్మెంటు ఆఫీసరు సుప్రీంకోర్టు తీర్పును అన్యాయం చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.

విధించే పన్నుల్ని నిందించడంకాని, స్పెషల్ ఆఫీసరువారిని నిందించడంకాని మంత్రి శ్రీ పి. వి. రాజు అనగానే మీకు పూలదండలు వేసి పొగడ్తలు చేసే వారిని నిందిస్తే మీకు బాధకలగటం సహజమే అని శ్రీ రావు అన్నారు.

ఉత్పత్తి ప్రాతిపదికపైన శిస్తు విధించాలనీ చెబుతూ పోయిన 25 కోట్లను రాబట్టుకోవడానికి ఇది గారడీ మినహా మరేమి కాదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి.వి.యస్. చలపతిరావు ప్రసంగిస్తూ భూమి శిస్తు విధించే పద్ధతుల విషయం ప్రగతిశీలమైన విధానాన్నిగాక, సమగ్రంగా ఆలోచించి విధించాలని అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ బ్రిటిష్ కాలమునాటి భూమిశిస్తు విధానమే నేటికీ కొనసాగించబడుతున్నదని ఇలా అయితే వ్యవసాయ అభివృద్ధి జరగటము సాధ్యముకాదని అన్నారు.

10 రూపాయల లోపు శిస్తు మినహాయింపు యెంతమందికి లాభిస్తుంది? అని ఆయన ప్రశ్నించారు.

శిస్తు రేటు [illegible] యెక్కువగా వున్నదని పరిశీలిస్తే తెలంగాణాలో యెక్కువ అని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) మాట్లాడుతూ శ్రీ టి. ప్రకాశంపంతులు సాగించినట్లుగా 10 రూపాయల శిస్తు మినహాయిస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్నారనీ నేటిభూమిశిస్తు ప్రాతిపదికగా తీసుకొని వున్నట్లయితే సంతోషించేవారమని అన్నారు.

అయిదు ఎకరాలలోపు మెట్ట భూమిని ఎకరా మాగాణి భూమిని శిస్తునుండి మినహాయించాలనీ అలా అయితే చిన్న చిన్న రైతులు లాభిస్తారని అన్నారు.

పంజాబ్, బీహార్, హర్యానా, యు.పి. ప్రభుత్వాలు రకరకాల పద్ధతులలో భూమిశిస్తును రద్దుచేసి రైతులకు సౌకర్యాలు కలిగించాయని అన్నారు.

చిన్న రైతులవద్దన్న భూమి శిస్తు నుండి మినహాయించి ఉత్పత్తి ప్రాతిపదికపై పెద్ద రైతులపై శిస్తు విధించాలని అన్నారు.

నేటి సాయంత్రం జరిగిన ఈ చర్చలో శ్రీ వెంకటరెడ్డి (కాం), ఏ. చంద్రశేఖరరెడ్డి (కాం), పి. వెంకటరావు (సి.యస్.) ప్రభృతి కె. రాజేశ్వరరావు (ఆర్. పి.) లు కూడా పాల్గొన్నారు.

ఆంధ్ర జిల్లాలలోని పట్టణ కమ్యూనిస్టు, కార్మిక నాయకుల సమావేశం

జూలై 30న విజయవాడలో

విజయవాడ, జూలై 22

ధరల పెరుగుదల, ఆహార కొరత, నిరుద్యోగం వంటి సమస్యలపై చర్చించటానికి. ఆంధ్ర జిల్లాలలోని పట్టణ కమ్యూనిస్టు సమితుల కార్యదర్శులు, కార్మిక నాయకుల సమావేశం జూలై 30న విజయవాడలో జరుగుతుందని తెలుపుతూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం తరఫున శ్రీ వై. వి. కృష్ణారావు ఈ దిగువ ప్రకటన చేశారు.

"పట్టణాలలో నిత్యం పెరుగుతున్న ధరలు, ఆహార కొరత, నిరుద్యోగం లాంటి సమస్యలు అత్యంత తీవ్రమౌతున్నాయి, ప్రజలలో తీవ్ర ఆందోళన కల్గిస్తున్నాయి. ఈ పరిస్థితులను గురించి చర్చించి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక, అసమర్థ విధానాలను త్రిప్పికొట్టటానికి అవసరమైన రాష్ట్ర వ్యాపిత ఆందోళన, పోరాటాల కార్యక్రమాలను చర్చించి ఉద్యమాల నిర్వహణకు ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.

ఈ నిర్ణయానుసారంగా ఆంధ్ర జిల్లాలోని పట్టణ సమితి కార్యదర్శుల, కార్మిక నాయకుల సమావేశం 30-7-67 ఉదయం 9 గంటలకు విజయవాడ పట్టణ సమితి కార్యాలయం (ప్రకాశంరోడ్, గవర్నరుపేట)లో జరుగుతుంది. పట్టణ సమితి కార్యదర్శులు తప్పక హాజరు కావాలి. వారితోపాటు పట్టణంలోని కార్మిక సంఘ నాయకులొకరినైనా తీసుకొని రాగోరుతున్నాం."

విజయవాడ సబ్ కలెక్టర్‌కు ధరల నిరోధక సమితి మెమోరాండం

సక్రమ ఆహార పంపిణీ తదితర సమస్యలపై సూచనలు

విజయవాడ, జూలై 21

విజయవాడ అఖిలపక్ష ధరల నిరోధక సమితి తరఫున ఒక ప్రతినిధివర్గం యీరోజు ఉదయం 11 గంటలకు విజయవాడ సబ్‌కలెక్టర్‌ను కలుసుకొని బియ్యం, పంచదార, తదితర అత్యవసర వస్తువులకు సంబంధించి యేర్పడిన ఆహార పరిస్థితిపై ఆయనతో చర్చలు జరిపింది. ఈ ప్రతినిధివర్గంలో విజయవాడ ధరల నిరోధక సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు (కమ్యూనిస్టు), శ్రీ తమ్మిన పోతరాజు (పట్టణ కమ్యూనిస్టు కమిటీ) శ్రీ మానికొండ సుబ్బారావు (పట్టణ మార్క్సిస్టుపార్టీ అధ్యక్షుడు), శ్రీలక్ష్మణరావు(పి.యస్.పి.)డా॥నారాయణ (యస్.యస్.పి) డా॥ ప్రకాశచంద్ర శతపతి (ప్రజాపార్టీ). పట్టణంలోని యితర కార్మిక నాయకులు, ప్రజానాయకులువున్నారు. సబ్‌కలెక్టర్‌కు ఒక మెమోరాండం సమర్పించారు.

విజయవాడ పట్టణానికి బియ్యం సరఫరా చాలినంతగా లేదని ప్రస్తుతం వున్న 1000 క్వింటాళ్ళ కోటాను 2000 క్వింటాళ్ళ వరకు పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వున్న కోటా చాలినంతగా లేదన్న విషయం సబ్‌కలెక్టరు అంగీకరిస్తూ ఆహార ధాన్యాలు పంపకంచేసే విషయంలో పూర్తి అధికారం వున్న కలెక్టర్‌కు యీ విషయం నివేదించగలనని వాగ్దానం చేశారు.

బియ్యం నాణ్యత

ప్రస్తుతం సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత చాలా తక్కువగా వుంటున్నదనీ, మానవులు తినటానికి వీలులేకుండా వున్నాయని యీ ప్రతినిధివర్గ సభ్యులు తెలుపుతూ మచ్చుకు కొంత బియ్యాన్ని ఆయన ముందుంచారు. బియ్యం నాణ్యతను పరిశీలించటానికి మంచిబియ్యం సరఫరాచేయటానికి సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రతినిధివర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

మిల్లులవద్దనే బియ్యం నాణ్యత పరిశీలించవలసిందిగా కొంతమంది అధికారులను నియోగించామని సబ్‌కలెక్టర్ చెబుతూ ఇక ముందు [illegible] ద్వారా మంచి నాణ్యత గల బియ్యం సరఫరా చేయగలమని హామీ యిచ్చారు.

చిల్లర ధర

చిల్లరగా యిచ్చే బియ్యాన్ని ధర కిలో 69 పైసలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. అందుకు సబ్‌కలెక్టరు సమాధానం చెబుతూ టోకు వ్యాపార ధర ప్రభుత్వం నిర్ణయించిందనీ, చిల్లరగా అమ్మేధర కలెక్టరు నిర్ణయించారని తెలిపారు.

రవాణా చార్జీలలాంటి విషయాలలో యేమైనా తగ్గించవలసివస్తే యీ విషయం పరిశీలించి కలెక్టరు నిర్ణయం చేయగలరని తెలిపారు.

స్థానిక దుకాణాల పరిశీలన

స్థానిక దుకాణాలను, బియ్యం నాణ్యత, ధరవరలను పరిశీలించటానికి యింకా శక్తివంతంగా సదుపాయాలు చేయగలనని ఆయన వాగ్దానం చేశారు.

వ్యాపారులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించటానికి తయారుగా వున్నాననీ తన దృష్టికి వచ్చినవెంటనే తగిన చర్యలు తీసుకోగలనని ఆయన వాగ్దానం చేశారు.

స్థానిక మిల్లులనుంచి [illegible] బియ్యం 71 పైసలకు అమ్మించేటట్లు చూడగలనని ప్రతిమాసం 1,15 [illegible] నిల్వలు తెప్పించుకునేందుకు వీలుగా పరిమిట్లు యిచ్చేటట్లు చూడగలనని ఆయన చెప్పారు. పరిమిట్లు యిచ్చే విషయంలో తన కార్యాలయంలో జాప్యం కావటంలేదనీ, నిల్వల పరిస్థితిపై ధాన్య కొనుగోలు అధికారి తనకు తెలియచేసిన వెంటనే తాను పరిమిట్లు యిస్తున్నానని ఆయన చెప్పారు.

ప్రస్తుతం బియ్యం అమ్మేచిల్లర దుకాణాలు యెక్కువచేసే విషయం పరిశీలించగలననీ కార్మికులుంటున్న ప్రాంతాలలో మరికొన్ని దుకాణాలు తెరిచే విషయం వ్యాపారులతో చర్చించగలనని అన్నారు. ఆదివారాలలో గూడా బియ్యం దుకాణాలు తెరవాలన్న సూచనపై ఆయా గుమాస్తాలతో చర్చించి ఒక్కొక్క బియ్యం దుకాణానికి యీ మినహాయింపు యివ్వవచ్చునేమో పరిశీలించగలనని అన్నారు.

పంచదార కార్డుల పునరుద్ధరణ

ఒకేసారి, 10,15 వార్డులలో పంచదార కార్డులు పునరుద్ధరణ చేస్తున్నామనీ. మూడు, నాలుగు మాసాలలో యిది పూర్తికాగలదని ఆయన అన్నారు.

ఇది త్వరితగతిని చేయవలసినదనీ. అయితే యిందుకు సిబ్బంది కావలసి వస్తుందని అన్నారు. కొత్తకార్డులు కావలసినవారు, మరో వ్యాపారస్థునివద్ద నమోదు చేసుకోదలచినవారు తమకు దరఖాస్తు పెట్టుకొంటే ఆలస్యం లేకుండా ఉత్తర్వులు యివ్వగలనని తెలిపారు.

ఈ సరకు [illegible] అంటించవలసిన అవసరం లేదని అన్నారు.

పట్టణంలోని హోటళ్లలో భోజనాలపై విపరీతమైన రేట్లు నిర్ణయించడాన్ని పరిశీలించడానికి పని ఒత్తిడివల్ల హోటళ్లను పరిశీలించడానికి వీలుగా యీ విషయాన్ని పూర్తిగా పరిశీలించడానికి హోటల్ యజమానుల, పౌరసమితి ప్రతినిధుల సమావేశం యేర్పాటు చేయడానికి ఆయన అంగీకరించారు.

విజయవాడ పట్టణంలో ప్రభుత్వం యేర్పాటు చేయనున్న సూపర్‌బజారులో బియ్యం, పంచదార, మిరపకాయలు, చింతపండు, నూనె, నెయ్యి, పప్పులు, ప్లాస్టిక్ వస్తువులు, మందులు, తదితర వస్తువులు అమ్మించాలన్న ప్రతినిధివర్గ సూచనకు సంబంధించి, యీ అంశాలపై కలెక్టరుకు, ప్రభుత్వానికి సిఫార్సు చేయగలనని అన్నారు.

వ్యాపార, రాజకీయ పార్టీల, ప్రజా సంస్థల, తదితర సంస్థల ప్రతినిధులతో స్థానికంగా ఒక ఆహార సలహా కమిటీ యేర్పాటు చేయాలన్న విషయాన్ని పరిశీలించగలనని ఆయన అన్నారు.

కంట్రోల్ వున్న వస్తువుల సరఫరాలను పంపిణీ క్రమబద్ధంచేసే విషయంలో సమితి, ప్రజా సహకారం కావాలని ఆయన అన్నారు.

బ్లాక్ మార్కెట్టును యెదుర్కోవటంలో, తదితర సమస్యలపై పూర్తి సహకారం యివ్వగలమని సమితి తరఫున ప్రతినిధివర్గ సభ్యులు వాగ్దానం చేశారు.

సహకారసంఘాలు కాంగ్రెస్ జేబుసంస్థలా?

అసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యుని తీవ్ర విమర్శ

హైదరాబాద్ జూలై 21

"సహకార రంగం సంఖ్యాత్మకంగా ముందుకు పోతున్నదని మంత్రి యిచ్చిన లెక్కలు, ప్రకారం నిజమే అయినా రైతులకు ఋణ సౌకర్యాలు కలిగించే విషయంలో అనుకున్న ఫలితాలను సాధించి ఆర్థికంగా వారి [illegible] సంకెళ్ళ నుంచి రైతులను సహకార రంగం విముక్తులను చేయలేక పోయిందని రాష్ట్ర శాసనసభలో సహకార పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

సహకారసంస్థలు తమ "జేబు సంస్థ" అని పాలక పార్టీ భావిస్తున్నదనీ, అలాంటి [illegible] కట్టిపెట్టాలని వాటిని సక్రమంగా ప్రజాస్వామిక పద్ధతులలో కొనసాగనివ్వాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

సహకార రంగంలోని అన్ని విషయాలలోనూ పాలకపార్టీ అనుసరిస్తున్న ముఠా తగవులే దీని నిజమైన పురోగతికి అడ్డంకులని ఆయన అన్నారు.

"కంచే చేనుమేసిన చందంగా మీరు యీ అరాచకానికి పట్టంకడుతుంటే యిక అభివృద్ధి యెలా సాధ్యం" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

తమ స్వార్థప్రయోజనాలకు అనుకూలంగా [illegible] గుత్త పెట్టుకుంటున్నారు. [illegible] లాంటి స్వార్థపరశక్తుల చేతుల్లో సాధారణంగా సహకారరంగం తయారయ్యిందని ఆయన అన్నారు.

వ్యవసాయ మార్కెట్టుపై సహకార మార్కెటింగ్ యేలాంటి ప్రభావాన్ని కలుగచేయటంలేదు. తాము ఉత్పత్తి చేసినదానికి న్యాయమైన ధరనుపొందటానికి, సహాయం పొందే విషయంలో రైతు యింకా ఋణదాత, టోకు వ్యాపారి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసి వస్తున్నది. ఉత్పత్తిదారులు అధికారికంగా సహకార సంస్థలలో యెక్కువగా సహకరించివున్న [illegible] సరిదిద్దటానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

సహకార సంస్థలపై [illegible] ఏర్పడింది, ఆ ప్రాంతాలలో కొంతమంది [illegible] వస్తువులలో కొంత అక్రమాలే వున్నాయని ఆయన అన్నారు. రైతులకు నేరుగా సౌకర్యాలు కలిగించాలని అన్నారు.

మన రాష్ట్రంలో 1964.65 సంవత్సరంవరకూ యీ పద్దుకింద 180 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. సహకార సంస్థల సభ్యత్వం, సంఖ్య పెరిగింది. అయితే యీ పెరుగుదల కారణంగా సాంఘిక జీవితంలో యే గుణాత్మకమైన మార్పులు వచ్చాయన్న విషయం ఆలోచించాలని అన్నారు.

మన సమాజంలోవున్న యదార్థమైన వాస్తవాలు గ్రహించి యీ ఉద్యమానికి ఇంత జరుగుతుండి ద్రోహం చేయటానికి కొన్ని శక్తులు కాచుకొని వున్నాయని అన్నారు.

అభివృద్ధి సాధించాలంటే సహకారంతో [illegible] భావన అన్నివర్గాలవారికి కలుగుతున్నదనీ. అందువల్ల యిదే సహకారప్రవృత్తికి ఒక చట్టంగా తయారయ్యిందని ఆయన అన్నారు.

ఈ సహకార రంగంపైవున్న ప్రజాభిప్రాయం సామూహికంగా ప్రభుత్వం సరిగా ఉపయోగించలేదని. ఈ ఉద్యమాన్ని నిర్వహించడంలో ప్రభుత్వం [illegible] పాలకపార్టీ పక్షపాతంతోనూ వ్యవహరించిందని అన్నారు. సహకార రంగం పరిపాలన [illegible] పెత్తనాన్ని తప్పించాలని అన్నారు. అవసరమైనవారికి వాస్తవమైన సేవచేసే విధంగా యీ సహకార రంగాన్ని తయారుచేయాలని అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. వి. వేమారెడ్డి ప్రసంగిస్తూ రైతులకు అధికంగా లాభాలు కలిగించేందుకు వీలుగా [illegible] మార్కెటింగ్ సహకారసంస్థలను [illegible] అన్నారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి [illegible] కుమారిదేవి ప్రసంగిస్తూ రైతులకు ఋణ సౌకర్యాలు కలిగించటంలో సహకార సంస్థలు అంచనాలను అధిగమించలేదని అన్నారు.

తమ జిల్లా అయిన విశాఖపట్నంజిల్లాలో ఆహార ధాన్యాల పంపిణీ సహకార సంస్థలను అప్పగించాలని అన్నారు.

శ్రీ విజయ నరసింహరాజు (కాంగ్రెస్) మాట్లాడుతూ సహకార పంచదార కర్మాగారాలలో నష్టాలు రావడానికి అధికారులే కారణమని అన్నారు.

సహకార సంస్థలలో అవినీతులు అధికంగా వుంటున్నవనీ, యివి పోవాలని కాంగ్రెస్ సభ్యుడు జి. నరసారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో మొత్తంమీద 302 సహకార సంఘాలుంటే రాయలసీమలో ఒక్కటీ లేకపోవటం విచారకరమైన విషయమని కాంగ్రెస్ సభ్యుడు డి. తిమ్మప్పస్వామి అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ పి. శేషావతారం ప్రసంగిస్తూ సహకార సంస్థలు సరఫరా చేస్తున్న ఎరువులలో పెద్ద మొత్తం కల్తీ జరుగుతున్నది. 'సొసైటీ నాయకుల' కుమ్మక్కువల్ల ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నదని అన్నారు.

శ్రీ సి. రామచంద్రారెడ్డి (ఎ. డి. యస్.) మాట్లాడుతూ ఆలస్యంగా ప్రవేశపెట్టిన పంట భీమా పద్ధతి మంచిదేనని అన్నారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి (కాం) సుబ్బారాయుడురెడ్డి (ఎ.డి.పి.) కె. అంజన్‌రెడ్డి (ఇండి) పి. వెంకటేశం (ఎ. డి. పి.) యస్. రాములు (ఇండి) తదితరులు ప్రసంగించారు.

చర్చను శ్రీ పి. వెంకటేశం (డి. యస్) ప్రారంభిస్తూ సహకార సంఘాలు సక్రమంగా పనిచేయటములేదనీ, సహకార సంఘాల ధాన్యసేకరణ విధానములో మార్పు రావాలనీ ప్రయివేటు మిల్లులకు లాభం వచ్చేవిధంగా సహకార రంగంలోని మిల్లులకు మాత్రం నష్టం వస్తున్నదని ప్రశ్నించారు.

ఈ దశలో సభ వాయిదా పడింది.

మంత్రి ప్రసంగం

సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి నిన్న సహకార పద్దులను ప్రవేశపెడుతూ యీ ఋతువులో ఆహారధాన్యాల సేకరణను ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య హైదరాబాద్‌కు అప్పగించిందని సహకార మార్కెటింగ్ సంస్థల ద్వారా ధాన్య సేకరణ జరుగుతుందని అన్నారు.

(మంత్రి ప్రసంగాన్ని నిన్న కొంత యిచ్చాం. ఈరోజు కొంత యిస్తున్నాం. సం)

మంత్రి యింకా యిలా అన్నారు.

మొక్కజొన్న, జొన్నలు, కందులు, పెసలు, లాంటి యితర ఆహార ధాన్యాలు గూడా సేకరించ వలసిందిగా యీసహకార సంస్థలకు అధికారం యిచ్చారు.

రేషన్‌లేని వస్తువులు రాష్ట్రంలోనూ, బయటా అమ్మడానికి సహకార సంస్థలకు స్వేచ్ఛ వుంటుంది.

సహకార వినియోగ సంస్థలకు సరిపోగా మిగిలిన బియ్యం, జొన్నలు తదితర ఆహార ధాన్యాలను ఆయా కలెక్టర్ల ఆదేశాల మేరకు సరఫరా చేస్తాయి.

సహకార సంస్థలద్వారా ధాన్య సేకరణ జరిపించే కార్యక్రమాలకు ఆర్థిక సహాయం కలిగించేందుకు వీలుగా, ప్రభుత్వ గ్యారంటీ మీద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సొసైటీకి హైదరాబాద్ స్టేట్ బ్యాంకు 8.00 కోట్ల రూపాయలు ఋణం యిచ్చింది.

ఈ ఋణం గోడౌన్ల రక్షణ, 15 శాతం మార్జిన్ యిచ్చేందుకు ఉపయోగిస్తారు.

డిపార్టుమెంటల్ స్టోర్సు విషయం ప్రస్తావిస్తూ, భారతప్రభుత్వం రెండింటిని మంజూరు చేసిందని, ఒకటి 1966 డిసెంబరు 18న హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యిందని అన్నారు.

1967,68 సంవత్సరంలో సికిందరాబాద్‌లో ఒకటి, విజయవాడలో ఒకటి డిపార్టుమెంటల్ స్టోర్సు యేర్పాటు చేయాలని అనుకొంటున్నారని అన్నారు. వీటికి సహాయం చేయవలసిందిగా కేంద్రాన్ని అడుగుతున్నామని అన్నారు.

విజయవాడలో 14 దుక్కుల వర్షం

విజయవాడ, జూలై 22

గతరాత్రి, ఈరోజు ఉదయం విజయవాడ పట్టణంలోనూ, చుట్టుపక్క అతి భారీవర్షం పడింది.

గత 24 గంటలలో సుమారు 14 దుక్కుల వర్షం పడినట్లు గన్నవరం వాతావరణ పరిశీలన కేంద్రంలో రికార్డు అయ్యింది. పట్టణంలో పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అయినాయి.

రైతాంగం సంతసం

కృష్ణాకాల్వలవెంట ఇంతకాలం నీరురాక, వర్షాలు లేక, నాట్లు ఆలస్యమౌతున్న తరుణంలో ఈ భారీవర్షంవల్ల సత్ఫలితం వుంటుందని రైతులు తమ హర్షాతిరేకాన్ని ప్రకటిస్తున్నారు.

కృష్ణ కాల్వలకు నీరు రెండు రోజులనుండి పుష్కలంగా వదులుతున్నారు. ఈ వర్షంతో పొలాలు చాలా త్వరగా దమ్ము అవుతాయని, నాట్లు త్వరగా వేయటానికి వీలుపడుతుందని అంటున్నారు.

సవరణ

నిన్నటి పత్రికలో మార్కెటింగ్ సొసైటీ పైన శాసనసభలో శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు చేసిన ప్రసంగంలో కొన్ని పొరపాట్లు దొర్లాయి. వాటిని ఈ క్రిందివిధంగా చదువుకోవాలి.

మార్కెటింగ్ సొసైటీకి బదులు వ్యవసాయ మార్కెట్ కమిటీ, మార్కెటింగ్ సొసైటీ డైరెక్టరు బదులు మార్కెట్టులకు చట్టంద్వారా వర్తించే వ్యవసాయ డైరెక్టరు అని చదువుకోవాలి —(సం)

ఉత్తరప్రదేశ్ ఉపఎన్నికలలో

ఐక్యసంఘటన అభ్యర్థుల పరాజయానికి ముఖ్యమంత్రి ధోరణే కారణం

సభ్యుల అసంతృప్తికి ఇతర కారణాలే గాక రాజకీయమైనవి కూడా ఉన్నాయని వివరణ

జూలై 9 వ తేదీన ఉత్తరప్రదేశ్ శాసనసభ నియోజక వర్గంనుండి రాజ్యసభకూ విధాన పరిషత్తుకూ జరిగిన ఉపఎన్నికలలో ఐక్య శాసనసభపార్టీ నాలుగుస్థానాలను కోల్పోయింది ఐక్య శాసన సభాపార్టీ 225 మందిసభ్యులు తమపట్ల విశ్వాస పంతంగా ఉంటారని చెబుతుంది కాని అది నిలబెట్టిన అభ్యర్థులలో ఎక్కువ వోటువచ్చిన అభ్యర్థికి 205వోట్లకు మించలేదు అందుచేతకొందరు తిరుగుబాటు చేశారనేదిస్పష్టం

సాంకేతికంగా గాక పోయినా, నైతికంగా ఐక్యసంఘటన ప్రభుత్వం, ప్రధానంగా దాని ముఖ్య మంత్రి అపజయం పొందారు. ఐక్య శాసనసభా పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేసిన అభ్యర్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోటీచేసి కాంగ్రెస్ పక్షంపైపు చేరి ప్రభుత్వాన్ని కూల ద్రోయడానికి ప్రయత్నిస్తారో లేదో ఇప్పుడే చెప్పడం కష్టం. ఇప్పుడూ అన్యతన [illegible] అసంతృప్తి చెందిన శాసనసభ్యుల కోర్కెలను ప్రభుత్వం తీర్చేదానిని బట్టి ఆధారపడి వుంటుంది. ఇవుడు ప్రతికూలంగా వేసినవోట సంఖ్యకన్నా ఎక్కువే అసంతృప్తి చెందిన శాసనసభ్యులుంటారు.

చాలామంది శాసన సభ్యుల కోర్కెలు వ్యక్తిగత స్వభావం కలవి. ముఖ్యమంత్రి ధోరణిలో తనతో మాట్లాడ లేదని ఒకరూ, అనేకసార్లు ప్రయత్నించినా సభ్యుల్ని ఆయన క్షణమైనా [illegible] లేదని మరి కొందరూ, కొందరు సభ్యులు ముఖ్యమంత్రిని కలుసుకొన్నప్పుడు ఆయన సానుభూతితో ప్రవర్తించ లేదని మరికొందరూ ఫిర్యాదు చేశారు. జనసంఘ్ మంత్రులు(యస్.యస్.పి మంత్రులుకూడా) డామినేటెడ్ పదవులకు పాక్షికంగా ప్రత్యేకంగా తమ ఆర్. యస్. యస్. (లేక యస్ యస్ పి.) మనుష్యులతో నింపుతున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. బంధుప్రీతి, అవినీతి కూడా అప్పుడప్పుడు వినవస్తుంది.

పెద్ద పెద్ద వివాదాల వర్గాలలో కూడా తగవులు అంతరంగిక పార్టీ తగవులు కూడా ఉన్నాయి జనసంఘం రవాణామంత్రి తోటి హరిజనసభ్యుల (జనసంఘ్) చేతిలో 68 వోట్ల తేడాతో పొందిన అవమాన కరమైన ఓటమి గురించి వేరే వ్యాఖ్యానం చేయవలసిన అవసరంలేదు. జనసంఘ శాసన సభ పార్టీ సభ్యులలో 25మంది హరిజన సభ్యులుండగా బయటనుండి మాన్ సింగ్ ను తీసుకువచ్చి మంత్రిగా చేయడాన్ని వారు సహించలేకపోయారు. సంయుక్త సోషలిస్టు పార్టీకి కూడా ఏవోకొన్ని చిక్కులున్నాయి ఇక వీటి ప్రభావం దాని సభ్యులు వోటుచేసిన పద్ధతిపైన ఉన్నట్లు కనపడదు.

రాజకీయ ఓటమి

కాంగ్రెస్ బలపరచిన పంచదార మిల్లుల, [illegible] మిల్లుల యజమానులు, చాలామంది ఓటర్లను తమ వైపు తిప్పుకున్నా రని వేరే చెప్పనక్కరలేదు. [illegible] అంటూ ఎన్నడూ ఎరుగని [illegible] దాస్ లాంటి కాంగ్రెస్ ఎన్నికల ఏజంట్లు కాంగ్రెసేతర వోట్లను కొనడానికి మతం, కులం, తదితర విధానాలన్నిటినీ ఉపయోగించారు. డబ్బుకూడా ఉపయోగించ బడింది.

కాని, ఐక్య శాసనసభపార్టీ అభ్యర్థుల తీవ్ర పరాజయానికి ముఖ్యకారణం రాజకీయమని అనడానికి ఏమాత్రం సందేహంలేదు. ఐక్య సంఘటన ప్రభుత్వం మూడు నెలలో సాధించినది చెప్ప దగిందేమీలేదు.

ప్రారంభంలో మంత్రివర్గం కొన్నిపనులు చేసింది. భూమి పన్నులు, ఇంటి పన్నులు రద్దుచేయబడ్డాయి ప్రభుత్వ ఉద్యోగులకు 11 కోట్ల రూపాయల కరువు భత్యం ఇవ్వబడింది. ఆనరరీ మేజిస్ట్రేట్ల నియామకం రద్దుచేయబడింది. అవినీతిని నిరోధించడానికి కొన్ని చర్యలు తీసుకోబడ్డాయి "హింసాత్మకం"గాని రాజకీయ కేసులను ఉపసంహరించుకొన్నారు. అందుచేత ప్రారంభం అంత చెడ్డగా లేదు.

కాని అంతటితో ఆ పని ఆగిపోయింది. అప్పటినుంచి మంత్రివర్గంచేత ఏదైనా పని చేయించడానికి బాహాటమైన పోరాటం సాగించవలసి వచ్చింది. విభిన్న సమస్యలపైన, విభిన్న సందర్భాలలో మంత్రివర్గంలోని అన్ని పార్టీలకు చెందిన సభ్యులూ ఈ పోరాటంలో చేరారు [illegible] కొద్దిగా కూడా జరగలేదు.

ఉదాహరణకు కొన్ని [illegible] గురించి చెబుతాను [illegible] గత మూడు నెలలుగా చాలా గంటలు చర్చ జరిగింది [illegible] ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించడం మినహా ఇంతవరకు ఈ విషయంలో సాధించినదేమీ లేదు.

[illegible] సమానంగా [illegible] కోరుతున్నా, ఆర్థిక కారణాలతో ఈ కోర్కెను ముఖ్యమంత్రి తిరస్కరించుతున్నారు. ఐక్య సంఘటన ప్రభుత్వంలోని నాలుగు పార్టీలు - కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు, రిపబ్లికన్ పార్టీ ప్రజా సోషలిస్టు పార్టీలు సంయుక్తంగా ఒక లేఖను ముఖ్యమంత్రికి పంపాయి 6¼ ఎకరాల వరకు శిస్తు మినహాయింపు గనక ప్రభుత్వం ఇవ్వని పక్షంలో తాము మంత్రివర్గంలో భాగస్వాములుగా పని చేయటం కష్టమని ఈ లేఖలో ఈ పార్టీలు తెలియచేశాయి.

కేసుల ఉపసంహరణకు నిరాకరణ

రాజకీయ కార్యకర్తలపైన విద్యార్థుల పైన, ప్రభుత్వ ఉద్యోగులపైన సాధారణ పౌరులపైన వివిధ పోరాటాల సందర్భంలో పెట్టిన కేసులను ఐక్యసంఘటన ప్రభుత్వంలోని పార్టీల ప్రతినిధులు నాయకులు నిరంతరం పట్టుపట్టి చేసినప్పటికీ ప్రభుత్వం ఉపసంహరించు కొనలేదు. ముఖ్య మంత్రి తనపున [illegible] ఆరోపించబడిన కేసులను ఉపసంహరించుకోబడవని చెబుతున్నారు.

ప్రభుత్వోద్యోగులు తమ ఉద్యమాలతో సాగించిన ఉద్యమాన్ని అణచడానికి ఐక్య సంఘటనలోని ఎక్కువ పార్టీలు ప్రతికూలించు తున్నప్పటికీ అంతరిచే ద్వేషించ

శ్రీ రమేశ్ సిన్హా

బడిన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ఉపయోగించబడింది. ఈ ఉద్యమం వేసవికూ ఉపసంహరించబడి నప్పటికీ వారినాయకులు ఎనిమిదిమంది ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద ప్రస్తుతానికి ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మరో దుష్టచట్టం "ఎస్సెన్షియల్ సర్వీసెస్ మెయింటనెన్స్ ఆక్టు"ను ఉద్యోగుల నాయకులను కొందరినీ. డిస్మిస్ చేయబడిన నాయకులను కొందరినీ శిక్షించడానికి ఉపయోగించారు. పనిలో తిరిగి చేరడానికి అనుమతించబడిన ఇతర ఉద్యోగులను అవమానకరమైన క్షమాపణ పత్రాన్ని వ్రాసి ఇవ్వవలసిందిగా కోరారు ఈ క్షమాపణ పత్రంలోని పదజాలం ప్రధాన ప్రజాతంత్ర వాద వాక్కులకు విరుద్ధంగా ఉన్నాయి.

కాలాగఢ్ లో 93 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న రామగంగ డామ్‌వద్ద పని చేస్తున్న కార్మికులను రాష్ట్ర సాయుధ పోలీసులు క్రూరంగా బాదారు. ఇతరులుగాక, ఐక్య సంఘటన ప్రభుత్వంలోని నాలుగు పార్టీల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రితో పూర్తిగా సంప్రతించిన పిమ్మట ఈ ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. యస్. యస్. పి. కమ్యూనిస్టు పార్టీ, పి యస్. పి, రిపబ్లికన్ పార్టీ. ఈ ఘటన విషయమై ఉన్నతాధికార విచారణను జరిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి. దాని ప్రభుత్వం విచారణకు ఉత్తరువు చేయలేదు.

కార్మికసంఘ అధ్యక్షుడు ప్రకాశంపైన అతని యిద్దరు సహచరులపైన అరెస్టు వారంటును ఉపసంహరించుకోవాలని ప్రతి వారు కోరుతున్నా, ఇంతవరకు ఏమీ చేయలేదు. ప్రకాశం, అతని సహచర కార్మిక సంఘ కార్యకర్తలూ పలాయన జీవితం గడపవలసి వస్తోంది, కాలాగఢ్ ఘటన జరిగినపుడు వీరు లక్నోలో ఉన్నారు ప్రభుత్వంతో పరిష్కారం కుదుర్చుకోవాలని లక్నోలో ఉన్నారు అయినప్పటికీ వారిని ఇంకా వేధించుతూనే ఉంది ప్రభుత్వం. ఇలాంటి విషయాలలో ప్రభుత్వ పాలనా విధానం వగ తీర్పుకోతంలా కనబడుతోంది.

ఇలాంటి ప్రజాతంత్ర విరుద్ధ, సానుభూతి రహిత వైఖరిని ప్రదర్శించివేయడానికి మూడు నెల ప్రభుత్వ సహితా ఉద్యోగుల నిజమైన కోర్కెలను పరిష్కరించే విషయంలో కూడా ప్రభుత్వం అవలంబించుకోంది ప్రదర్శించివేయ బడిన ఒక మహిళ గత ఎనిమిదిరోజులుగా నిరసనవ్రతం చేస్తున్నది ఆమె పరిస్థితి క్షీణించుతోంది. ఆమె కేమైనా అవాంఛనీయ పరిస్థితి ఏర్పడితే ప్రజలలో తీవ్రమైన ఆగ్రహావేశాలు కలుగుతాయి

ఈ అన్నిటికన్నా ముఖ్యం ఆహార పదార్థాల ఇతర అత్యవసర వస్తువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి ఎంత దారు రేషన్ షాపులలో నల్లబజారు పోయింది కాని బ్లాక్ మార్కెట్ లో కొత్త రూపాయిలకు దొరుకుతూంది ఈ విషయాలలో ప్రభుత్వం పూర్తిగా విస్మరించినట్లు కనపడుతూంది.

అసంతృప్తి పెరిగిపోతూ వుంది

మొదటిరోజుల్లో దొంగ నిల్వలను బయటికి లాగడానికి కొన్ని చర్యలు తీసుకున్నారు. అనేకమంది అవినీతిపరులైన ఉద్యోగులను బదిలీ చేశారు, కాని ఇప్పుడు అలాంటి చర్యలను కూడా నిరాశతో వదిలివేయబడ్డాయి. ప్రభుత్వ ఆర్థిక జీవితమంతా సంక్షోభం వైపు పయనిస్తోంది. ఆహారం క్షీణిస్తున్నా గడ్డు మాసాలు ఇంకా ముందున్నాయి

పోలీసు ప్రభుత్వాన్నికూడా మెప్పు పెరిగింది. నూతన మంత్రివర్గం మొదట్లో చూపిన ధైర్యంతో పోలీసులా, ఇతర ఉద్యోగులూ "ఈ మంత్రివర్గం కాంగ్రెసు మంత్రివర్గానికన్నా భిన్నమైనదేమీకాదు" అనేభావం ఏర్పరచుకున్నారు. అందుచేత, అవినీతిని తొలగించాలని ముఖ్యమంత్రికి నిష్కళంకమైన కోర్కె ఉన్నప్పటికీ, అవినీతి తిరిగి వైర్యంగా ప్రజ్వరిల్లింది.

మున్సిపల్, విద్యా, తదితర సంస్థలలో తమ పార్టీ మనుష్యుల ప్రయోజనాల కోసం కొందరు మంత్రులు బాహాటంగా జోక్యం కలుగచేసుకోవడం ఉద్యోగులలో ఈ అభిప్రాయం పెరగడానికి ప్రోత్సాహమిచ్చింది

కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత మిశ్రమ మంత్రివర్గంపై ఏర్పడిన గొప్ప సదభిప్రాయం కూడా త్వరితగతిని సడలిన ఈ మూడు మాసాలలో పూర్తిగా అంతరించిపోయింది. ఐక్య సంఘటనలో చేరిన ఒక సభ్యుడు కాంగ్రెస్ పక్షంలోకి మారిన ఒక సందర్భంలో వందలమంది ప్రజలు అతని నియోజకవర్గంలోని ఇంటిని, అతని దిష్టిబొమ్మతో చుట్టుముట్టారు. ఇక గత్యంతరం లేక అతడు తిరిగి ఐక్య సంఘటన ప్రభుత్వంలో చేరాడు.

కాని ఇప్పుడలాంటివి మళ్లా జరుగుతుందని నమ్మకంలేదు. ఉపఎన్నికలలో పెద్దఎత్తున ఇతర పార్టీలకు పోవడం ప్రజలలో ఏమీ సంచలనం కలిగించలేదు

ప్రజలలో అసంతృప్తి పెరుగుతోంది. ఐక్య సంఘటన ప్రభుత్వానికి చెందిన శాసన సభ్యులపై తప్పనిసరిగా దాని ప్రభావం పడుతోంది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సాగించిన పోరాటం రాజకీయం. కాంగ్రెస్ ఓటమి దాని రాజకీయ ఆర్థిక విధానాల ఓటమిని సూచించింది. ఇప్పటికీ కూడా రాష్ట్రంలోని తీవ్ర సమస్యలను పరిష్కరించ ప్రయత్నించాలంటే ఆ రాజకీయ పోరాటాన్ని కొనసాగించాలి. ఒక సారి ఈ పోరాటాన్ని విరమించితే, లేక పలచబడేస్తే ఐక్య సంఘటన ప్రభుత్వంలోకి వివిధ భిన్నాభిప్రాయాల పార్టీలను ఏకోన్ముఖం చేసిన ఐక్యశక్తి సన్నగిల్లి విచ్ఛిన్నం కావడం ప్రారంభ మౌతుంది. కొంతకాలంగా జరుగుతున్నది ముఖ్యంగా ఇదే. ఉదాహరణకు ఐక్యసంఘటన ప్రభుత్వం [illegible] ఉద్యోగుల [illegible] మంత్రివర్గం అనుసరించే విధానాన్ని వ్యతిరేకించడం కంటే తీవ్రంగా విమర్శించింది, కాలాగఢ్ కార్మికుల పట్ల అవలంబించిన తీరుకి శాసన సభ్యుడు బి. డి. ధూలియా [illegible] కలత చెందారు. కాలాగఢ్ ఆయన నియోజక వర్గంలోనిదే. అక్కడ జరిగిన విషయాలను పరిశీలించడానికి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించారు ఆయన దివంగత [illegible] వ్యక్తి ఇండిపెండెంటు సభ్యుల గ్రూపు నాయకులలో ఒకరు

సామ్యవాదులకో ప్రజాతంత్ర పద్ధతిలో ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేకపోవడం కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలో చాలా ఆందోళన కల్గించింది. ప్రకటిత కార్యక్రమానికి కట్టుబడి ఉండాలనే భావంవల్ల మాత్రమే ఐక్యసంఘటన ప్రభుత్వానికి యీ పార్టీల సభ్యులు విశ్వాసపాత్రంగా ఉంటున్నారు. ఒకరకంగా ఈ అసంతృప్తికీ ఐక్య శాసన సభా పార్టీ అభ్యర్థుల పరాజయానికీ కారణం

కాని, ఇప్పుడు పరిస్థితి సంక్షోభ దశకు చేరుకుంటోంది ఉపఎన్నికలలో ఓటమి చేయబడిన హెచ్చరిక వంటిది గుణపాఠాన్ని నేర్చుకొనక పోయినట్లయితే ఆపాయం లేదు. కేవలం పరిపాలనాపరమైనవికాక కట్టుబడిన సత్వర చర్యలు తీసుకొనకపోతే సంక్షోభం తప్పించటం సాధ్యం కాదు

అధికారంలో వున్న పార్టీలు ఎప్పుడు దూరమౌతాయా అని కాంగ్రెస్ కాచుకు పడి ఉంటున్నాయి అందుకోసం సన్నాహాలు చేస్తున్నాయి వారు గనుక అందులో సఫలీకృతులయితే, వారిలో ఇంకా కాస్త సుగుణం ఏదో మిగిలి ఉన్నందువల్ల కాదుగాని కోపరియమైన ముఖ్యమంత్రి ఆయన సహచరులూ రాజకీయ పరిస్థితి తీవ్రతను గ్రహించలేని అసమర్థతా నిర్లక్ష్య వర్తనం వల్లనే. వీని పరిష్కారానికి వారికి సూచించబడిన పనులు అంగీకరించలేని, అనుమతించలేని, వారి అసమర్థతా తెలివితక్కువతనమూ వల్లనే. (న్యూఏజ్‌నుండి)

విశాలాంధ్ర

అమెరికా - చైనా రాయబారుల సమావేశాల్లో జరిగేదేమిటి?

సోవియట్ వ్యతిరేక ఉన్మత్త చర్యలు ఈ సమావేశాల వివప పెరగడంలో అంతర్యం ఏమిటి?

వి. రుకోవ్

సోవియట్ యూనియన్ పైన, ఇతర సోషలిస్టు దేశాలపైన బహిరంగ రాజకీయ పోరాటానికి పెకింగ్ నాయకులు దిగినతర్వాత చైనా ప్రజా రిపబ్లిక్ విదేశాంగ విధానంలో వింతైన పోకడలు అనేకం ప్రబలినట్లు ఒక్కొక్క పర్యాయం మాస్టేన్ కనపడుతున్నాయి. సోవియట్ కు వ్యతిరేకంగా చైనా ప్రజా రిపబ్లిక్ లో లేవనెత్తిన ప్రతి ఉన్మత్త చర్యా వార్సాలో అమెరికా - చైనా రాయబారుల లోపాయకారీగా జరిగే సమావేశాలు ఒకే కాలంలో సంభవించుతున్నాయి.

వార్సాలో అమెరికా, చైనా రాయబారుల సమావేశం ఇటీవల జూన్ 14 న జరిగింది. (133 వ సమావేశం) మే నెలాఖరున, మావో సే-టుంగ్ ముఠా సోవియట్ వ్యతిరేకత అనే అగ్నిలో ఆజ్యం పోయసాగింది. సోవియట్ రాయబార కార్యాలయం వద్ద 'రెడ్ గార్డులు' గందరగోళం చేయడం ఎక్కువ స్థాయికి తీసుకువెళ్ళారు. జూన్ 4 వ తేదీన 'జెన్మిన్ జిహ్‌పావో'లో సోవియట్ వ్యతిరేక వ్యాసం ఒకటి పెద్దది అచ్చయింది. ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రారంభమైన తర్వాత, పశ్చిమాసియాలోని పరిస్థితిని అవకాశంగా తీసుకొని, అమెరికా సామ్రాజ్యవాదంతో సోవియట్ యూనియన్ "కుమ్మక్కు అయిందని" నిందించుతూ పెద్దయెత్తున పెకింగ్ ప్రచారం ప్రారంభించింది. కాని ఈ అసందర్భమైన ఆరోపణలు చేస్తూనే పెకింగ్ ప్రతినిధి వాషింగ్టన్ రాయబారిని కలుసుకొన్నారు వారు ఏకాంతికంగా మూడుగంటలు మాట్లాడారు .....

ఈ సంవత్సరం జనవరి 25 న అమెరికా చైనా దౌత్య ఉద్యోగుల సమావేశం జరిగిన విషయం జ్ఞప్తికి తెచ్చుకొందాం. ఆ రోజున చైనా విద్యార్థులు కొందరు రెడ్ స్క్వేర్ లో అవమానకరమైన కల్పితపు దృశ్యం సాగించారు. దానిని పెకింగ్ పత్రికలు సోవియట్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ఉపయోగించుకొన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ లో చైనా అమెరికా రాయబారుల 131 వ సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం కూడా పెకింగ్ లో సోవియట్ రాయబార కార్యాలయంవద్ద "రెడ్ గార్డుల" కల్పితపు దృశ్యాలు దుష్కృత్యాలు జరిగాయి

ఇది యాదృచ్ఛికంగా జరిగిన దేనా? వార్సాలో జరిగే అమెరికా-చైనా రాయబారుల సమావేశాలలో అసలు ఏం జరుగుతూంది?

అమెరికాతో జరిపే ఈ అధికార సమావేశాలగురించి చైనాలో పూర్తిగా రహస్యంగా ఉంచుతున్నారు. వాటిని గురించి ఏమీ వ్రాయడం లేదు కాని అమెరికా పత్రికలలోను, ఇతర పాశ్చాత్యదేశాల పత్రికలలోను వాటినిగురించి కొంత సమాచారం ఏదో వస్తూంది. దానివల్ల ఈ ముసుగు కాస్త తొలగించబడుతూంది పాశ్చాత్య పత్రికలలో ప్రచురించబడిన ఈ సమాచారంవల్ల మనకు లభ్యమయ్యే చిత్రం ఏమిటి?

ఈ సమావేశాలు మొదట పన్నెండేళ్ళ క్రితం జెనీవాలో ప్రారంభమయ్యాయి, తర్వాత పోలెండ్ కు బదిలీ అయ్యాయి సమావేశాల సంఖ్య ఆయా కాలాన్నిబట్టి మారుతూ వచ్చింది ఒక్కొక్కప్పుడు ప్రతినెలా జరిగేది. ఆ తర్వాత మరికొన్ని నెలలవరకూ విరామం ఉన్న ఘటనలున్నాయి ఇప్పుడీ సమావేశాలు సంవత్సరానికి రెండుసార్లకన్నా ఎక్కువ సార్లు సమావేశం కావడంలేదు. అవి నాల్గు మొదలుకొని ఐదు గంటలవరకూ జరుగుతూ ఉంటాయి

అమెరికా "త్రైమాస పత్రిక ఫారిన్ ఎఫైర్స్" (విదేశీ వ్యవహారాలు)లో కెన్నెత్ యంగ్ ఇలా వ్రాశాడు ఈ సమావేశాలలో ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు. చెప్పిన ప్రతి విషయాన్ని అతి జాగ్రత్తగా ఇరు పక్షాలూ కాగితంపైన వ్రాసుకొంటారు. వాటిని పెకింగ్ లోను, వాషింగ్టన్ లోను ఆయా విదేశాంగ మంత్రిత్వశాఖలు వివరంగా పరిశీలించుతాయి. ప్రతి రాయబారితో బాటు ముగ్గురు దాకా సర్వసమర్థులైన సహాయకోద్యోగులు ఉంటారు. రష్యన్ నోట్స్ వ్రాసుకోవడం అన్నిటికన్నా ముఖ్యమైనదిసమావేశాలమధ్యవిరామకాలంలో ఉభయ పక్షం సహచరులతో సమాలోచనలు సాగించడం. వీటిని అని కెన్నెత్ యంగ్ వ్రాశాడు, ఆ విధంగా వార్సాలో జరిగే అమెరికా-చైనా సంభాషణలు రాయబారుల సమావేశాలకు మాత్రం పరిమితం కాలేదు.

133 సమావేశాలు జరిగాయని అన్నామంటే, రాయబారుల అధికార సమావేశాల గురించిమాత్రమే మేంప్రస్తావించాం, ఇదిగాక క్రింది స్థాయిలో జరిగిన అనధికార సమాలోచనల సంభాషణల సంఖ్యను పెకింగ్ వాషింగ్టన్ ల రహస్య పత్రాలలో ఉంచి దాచిపెట్టారు.

అన్నివిధాలా మారినట్లయితే ఈ సమావేశాల్లో చర్చించబడిన సమస్యలు చాలా ఉన్నాయని, వైవిధ్యంతో కూడినవని స్పష్టమవుతుంది

చైనాలో అరెస్టు చేయబడిన అమెరికన్లు, తైవాన్ సమస్య, కంట్రాక్టుల విస్తృతి, అణ్వస్త్ర సమస్య మొదలైనవి వీటిలో ఉన్నాయి.

ఆ విధంగా 1955 లో జరిగిన సమావేశాల ఫలితంగా అమెరికా ప్రొఫెసర్ చియాన్ యియూ-షెంగ్‌ను చైనాకు ప్రయాణం చేయడానికి అమెరికా ప్రభుత్వం అనుమతించింది. ఇతడు అమెరికా విమాన బలగంలో కర్నల్. జాతీయరక్షణ కమిషన్ లోని సైంటిఫిక్ కమిషన్ యొక్క రాకెట్టు శాఖకు అధిపతి. అమెరికా సేనాని సలహాదారుడు కాలిఫోర్నియా టెక్నాలజికల్ సంస్థ జెట్ ప్రొపల్షన్ పీఠానికి అధిపతి. ప్రొఫెసర్ చియాన్ ఇప్పుడు చైనామిస్సైల్ల కార్యక్రమానికి అధిపతి

ఈ సంభాషణలలో ముఖ్యమైన అంశం తప్పుడు అంచనాలను తగ్గించడానికి ఒక మార్గాన్ని ఇవి గ్యారంటీ చేస్తాయని. పైన ప్రస్తావించిన కెన్నెత్ యంగ్ వ్రాశాడు అమెరికా అధ్యక్షుడు ఏ సమయాన పెకింగ్ పొలిట్ బ్యూరోతో మాట్లాడాలన్నా అందుకు సన్నద్ధంగా "స్విచ్‌బోర్డు" ఒకటి ఉన్నదని కెన్నెత్ యంగ్ వ్రాశాడు. వియత్నామ్ గురించిగానీ, అణ్వస్త్ర నిరాయుధీకరణను గురించిగానీ, సంబంధాలను మెరుగుపరచు కోవడంగురించిగానీ, ఇంకా ఏయితర విషయం మాట్లాడాలన్నా అతను మాట్లాడవచ్చు. పెకింగ్‌లోని ఉన్నతాధికారులను కూడా తాము ఉపయోగించుకో దలచుకొన్నప్పుడు అలాంటి అవకాశమే ఉంది

ఈ సమావేశం అభివృద్ధిగురించి స్పష్టముగా సంతృప్తిని అమెరికన్ పక్షం వెల్లడించింది చైనా విదేశాంగమంత్రి చెన్-యీ తన తరఫున అమెరికా చైనాల ఈ సమావేశాల గురించి ప్రశంసించాడు

జపాన్ లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధులతో సంభాషించుచున్న సమయంలో చెన్-యీ, పైన చెప్పినట్లు ఈ సమావేశాలను ప్రశంసించుతూ "అమెరికాతో సంభాషణలు సాగించడం అనే అభిప్రాయాన్ని తప్పనిసరిగా వదిలివేయాలని నా భావంకాదు" అని అన్నాడు.

1966 సెప్టెంబర్ 7 వ తేదీన వార్సాలో అమెరికా, చైనాల మధ్య జరిగిన సమావేశం గురించి, చైనా ప్రతినిధి సాంప్రదాయాన్ని ఉల్లంఘించి అమెరికా పై దూషణాపర ధోరణితో కూడిన ఒక ప్రకటనచేశాడు. ఈ ఘటనకు అమెరికా ప్రచార పత్రికలు ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వలేదు. అమెరికా పక్షం ఈ సంభాషణల గురించి పత్రికలకు కొంత సమాచారం పొక్కనిచ్చిందన్న పెకింగ్ అసంతృప్తికి ఇది చిహ్నమని వార్తాపత్రికలు, దాదాపు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డాయి. అంతకన్నా మరేమీలేదు.

ఈ సంభాషణలలో వియత్నామ్ యుద్ధం గురించి ఇటీవల ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతున్నదని యునైటెడ్ స్టేట్స్ న్యూస్ అండ్ వరల్డు రిపోర్టు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆ సంభాషణలలో పాల్గొన్న రాయబారి జె. గ్రోనోస్కీ చెప్పిన దానినిబట్టి తెలుస్తూంది. [illegible] తీవ్రతరిస్తే ఈ సమావేశాల ప్రాముఖ్యతను మరింత ఎక్కువ చేస్తున్నదని రాయబారి అన్నాడు. ఈ సమావేశాల్లో రెండు పక్షాలూ తమ అభిప్రాయాలను చాలా స్పష్టంగా చెప్పుకోడానికి అవకాశంకలదని. ఏదిఏమైనా పరిస్థితి ఏమైఉంటుందో దానినిగురించి దురభిప్రాయాలు ఏమీ కల్గియుండకుండా చాలా స్పష్టంగా తెలియడానికి ఈ సమావేశాల్లో ఇరుపక్షాలకూ అవకాశంకలదనీ ఆయన అన్నాడు. ఇది చాలా ముఖ్యమని గ్రోనోస్కీ అభిప్రాయం. ఎందుచేతనంటే, పరిస్థితి [illegible], వాదనలను గురించి తెలుసుకొనే అవకాశమూ, ఆయా వాదనల తారతమ్యాలను తెలుసుకోవడానికి అవకాశమూ ఉభయ పక్షాలకూ లభించింది.

ఈ అభిప్రాయాల మార్పిడి బయటికి ఉద్రిక్తతను తగ్గించక పోయినప్పటికీ, అమెరికా చర్యలు ఉద్దేశ్యాలేమిటో నిర్ణయపరచింది: ఉభయ పక్షాలూ మార్గాలను స్పష్టంచేసింది. తప్పుడు అంచనాలను రాకుండా నిరోధించింది అని వియత్నామ్ సమస్యపై కెన్నెత్ యంగ్ వ్రాశాడు. చైనా రాయబారితో తమ రాయబారి సంబంధాలు తప్పకుండా జరిగేటట్లు అధ్యక్షుడు జాన్సన్ ఎక్కువ ప్రయత్నించడంతోపాటు వియత్నామ్ సంఘర్షణకూడా విస్తృతమౌతూ వచ్చిందని యంగ్ వ్రాశాడు. వార్సా సమావేశాలలోను పెకింగ్ జవాబులిచ్చారా. ఇతర పద్ధతులన్నా చైనా వైఖరి ఎలా ఉంటుందో ఉజ్జాయింపుగా గ్రహించి వియత్నామ్ యుద్ధాన్ని విస్తరింప చేయడానికి అమెరికా తీసుకునేచర్యలుంటాయన్నాయని యంగ్ వ్యాసంవల్ల తెలుస్తోంది.

1966 వసంతకాలంలో అమెరికా, చైనా నాయకులు చేసిన అనేక బహిరంగ ప్రకటనలు, వియత్నామ్ యుద్ధంపై ఒక రకం ఒడంబడిక - అంటే చైనా ప్రజా రిపబ్లిక్ పై అమెరికా బాంబులు వేయకుండా ఉండడమూ, అందుకు బదులుగా యుద్ధంలో స్వయంగా జోక్యం కలుగచేసుకోకుండా ఉండటమూ, అనే ప్రాతిపదికపై ఒడంబడిక కుదిరినట్లు సూచిస్తూ ప్రపంచ పత్రికలు మన దృష్టికి తెచ్చాయి.

తర్వాత ఈ సంవత్సరం జనవరిలో సుప్రసిద్ధ ఫ్రెంచివారపత్రిక పారిస్-మాచ్‌కు చెందిన రేనీ డాబెర్నాట్, యునైటెడ్ స్టేట్స్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు అనే అమెరికా వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో

(మిగతా 6 వ పేజీలో)

ఎదురీత

— [illegible] రెడ్డి

ఆధునిక సోవియట్ కవిత

శ్రమోత్సవం

మూలం : వేలరీ బ్రూసోవ్

అనుకృతి : శ్రీ సోమసుందర్

ఎన్నెన్ని పదములను లోకమెరిగెనోగాదు
వజ్రములు కాంచనము యినుమువంటి పదాలు
మెరయు పదములు, ప్రకాశించునవి, కాల్చునవి
కావి యీ "శ్రమ" కన్నమధురతర పదమేది ?

గుహల నివసించు ఆదిమ మానవులు నాడు
నిజమైన మానవత్వము నందుకొన్నారు
ఒక పవిత్ర దినాన క్షేత్ర హృదయముచీల్చు
హలపాణులై పురోగాములై శ్రమచేయ ।

పుష్కలముగా ధాన్యరాశి కళ్ళము నిండ
ఆనంద మధురసము పాత్రికలనిండగా
గత కాల శ్రమ ఫలము - జీవనోత్సవతృప్తి
ప్రతి గృహోపరితలము సౌందర్యతావాప్తి !

దీపములు వెలిగినవి విజయకాంతుల బరపి
శకటములు పరుగిడెను ఉత్సాహ వేగమున
ఖేచరములై విమానములరక సాగినవి
సర్వం సహాశక్తి శ్రమఫలిత మీకదా ।

జ్ఞానసింధువు, కళాకుసుమాలు, కావ్యములు
సర్వమూ రూపంకొనిన శ్రమఫలితములు
అడుగడుగునకు - ప్రతిక్షణమునకు మానవుల
శ్రమ జయపరంపరలు - ఫలియించు పుష్పములు !

ఈ రుచిరలోకమున స్థానములు వారికే
దినదినము శ్రమచేయు కర సీమలకే ।
జీవనోజ్జ్వలగీతి శ్రామిక జనాళికే
కష్టసాగరము మునిచెత్తుటలు వారికే !

అరుణోదయము పూర్ణహృదయమున హసియించి
గత కాల తిమిరగత తారకల కలించ
సాహసోపేతులై మేలుకొని శ్రమియించు
వారి మొకదల పారు నానంద వాహినులు

మరల మరలను తిరిగి కాలయంత్రములోన
తుది అడుగావచ్చు సాయంత్ర సమయాన
ప్రతిపరుడు సుస్మేరకిరణాల ప్రసరించి
తనవంతు విజయోత్సవపువిందు ఫలమొందు?

[రచనాకాలం 1919]

భారత ప్రభుత్వము & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వములచే గుర్తింపబడిన డిగ్రీలు మరియు డిప్లొమాలకు ప్రవేశము

ఉద్యోగులు — నిరుద్యోగులు — పోస్టు ద్వారా, స్వయంగా బాలబాలికలకు శిక్షణ

(A) AMIE(I)AERONAUTICAL, TELE COMMUNICATION
(1) ఇంటర్మీడియట్, సెక్షన్ ఎ & బి. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ అండ్ మైనింగ్. (అన్నియు బి. ఇ. డిగ్రీకి సమానముగా గుర్తింపబడినవి.)
(B) GOVT. DIPLOMAS IN CIVIL (LCE), MECH. (LME) ELECT. (LEE) & TEXTILE (L T M)
(C) GOVT. OF INDIA RADIO OFFICER COURSE CITY & GUILDS (LONDON)
ఎలక్ట్రికల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్, ప్రభుత్వ మైన్ సర్వేయర్ ఆం. ప్ర. ప్రభుత్వ డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు సివిల్ అండ్ మెకానికల్‌లో.
ప్రవేశార్హత : ఎస్ ఎస్ ఎల్ సి పాసైనను మెట్రిక్.
ఇవ్వబడు వసతులు : విజయవాడ సి. డబ్ల్యు. డి. వర్కుషాపులందును, ఆం. ప్ర. గ్లైడింగ్ క్లబ్ నందును అప్రెంటిస్‌షిప్. ఈ సంస్థ ద్వారా స్టైపెండుషిప్ ఏర్పాటు చేయబడును. రాయలసీమ, ఏజన్సీ, తెలంగాణా, షెడ్యూల్డు కులములు, ఇతరగ్రామాలవారికి హాస్టలు వసతి. పరిమిత సంఖ్యలో సీట్లు ప్రాస్పెక్టసు రు 2—20 లు.

ప్రవేశములకు తుది గడువు 26-7-67

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్

విజయవాడ 24 1-13 సాంబమూర్తి రోడ్ . బ్రహ్మానందరెడ్డి వంతెనసమీపం, [illegible]

డీసెల్ సర్వీసు కంపెనీ

కొత్తపేట - మెయిన్ రోడ్ - గుంటూరు-1

[illegible] ఫోన్ నెం. 290

నాజిల్స్, ఎలిమెంట్సు, డెలివరీ వాల్వు
వగైరా భాగములు 'మైకో' ధరలకు సప్లయి
చేయబడును

అన్నిరకముల ఫ్యూయల్ ఇంజక్షన్ పంపులు ఆధునిక యంత్రములపై
రిపేరు చేయబడును

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

"ఇంటిలోని" నియంతలు

శ్రీమతి అవసరాల పార్వతి

ప్రపంచంలో వివిధ దేశాల్లో వివిధ రాజ్యాంగ పద్ధతులున్నట్లే ప్రతి కుటుంబంలోను ఒకో ఏకపాలనా పద్ధతి అమలులో వుంటుంది.

మా సుందరం బాబయ్య తన ఇంటికి తిరుగులేని "నియంత"గా వ్యవహరిస్తారు. ఆయన ఇంట్లో వున్నంతసేపూ ఆ ఇంట్లోని మనుష్యులు గట్టిగా ఊపిరి పీల్చుకోడానికి కూడా జడుస్తారు. ఆయనతో పాతికేళ్ళ నుంచీ కాపురం చేస్తున్న మా పిన్నే ఇప్పటికీ నోరు తెరిచి గట్టిగా ఆయనతో మాట్లాడానికి భయపడుతుంది.

"పిన్నీ నువ్వింత మంచిదానివి కాబట్టే బాబయ్యనిన్నాళ్ళూ భరిస్తున్నావు" అంటాను పిన్నితో నేను. దానికామె విచారంగా నవ్వుతూ ఇలా అంటుంది. "ఎలాగో మేం ఇద్దరం జీవితాంతం కలిసి బతకక తప్పదు. అలాంటప్పుడు ఆయనతోపాటు నేనుకూడా మనుషులా ప్రవర్తిస్తే వీధిన పడతాం. నలుగురూ నవ్విపోతారు కదమ్మాయ్" అంటుంది. ఇంక మా పిన్నికి నలభై ఏళ్ళు వచ్చినా పక్కింటికి పేరంటానికి వెళ్ళాలంటే ఆయన అనుమతి పొందే వెళ్ళడం. అదనా ఆయన అనుమతి ఇచ్చినా ఆయన అక్కడ వుండదల్చుకున్న టైముకన్నా ఒక నిమిషం ఎక్కువ సేపు వుండిపోతే ఇంక ఆయన వీధిగుమ్మంలోకి వచ్చి రాముంటారనే, గావుకేకలు పెడతారు.

"ఎక్కడికెళ్ళినా వేళకి రావాలి. ఇంత ఆలస్యం ఎందుకైంది? ఎక్కడ ఏ పెత్తనాలు చేస్తున్నావు" అంటారు. ఆయన లెక్కల్లో అసలా రాత్రి [illegible] ఇంటికి చేరుకున్నా అది [illegible] లెక్క. అసలు పిన్ని ఎప్పుడూ ఇంట్లోనే కూర్చుంటుంది ఆ పనీ - ఈ పనీ చేసుకుంటూ. ఇరుగు పొరుగు ఇళ్ళకి కూడా [illegible]. కాని, ఏ శ్రావణ మంగళవారాలో, దసరా, సంక్రాంతి, బొమ్మల కొలువులో ఇలాంటివి వచ్చినప్పుడు ఆ పేరంటాల్లోనే గృహిణికి ఆట విడుపు. అక్కడికి యింట్లో పండుగ రోజు లప్పుడు రోజుకన్నా అధికంగా వున్న పని ఎలాగో దీపాలవేళకి పని తెముల్చుకుని కాసేపు పేరంటం వంకన నలుగురిళ్ళకి వెళ్ళి చూద్దామన్నా? అప్పుడుకూడా ఓ అరగంటలో ఇంటికి తిరిగి రాలేదని పెళ్ళాం మీద కారాలు మిరియాలు నూరే సుందరం బాబయ్యలు (ఏర్పం అంతరించలేదు) ఈ నాటికీ వున్నారు.

పిన్ని ఎంత ఇరుగుపొరుగుతో ఎక్కువ స్నేహం చేసుకోపోయినా ఏదో కొంతమేర స్నేహాలయినా వుంటాయికదా. (బాబయ్య సంగతి తెలిసి పిన్ని ఎవరితో [illegible] స్నేహం అట్టే పెంచుకోదు.) అలా పిన్నితో కాస్త పరిచయం వున్నా ఏ గృహిణయినా వచ్చి ఓ అరగంట కూర్చుని ఎక్కువసేపు మాట్లాడుతుంటే బాబయ్యకి కోపం వస్తుంది. ఇంక ఏపాటైనా అవతల గృహిణి వెళ్ళిపోగానే పిన్నిమీద విరుచుకుపడతారు. ఇంక పిన్ని ఆవిడని లెక్కచెయ్యకపోతే పిన్నిని పిలిచి కొంచెం గట్టిగానే అంటారు "ఆవిడని తొరగా పంపించెయ్యి ఎంతసేపా కబుర్లు". ఇంటికొచ్చిన వాళ్ళతో పిన్ని "వెళ్ళిపోవాలి - మావారు కోప్పడుతున్నా"రని ఎలా చెప్పగలదు.

ఆ సంగతి మా బాబయ్య [illegible] చూసి ఇంట్లోకి రావడానికి జంకుతారు చాలామంది. అంటే చూపులకి ఆయన అంత భీకరంగా వుంటారని అర్థం కాదు సుమండీ. (ఆయన నాగాటి ఆయన చూపులే అలా అనిపించేలా వుంటాయి).

ఇంక పిన్నిని వాళ్ళ పుట్టింటికి ఏ మూడేళ్ళకో పంపడం [illegible] అవుతుంది. ఆయన ఎలాగో తప్పదని ఎప్పుడో ఆయన అన్నగారి [illegible] ఆవిడకి ఆయన చెప్పిన రైలుకి ఆవిడ రాక [illegible] రోజులాగి అలస్యం చేసినా, ఆవిడని [illegible] నా ఇంట నా నే కొట్టినంత హడావిడి చేస్తారు.

"భార్యా, పిల్లలు పుట్టింట్లో ఎంతకాలం వుంటే అంతకాలం ఎంతో సంసార బాధ బందీ వుంటారు. పోయినా [illegible] తిరగొద్దని కొందరు మగవారు కొంటారు. మరి కొందరు మగవారు ఏకారణం అయినా భార్య తన తలితండ్రులను చూడటానికి పుట్టింటికి వెళితే, మూడు రోజులకన్నా వుంచనివ్వరు. ఆమె మూడోరోజు ఎక్కువ అక్కడవుంటే ఇంక నానారభస చేస్తారు. (తన తల్లి తండ్రులమీద తమకెంత మమత వుంటుందో, భార్యకు కూడా వాళ్ళ వాళ్ళమీద అలాంటి అనురాగం వుంటుందని ఎందుకనుకోరో!) ఇంక పిన్ని వాళ్ళక్కచెల్లెళ్ళ అన్నదమ్ముల ఇళ్ళల్లో పెళ్ళిళ్ళు అయితే తప్ప సరిగా ముహూర్తం వేళకి తన కూడా తీసికెళ్ళి పెళ్ళి హడావుడియినా ముగిసేసుంటా [illegible] బాబయ్య. ఆ పెళ్ళి రెండు రోజులుండినా ఆయన పిన్నిని ఓ పని వాగా తిరగనియ్యరు, వాళ్ళ వాళ్ళతో హాయిగా మసలనియ్యరు. తనకా సమయానికి ఇది జరగలేదని, ఆ భోజనం కుదరలేదని, పిన్ని మీద హాం! హూం! చేస్తూనే వుంటారు. ఇలాంటి వారిని చూసేకాబోలు "మొగుడితో పుట్టింటికి, పిల్లలతో పెళ్ళికి" వెళ్ళకూడదన్న సామెత వచ్చింది.

ఈనాటి ఆధునిక గృహిణులు కలలలో పిక్నిక్‌లకి, వివిధ సుందర ప్రదేశాలకి విహార యాత్రలకి (కొంతమంది అయినా) వెళ్ళగల్గుతున్నారు. ఇలాటి వివిధ ప్రదేశాలు చూసి నందువల్ల మనకి అనేక విషయాలు తెలియడమే కాకుండా మనస్సుకి కూడా కొత్త ఉత్సాహం కలుగుతుంది. [illegible] ఆనందం కలుగుతుంది. మరలా మనదైనందిన గృహ వ్యవహారాలు ఎంతో ఆనందంగా సాగుతాం.

కొంతమంది మగవారు పిక్నిక్కులకు విహార యాత్రలకి పంపకపోతే మానెగాని కనీసం మహిళామండలి సభలకి కూడా పంపరు భార్యల్ని. అవిలేకపోతే మానెగాని, దగ్గర బంధువుల యింట్లో శుభకార్యాలకి పంపరుకూడా. ఏదో సాకు చెప్తారు. "ఇలా వదిలేసి వెళ్తే ఎలా సాగుతుందనో, పెళ్ళిళ్ళలో తిండి పడకపోతే పిల్లలకి నా ఆరోగ్యం పాడవుతుందనో, లేపోతే రైలుఖర్చులు దండగనో". ఏమైనా ఆడవాళ్లు కాస్త సరదాగా నలుగురు బంధువర్గాన్ని కలుసుకుని మరలా చిన్న పిల్లల పుత్సాహంతో తిరగడానికవకాశం కల్పించేవి ఈ పెళ్ళి పేరంటాలే.

ఏంగా ఓ కో స్త్రీ జీవితం చూస్తుంటే "ఆడదై పుట్టడం కన్నా అడవిలో మానై పుట్టడం మేల"న్న సామెత అక్షరాలా యదార్థం అనిపిస్తుంది. మా పిన్ని ఎలాగూ తరచు పుట్టింటికి రాదని వాళ్ళ అప్పచెల్లెళ్ళు [illegible] ఓ రోజు ఆ పిన్నిని చూసి వెళ్తారు. చాల రోజులకు తోబుట్టువులు కల్సినందుకు ఎన్ని సంగతులు మాటాడుకున్నా తరగవు కదా!

పిన్ని, వాళ్ళ చెల్లెళ్ళు ఎక్కువ సేపు మాట్లాడుకున్నా సహించలేరు బాబయ్య. ఆ [illegible] ఆ కబుర్లకి ఆ పిచ్చివాగుడుకి అంతూ పొంతూ లేదా అని కేకలేస్తారు. ఆ [illegible] ఏం వంట చావులేదని [illegible] తనకి ఏమని అమరలేదో సాధిస్తూ వుంటారు. పిన్నిని పని అంతా [illegible] రాత్రి అయినా ఆ అప్పచెల్లెళ్ళ సరదాగా మాట్లాడుకుంటే "పడుకో అమ్మా! ఇంకా తొమ్మిదయింది గంట" అంటూ మరవళ్ళీ హెచ్చరిస్తారు. పోనీ వాళ్ళ మాటలవల్ల బాబయ్యకి నిద్రా భంగం కలుగుతోందా అంటే ఆయన పడక గదికి [illegible] పిన్ని పిల్లల పడకగదికి దూరం ఉంటాయి. తన భార్య తనతోతప్ప మరెవ్వరితోనూ ప్రేమగా మాట్లాడటం సహించలేని మనస్తత్వం ఇలాంటి వారిలో వుండటమే దానికికారణం.

ఓసారు పిన్నికి కావల్సిన చాలా దగ్గర బంధువులు వచ్చింది. ఆమె ఆనాటి [illegible] చేసి [illegible] ప్రయాణం అయింది. నయమానికి పిన్నివద్ద ఆవిడ కివ్వడానికి, రవికలగుడ్డ లేదు. ఆవిడ చేతికి ఎప్పుడు [illegible] ఇవ్వరు బాబయ్య. అందుకని ఆవిడ వాళ్ళ పుట్టింటివారో మరెవరైనానో, [illegible] ఇచ్చిన రవికలగుడ్డలు [illegible] ఇంటి కెవరైనా [illegible] వచ్చినప్పుడు [illegible]. ఆ [illegible] కుంకం తోపాటు ఓ మంచి రవికల గుడ్డ అయినా చేతిలో పెడదామనుకుని ఎలాగని పిన్ని బట్టల కొట్టుకి వెళ్ళింది. ఓ మూల బాబయ్యతో చెప్పకుండా అప్పు తెచ్చానని భయము [illegible]. ఆమె పుట్టింటివారు [illegible] కుంకం కింద ఇచ్చిన [illegible] ఇంకా [illegible] రోజులలో [illegible] వాళ్ళిన్నయ్య [illegible] బాబయ్యకి తెలియకుండా [illegible] బంధువులకి కిచ్చి [illegible].

పిన్ని తెచ్చిన బట్టల కొట్టుకి బాబయ్య ఆ న్నాడు వెళ్ళాడు. తనకి కావల్సిన గుడ్డలు కొనుక్కొన్నాడు. అవి అతనికి [illegible] ఖాతాలో రాసి [illegible]. పిన్ని అప్పు పెట్టిన [illegible] కొట్టువాడు చూపించాడు బాబాయికి. ఇంక ఇంటికొచ్చిన నాటి నుంచి పిన్ని మీద విరుచుకుపడే [illegible] "దానికారాయ్య! ఇక్కడ దానిపెట్టా [illegible] రూపాయలు అప్పు పెట్టి రవికలగుడ్డ తేవడానికి నీవుచేసిన అప్పులన్నీ తీరుస్తా, [illegible] నా సంపాదన గుల్లయిపోతా అని". పిన్ని శాంతంగా సమాధానం చెప్పింది "నాకని నేనేం కొనలేదు. నా దగ్గర బంధువు ఆవిడ అనేకసార్లు నాకు చీర సారె పెట్టింది. నాకెలాగో ఆమెకి చీర పెట్టే తాహతు లేదు. కనక ఓ మంచి రవికల గుడ్డ అయినా ఇవ్వవలసివచ్చింది. అంతగా [illegible] ఇష్టం లేకపోతే, నా వంట ఖర్చుల్లోంచి తీసుకోండి అని." పిన్ని మాటలు ఆయనకి సమాధానం కలిగించలేదు. "ఎంత సేపూ నాతో చెప్పకుండా బజారు కొట్లకెందుకు వెళ్ళావు? అక్కడ అప్పు ఎందుకు చేశావు? నీకంత స్వాతంత్ర్యమా? ఏ రెండు [illegible] గుడ్డో కొనక [illegible] రూపాయల జాకెట్టు గుడ్డ కొంటావా? "ఇకనుంచి మనపిల్లలు అడిగితే అప్పు ఇవ్వదని కొట్టువాడితో చెప్పే"నని అంటు [illegible] ఆమె గుండె బ్రద్దలైంది. మాటిగా వినిపాలు, బాబయ్య ఎంత తిట్టినా కొట్టినా, కన్నీరు పెట్టుకోని పిన్ని ఈ చివర మాటలకి గుండె నొప్పి [illegible] వలవలా ఏడ్చింది.

"నేనేమైన వంటలా ఎలా కొట్టుకెళ్ళి అప్పు పెట్టా? తనతో చెప్పకుండా ఇదే కద అను. పదిహేను రూపాయల రవికల గుడ్డకోసం కొట్టు వాడిదగ్గర నా పరువంతా తీసెయ్యాలా. నా డబ్బుతో వెళ్లి [illegible] ధీమాతో అవసరమైతే అప్పు గాక నేను అరువు తీసుకొన్నాను.

పోనీ తనం [illegible] రకరకాలైన చీరలు జాకెట్టు గుడ్డలు భార్యల కెంతమంది [illegible] తేవటం లేదు. అలాంటిది ఏనాటికీ ఓ [illegible] చీర కొని నామొహాన్న పారేస్తారు. పిల్లలకి అలాటివి [illegible] కొంటారు. ఆయన స్నేహితులకి బంధువులకి పెళ్ళిళ్ళకు ఖరీదయిన బట్టలు కొంటారు. నేను [illegible] "కొట్టువాడితో [illegible] అనుమానం చెప్తారు". ఇంత అవమానం చేసినకన్నా, నన్ను ఒక్కసారి చంపేసినా బాధపడను. పాతికేళ్ళ కాపురం చేశాను. ఐదుగురు పిల్లలతల్లిని. అయినా భర్తచేత ఇలా నీచంగా మాట్లాడబడ్డాను. ఎన్నడూ ఓ పదిపైసలు పువ్వులకైనా ఓ కాఫీ ప్యాకెట్టుకైనా అడిగి ఎరుగను. మావాళ్ళిచ్చిన ఆ పది రూపాయలతోనే నా అప్పులు [illegible]. "అందుకే ఎంత [illegible] డబ్బు స్వాతంత్ర్యం [illegible] ఆడపిల్లలకి [illegible]. అందుకే ఏదో [illegible] కుంకం [illegible] ఎందుకు [illegible].

[illegible] ఆ భర్త వారికి అడ్డుతగిలేవాడు. ఇవన్నీ చూస్తుంటే శ్రీమతి రంగనాయకమ్మ గారి వ్రాసిన "పేక మేడలు" నవల యొక్క యదార్థం అనిపిస్తుంది. మన శాస్త్రాలలో భర్త ఆదాయాన్ని బట్టే భార్య కూడా తగినట్టు (తన ఖర్చు) చేసుకోవచ్చని వుంది. అలా భర్త కాని ఉద్యోగమైనా తిండికి, గుడ్డకి, సంగతులకి కూడా [illegible] అతని ఆదాయాన్ని బట్టి ఆమె కొట్టమేద అప్పు తెచ్చు కొనవచ్చు. కాని వీటన్నింటో వున్న ప్రకారం ఏ స్త్రీ అవలంబించే [illegible] కొంటుంది! (భర్త ఎదురు తిరిగిన భార్యని తరిమేస్తాడు.)

ఇంక ఇంటిలోని ఈ నియంతలు పిల్లల పాలిటి కూడా చాలా దారుణంగా ప్రవర్తిస్తారు. మా నాగాయి పెద్దకొడుకు బి. ఏ. చదువుతున్నా కూడా తండ్రి వీధి గుమ్మంలో కాలు పెడుతూనే దొడ్డిగుమ్మాన ఇంట్లోకి వస్తాడు. ఇంక చిన్న పిల్లలను కూడా ఆయన దారుణంగా హింసిస్తారు. "వెధవా వస్తువు ఆ గదిలో పెట్టాను తేవే" అంటారు. ఆ వస్తువు ఎంత వెతికినా అక్కడ వుండదు. "ఎంత సేపు? ఆ వస్తువు తేడానికి" అని ఒక్క వాయికేక పెట్టటంతో, వాడు హడలిపోయి [illegible] ఆయన చెప్పిన వస్తువు అక్కడ లేదని చెప్పారా? అది నిజమా? అబద్ధమా? అని చూడరు. ఒక్క పది చెంపదెబ్బలు [illegible] వాళ్ళని [illegible] పారేసి ఎలక [illegible] వాళ్ళకి ఆ పూట భోజనం పెట్టక గదిలో పెట్టి తాళం వేస్తారు.

ఇంటి యజమాని [illegible] ఎంత గడగడలాడించగలిగితే అంత గొప్ప అని, ఆ ఇల్లు అంత క్రమపద్ధతిలో వుందని ఇలాంటి వారి పుద్దేశం. పోనీ పిల్లలని కొట్టినా తిట్టినా వాళ్ళ [illegible] ఏమైనా తీసుకొస్తారా అంటే అదీలేదు. పసిపిల్లల [illegible] కోసం అనా ఇవ్వరు. భయం భయంగా అడిగితే "పాపా" తెల్లారి లేచిం దగ్గరనుంచి డబ్బులు తగలెయ్యటం తప్పితే పనిలేదంటారు. తండ్రి మాటకి చిన్నబోయి ఆ పసిపిల్లల ముఖం చూస్తే శ్రీశ్రీ [illegible] లోకంలోని దారిద్ర్యం, ఐశ్వర్యం అంతా ఆ [illegible] పిల్లలో కనిపించాయంటారు. ఒక అణా బిళ్ళ [illegible] పాప ముఖంలో ఈ ప్రపంచంలోని ఐశ్వర్యం అంతా [illegible] ఆనందం కనపడుతుంది. అది [illegible] చేతిలో కానిలేని పాప ముఖంలో ఆయనకి ఈ ప్రపంచంలోని దారిద్ర్యం దైన్యం అంతా కనిపించాయి"ట.

ఇంక మా బాబాయి దృష్టిలో సినిమాలు చూడటం, [illegible] చదవడం, రేడియో వినడం, షికార్లకి వెళ్ళడం అనేవి పనికిమాలిన పనులు. ఆ ఇంటిలోని [illegible] సినిమా చూసినపుడనో [illegible] ఆ దొంగతనం [illegible] బయటపడితే శిక్షలు అనుభవించి తీరాలి [illegible].

రోజూ [illegible] చూడలేని [illegible] రెండు సినిమాలయినా [illegible]. ఆ సినిమా చూడడం [illegible] సంతోషాన్ని కల్గిస్తుంది గనక ఇలాంటి సినిమాలు చూడడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు. [illegible] ఆ మాత్రం స్వేచ్ఛ కూడా మధ్య తరగతి [illegible] స్త్రీకి వుండదు. కొంత మంది ఆడవాళ్ళకి సినిమాలంటే ఎంత ప్రాణం, వాళ్ళ జీవితంలో దానికి ప్రత్యేక స్థానం [illegible]. మా పిన్నిలాంటి [illegible] వున్న వాళ్ళు కూడా "[illegible]" అని [illegible]. [illegible] కొంతమంది కోడలిని [illegible] అందుకని ఏ [illegible] వెళ్ళి [illegible] ఇంటికి వచ్చే [illegible]. [illegible] సినిమా [illegible] ఇంటి కొచ్చేసరికి [illegible] ఆ భర్తగారు [illegible] తలుపు తీయరు. [illegible] ఇంటి ఆ [illegible] సినిమాలకి [illegible] ఎవరూ [illegible] కాని మన ఆడవాళ్ళలో [illegible] కొంతమంది [illegible] వినోద విజ్ఞానాలకి అడ్డు పెట్టడం సబబే? మనిషికి శరీరానికి తిండి ఎంత అవసరమో మనస్సుకి వినోద విజ్ఞానాలంత అవసరం. అందుకే నాటకాలు సినిమాలు పాటకచ్చేరీలు, హరికథలు ఇలాంటివి వినోద [illegible] ఉపయోగపడుతున్నాయి.

కొంతమంది ఇంటిలోని నియంతలు, ఇంట్లో వండే కూరల దగ్గరనుంచి వాళ్ళ కట్టుకొనే చీరల దగ్గరనుంచి తమ అభిప్రాయమే పాటించాలి. అంటే వారి కిష్టంలేని కూరగాయలు కొనే కొనరు. తాము ఏ కాఫీ హోటల్లోనో టిఫిన్ తిని వస్తారు. ఇంటిలోని వాళ్ళు ఏ టిఫిను చెయ్యనివ్వరు. ఇంటిలో వారిని [illegible] అందుకే కొంతమంది స్త్రీలు రహస్యంగా ఇంటిలో పప్పు, బియ్యం అమ్మి, తమకి కావలసినవి కొనుక్కుంటారు. అలాగే చిన్నపిల్లలకీ వాళ్ళకిష్టమైనవి [illegible] ఏం కొనుక్కుందామన్నా, కాస్త ఎదిగిన పిల్లలకి చేతి ఖర్చుకి చిన్న మొత్తం (డబ్బు) అయినా ఇవ్వకుండా [illegible] ఎవరికి తెలియకుండా మన ఇంట్లో కొంత దొంగతనం [illegible] తీస్తారు.

ఏది ఏమైనా మన అమ్మమ్మల, మన అమ్మల తరంలో కన్నా ఈ నాటి ఇంటిలోని నియంతల సంఖ్య తగ్గింది. అందుకు కారణం ప్రపంచంలో వచ్చిన "సోషలిస్టు" భావాల ప్రభావమే. ఓనాడు దేశాన్ని పాలించే రాజు దగ్గరనుంచి అతని దగ్గరున్న పెద్ద అధికారులనుంచి గుమాస్తా వరకు అధికారం అంతా నియంతలుగా వ్యవహరించేవారు. [illegible] ప్రజాస్వామ్య [illegible] ప్రభావమే [illegible] పిల్లల్ని [illegible] యజమాని క్రమశిక్షణ పేరుతో [illegible]. ఈ నాడు చాలామంది పిల్లలని ప్రేమానురాగాలతో చూస్తున్నారు. వారి మనస్తత్వాన్ని కనుగుణంగా [illegible] పిల్లలు అభివృద్ధిలోకి రావడానికి [illegible]. పరిశీలిస్తే పిల్లలకి "మాంటిసోరి విద్యావిధానం" అందుకే వచ్చింది. [illegible] ఇంట్లో తనను నియంతలుగా వ్యవహరించేవారి [illegible] ఎలా వుంటుందో ఓ సామాన్య [illegible] చూపిస్తాను.

ఓ గృహస్థు వుంటాడు. అతను పెద్ద ఉద్యోగస్థుడే. అయితే ఏమైనా ఆయన ఇంట్లో పెళ్ళాం, పిల్లలూ [illegible] వుంటారు. [illegible] పిల్లలని [illegible] ఆయన సంపాదన [illegible] ఇంటితో సంబంధం లేకుండా వుంటాడు. అప్పుడు ఆ [illegible] తనకి ఎంత [illegible] తెలిసివచ్చింది. [illegible] ప్రపంచం [illegible] తన ప్రపంచం [illegible] ఆనాడు ఆయనకి తెలిసివచ్చింది. తను వాళ్ళతో సరదాగా కబుర్లు చెపుతూ గడపాలని ఆయన [illegible] అనిపిస్తుంది. వాళ్ళంతా [illegible] దగ్గరకి వెళ్ళి మాట్లాడటం. తన భార్య [illegible] చిలక పలుకులు పలుకుతుంటాయి. ఆమె కళ్ళు ఆనందంతో మెరుస్తుంటాయి. కొడుకు కోడలు [illegible] వుంటారు. అప్పటికి ఆయనకి ఇంట్లోని ఆనందం ఎంత అమూల్యమయినదో, తనదాన్ని ఎంతకోల్పోయాడో అర్థమవుతుంది. తను వాళ్ళతో సరదాగా గడుపుదామని లోనికివెళ్తాడు. అయితే ఆయన రాకతో అప్పటిదాకా కేరింతలు కొడుతున్న మనుషులు నిశ్శబ్దమై మూగ [illegible]. కొడుకు కోడలు పక్కకి తప్పుకుంటారు. భార్య భయంభయంగా చూస్తుంది. అప్పుడు ఆయన పశ్చాత్తాపం చెందుతాడు కాని ఏం లాభం. ఆయన కోల్పోయిన స్థానం తిరిగి [illegible] గనకనా!

ఇలాంటివారి అవసానదశలోకూడా వారి దగ్గరకివెళ్ళాలన్నా [illegible] "ఏమంటే ఏం కేకలేస్తారో అని" వారి భార్యాబిడ్డలు భయపడతారు.

ఇలా కుటుంబ నియంతలుగా వ్యవహరించేవార్ని, వారి బలం, ఇంట్లోవారి అధికారం వున్నన్నాళ్ళ కుటుంబ సభ్యులు లోన తిట్టుకుంటూ భరిస్తుంటారు. వారి ధన సంపాదన, శక్తిసామర్థ్యం పోగానే వారి కడుపున పుట్టిన పిల్లలే వారికి ఇవ్వవలసిన ప్రేమానురాగాలివ్వరు. అలాగే వారికి [illegible] ఇంటిలో తగిన స్థానమూ లభించదు. ఇంక భార్య మనసులో ప్రేమ వున్నా లేకపోయినా [illegible] కాబట్టి అతనికి [illegible] చేస్తుంది. అతని తప్పులన్నీ ఏదో విధంగా క్షమిస్తుంది.

శ్రీ కేశవ్ చంద్ర సేన్ "హిందూ పాతివ్రత్యం" అన్న చిన్న కథలో ఇలా అంటాడు. ఇంగ్లండు న్యాయానికి ప్రసిద్ధి, ఫ్రాన్సు విలాస వస్తువులకు ప్రసిద్ధి, జర్మనీ విజ్ఞానానికి ప్రసిద్ధి, హిందూ దేశం పాతివ్రత్యానికి ప్రసిద్ధి. అని అయితే పాతివ్రత్యం అంటే అర్థం [illegible] భర్త చేతిలో [illegible] అని [illegible] ఇదేం కాదు. ధర్మ [illegible] "షట్కర్మాల" [illegible]. అలాగే [illegible] ధర్మాలు [illegible]. అంతేకాని [illegible] "[illegible]" ఎన్నటికీ [illegible] కాదు. [illegible] ఇంటికి [illegible] ప్రేమానురాగాలు [illegible].

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh for: Executive Officers: Subordinate Officers Parts I, II, P. W. D., Headmasters; Deputy Inspectors' Test & Zilla Parishad Account Test. Postal Tution offered. Prospectus Free. Apply to:

Account Test Institute,
Egmore, Madras-8.

కావలెను

వంది ఉద్యోగావకాశములున్న టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు వగైరాలు ఉద్యోగములకు ట్రెయినింగు ఇవ్వబడును. వివరములకు విద్యార్హతలు తెల్పుతూ 50 పైసలు పంపుడు.

ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ
(Registered & Recognised)
స్టేషియంరోడ్డు, రాజమండ్రి—2



ఉత్తమ చికిత్స

ఏ కారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో వివరములను వ్రాసి తెలుపండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు
N.D.P.N.F.U. (Ceylon) R.A.M.P.
సెక్సు స్పెషలిస్టు,
మ్యూజియం రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ - 2

LENIN'S WORK
OF CURRENT INTEREST

On culture and Cultural Revolution

Contents

The Heritage we Renounce: Notes of a Publicist: The Three Sources and Three Coponent Parts of Marxism: Critical Remarks on the National Question: The National Pride of Great Russions: On Proletarian Culture; on the significance of Militant Materialism: Pages from a Diary, on Co-Operation: Better Power but Better and others.

PP 297 Rs. 1-50

Postage Extra

SUBSCRIBE WITH

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre 11 Vijayawada - 2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, Hyderabad.

ADMARK



స్థాపితము 1911
మంకీ బ్రాండ్
పళ్ళ పొడుం అంటే బ్లాక్ టూత్ పౌడర్
నాగీ అండ్ కో (ప్రయివేటు) లిమిటెడ్
బొంబాయి 4 ఎ.ఎస్.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు
నాగీ సేల్సు కార్పొరేషను
177, జగన్నాథ్ శంకర్ సేఠ్ రోడ్, బొంబాయి - 4

తల్లి - బిడ్డ

— వై. బాలయ్య

తెలుగు పడుచు

—శ్రీ "వరాహగిరి"

(గత సంచిక తరువాయి)

మూడో రంగం

(రంగాలంకరణ ఒకటో రంగంవలెనే.)

కోట: అంత విరాగానికేనే మీరా బుల్లెమ్మా!

పద్మ: విరాగం అంటావ్, కాని నా బాధ నీకేం తెలుస్తుంది.

కోట: నిజమే ననుకో.

పద్మ: ఎన్నాళ్ళనుంచి ఇలా ఆ పడుపు కొట్టుకున్నావ్. ఇది నీకు మంచిదా!

కోట: [illegible]

పద్మ: ఆదో కొత్త [illegible]

కోట: నీ మొహానికి [illegible] ఆ మాటంటు నీవేమి దానిరికం పెట్టటం లేదు; చెప్పు బుల్లెమ్మా! [illegible]

పద్మ: పోనీ నా తప్పే [illegible] నేను పోతాను!

కోట: అదేటి బుల్లెమ్మా! ఎక్కడికి పోతా వండో! అలాంటి తలంపెట్టుకోకు. నీకు సమంగాదు. కాపురాని బుల్లెమ్మా నిన్నో మాటడిగేనా?

పద్మ: ఏమిటి.

కోట: అడగమంటే అడుగుతాను.

పద్మ: అడుగు.

కోట: నీకి కాంతయ్యగుంటా [illegible] ఉద్దరించుకోనమేనా?

పద్మ: అవును.

కోట: ముఖపూర్వా [illegible] చెప్పమంటావా!

పద్మ: ఏమిటది.

కోట: చెప్పనా!

పద్మ: ఊఁ!

కోట: కోపం తెచ్చుకుంటావేమో.

పద్మ: అదేదో చెప్పకపోతే ఎలా!

కోట: నీకు సక్కనోడుండి వయసుంది. కన్నె [illegible] సరదాగా [illegible] ఎప్పుడు [illegible] కాళ్ళమీద పడతారు.

పద్మ: (చిత్రంగా చూసి) ఏమిటి?

కోట: అందం సందం ఏని మోగించుకో బుల్లెమా!

పద్మ: ఏం చెయ్యమంటావ్!

కోట: సక్కగా వెన్నెల ముద్దలాముంటావ్ [illegible] అలోచించు.

పద్మ: (జాలిగా) అన్నమ్మా!

కోట: ఏం బుల్లెమ్మా. ఏ మంటావ్ చెప్పు, బుల్లెమ్మా. ఈ రోజుల్లో కావలసింది డబ్బు. డబ్బుండాలేగాని ఆ డబ్బు ఎలా సంపాదించారని ఎవరూ అడగరు. [illegible]

పద్మ: (అలాగే కోటమ్మకేసి చూస్తూ వుంటుంది.)

కోట: డబ్బు సంపాదించి మీ వాళ్ళకి పంపించు. మీ అన్నయ్య పెద్ద సంసారం [illegible] మీ అమ్మ నాన్న [illegible] తింటారు.

పద్మ: ......

కోట: [illegible] ఈ రోజుల్లో గుణం చూసిదెవరు? [illegible] విసుక్కుంటావ్ బుల్లెమ్మా!

పద్మ: కోటమ్మా!

కోట: ఏంటి బుల్లెమ్మా!

పద్మ: నువ్వు నా వంటి వాళ్ళకి నూరిపోసే మార్గమిదేనా?

కోట: ఏంటి బుల్లెమ్మా!

పద్మ: నువ్వు మనిషివేనా? నీకు న్యాయం లేదూ?

కోట: మంచికి చెప్తే అలా మండిపడతా వేంటి బుల్లెమ్మా!

పద్మ: [illegible] నా బదులు గురించి ఆలోచించావా?

కోట: ఆలోచించేగంటా చెబుతూ వుంటే బుల్లెమ్మా!

పద్మ: పవిత్రమైన స్త్రీత్వాన్ని పాడు డబ్బుకోసం నాశనం చేసుకోమంటావా! [illegible] కళంకాన్ని స్త్రీ సహించలేదు. [illegible] నీ నీచ స్వభావం తెలిసింది.

కోట: బుల్లెమ్మా! నువ్వేదో పూర్వ కాలంలో వున్నావ్. నే చెప్పినట్టు విని ఎంతమంది బాగుపడుతున్నారో!

పద్మ: అలాంటి జీవితంలో సుఖం కూడానా? నన్ను నమ్మింది నీ పనికి చెప్పి వంచన చేస్తావా! ఎంత క్రూర బుద్ధి, నీకు పుట్టగతులుండవు.

కోట: పుట్టగతుల మాట దేవుడెరుగు. ప్రస్తుతం హాయి గడవాలిగా!

పద్మ: నన్ను నాశనం చేయాలనే తలంపు నీ కేలా కలిగింది? [illegible] మనసులో వుంచుకొని నంగనాచిలా నటించావా. ఏం బ్రతుకిది కోటమ్మా. బ్రతకాలంటే ఇక మార్గమే లేదా!

కోట: ఏంటి బుల్లెమ్మా. [illegible] కాన్ నీ సంగతి నాకు తెల్సింది.

పద్మ: ఏం తెలుసు

కోట: అవెవరో కుర్రాడు రోజూ నీకోసం నేను లేనపుడు వస్తున్నాడూ. నాకు తెల్సుకోన్నావా. నీకే ఇష్టమూ లేకపోతే ఆ సుందరంగారు మనసు [illegible] ఒప్పుకుంటావా! నువ్వాడే నాటకం నాకు తెల్సు [illegible]

పద్మ: (ఆవేశంగా) కోటమ్మా! నువ్వు [illegible] అనుభవిస్తావ్! (బాధగా [illegible] వెళుతుంది)

కోట: నామాట ఇవాళ కాకపోతే రేపైనా వినే. అనుభవించావ్? అమ్మో! ఏమి ఇరగబాటు! ఇంకా అవలేదు అమ్మాయి గారికి.

సీతం: (తలుపు లోంచి వస్తాడు) కోటమ్మా!

కోట: [illegible] బుల్లోడా మనవేం తాగలేదు.

సీతం: ఏమయ్యింది అమ్మా.

కోట: [illegible]

సీతం: అలా ఎందుకంటుంది.

కోట: అది అర్థంకావటంలేదు బుల్లోడా!

సీతం: అదేం చెప్పుకో. సరదాగా వుంది. [illegible] మాకెంత ఇష్టమో తెలుసా! (గడ్డం [illegible]) ఏదీ ఇలారాను; [illegible]

కోట: (నిట్టూర్చుతూ) ఏంటి బుల్లోడా ఈ అల్లరి.

సీతం: ఆ! అదీ, ఇపుడు నీ మొహం ఎంత చెబుతున్నాదో!

కోట: అమ్మా!

సీతం: కోటమ్మా! నా సంగతేంచేశావ్. ఎన్నాళ్ళింకా.

కోట: అదా! రైటయినట్టే... ఎల్లుండి

సీతం: ఎల్లుండి.

కోట: రెండాట సినిమా [illegible]

సీతం: నిజమే ... కోటమ్మా...నువ్వు నిజంగా (కిలకిలా నవ్వుతాడు)

కోట: ఉండు బుల్లోడా! [illegible]

సీతం: వస్తా!

కోట: మెల్లగా బుల్లోడా!

సీతం: (ఎదురులోకి వెళతాడు)

కోట: అమ్మా! ఆ అమ్మాయి ఒప్పుకోటం లేదంటే ఇచ్చిన డబ్బు తెమ్మని పంపుతాడు. ఈ బుల్లోడా ఇలాగుంది. [illegible]

సింగా: (తలుపులోంచి వస్తాడు) కోటమ్మా

కోట: వచ్చావా అన్నాయా.

సింగా: రాకుండా వుండగలవా!

కోట: అదే నిజమే అన్నాయా!

సింగా: రైటేనా!

కోట: రైటే

సింగా: అబ్బా! మామిడి పండులాంటి [illegible] మాట చెప్పావ్.

కోట: ఏం అన్నాయా! మన చేతిలో [illegible] తప్పించుకోవలెనే.

సింగా: నీ సంగతి నాకు తెలియదూ! మరెవ్వరు.

కోట: రెండు రోజులాగు! బుల్లెమ్మ కొత్త కదా భయపడుతోంది.

సింగా: ఏమో మా ప్రాణాలు తీస్తావ్.

కోట: అమ్మో [illegible]

సింగా: కోటమ్మా! ఇంతకాలమా!

కోట: ఎంత కాలమైనా ఓపిక పట్టాలి. [illegible]

సింగా: ఏమో [illegible] నిప్పులు పోసినట్టు వుంటున్నది.

కోట: ఆ విరహ తాపం. [illegible]

సింగా: కోటమ్మా! పిల్లంటే పసిడి [illegible] కనుకో! ఎంతఅందం, అంతఅందమైనపిల్లను నేనెక్కడా చూడలేదు. అందమంటే అందమేనమ్మా! ఆ కళ్ళల్లోని కళ చెక్కిళ్ళ తళతళ ఆ నవ్వుల్లోని కిల కిల... అబ్బ కోటమ్మా!

కోట: అదేకదా అన్నాయా! అందం లేని ఆడదాన్ని ఎవరు చూస్తారు.

సింగా: అవును మరి.

కోట: ఆమెను ఒప్పించేసరికి తల ప్రాణం తోక్కొచ్చింది. [illegible] దారికొచ్చా!

సింగా: నీ సంగతి నాకు తెలియదూ [illegible]

కోట: మెల్లిగా అన్నాయా!

సింగా: [illegible] ఆ పిల్లను ఒక్కసారి కళ్ళతో చూసి వెళతాను.

కో: చూడాగానిలే!

సింగా: చూస్తే కాని మనసు కుదుట పడదు.

కోట: నువ్వెళ్ళన్నాయా! నే కబురెడ్తాగా!

సింగా: నీ కబురుకోసం కనిపెట్టుకొని వుంటానా!

కోట: [illegible] అన్నాయా!

సింగా: వస్తానుమరి.

కోట: మరిదా!

సింగా: (కోటమ్మ [illegible] చిటికేసి) వస్తా (ఎదురులోకి వెళతాడు).

కోట: అమ్మ! ఇంకా [illegible] మాయదారి [illegible]. ఈ బుల్లెమ్మా [illegible]. అయినా ఈబుల్లి [illegible] పూర్వకాలం మాటలు. ఈరోజుల్లో [illegible] డబ్బుకావాలి. డబ్బున్నవాడే దేవుడు. ధనమూల మిదం జగత్. అన్నారు. [illegible] (ఎదురులోకి వెళతాడు)

మగ: (తలుపులోంచి వస్తాడు) పద్మా.

పద్మ: ఎవరూ! (సుద్దలోంచి వస్తుంది)

మగ: నేను (ఆమెకేసి తీపిగా చూస్తాడు)

పద్మ: (ఎర్రగా చూస్తుంది)

మగ: ఏమిటి పద్మా! అలా చూస్తావ్. నన్ను మరచిపోయావా!

పద్మ: (అలాగే చూస్తుంది)

మగ: పద్మా! [illegible]

పద్మ: మీరా!

మగ: (ఆనందంగా) నేనే! కోటమ్మ లేదా!

(సశేషం)

సీరియల్ నవల



శ్రీ మహీధర రామమోహనరావు

పూర్వ కథ

బెజవాడ స్టేషన్‌లో విచిత్ర పరిస్థితులలో ముఖపరిచయం మాత్రం కలిగిన ప్రభాకరరావు నుంచి వచ్చిన లేఖ చూడగానే రుక్మిణికి ఆశ్చర్యం కల్గింది ఆసక్తి కల్గించింది ఓ రోజున హఠాత్తుగా ప్రభాకరరావు హాస్టలు వద్ద ఇంటర్వ్యూ చేశాడు తర్వాత నగరంలో వున్న చెల్లెలికి రుక్మిణిని పరిచయం చేశాడు ప్రభాకరరావు పరిచయం రుక్మిణి మనస్సులో ఆలోచనలు రేకెత్తించింది.

13

రుక్మిణిని హాస్టలు ద్వారందాకా సాగనంపి రావడానికి ప్రభాకరరావు తోడు వేసుకున్నాడు.

రాత్రి పది కావస్తూంది. మనస్సులో ఎవరన్నా తోడు రావాలని వున్నా పైకి గంభీరంగా "అనవసరం" అని నిరాకరించబోయింది ఆమె.

"వెన్నెల రాత్రి దూరం కూడా కాదు" అంది.

కాని విజయ ఒప్పుకోలేదు. ప్రభాకరరావు ముందే సిద్ధంగా వున్నాడు... "మనం ఇద్దరం ఇంట్లో లేకపోతే బావగారు వచ్చి ఇబ్బంది పడతారు నువ్వుండు. నే దిగబెట్టి వస్తాను" అని ప్రభాకరం చెల్లెల్ని వారించేడు.

సాయంకాలమే వచ్చెయ్యగలననుకొన్న కుటుంబరావు పని తగిలి ఆ నిముషంవరకూ రాలేకపోయేడు. తొమ్మిదిగంటల వరకూ వుండి వంటమనిషి పనులు పూర్తిచేసుకొని ఇంటికి వెళ్ళిపోయింది. ఇప్పుడు ఇద్దరూ ఇలు వదిలితే తాళంపెట్టి బయలుదేరాలి.

విజయ అతని ముఖంలోకి చూసి తల వంకించింది.

"పోనీ, ఇక్కడెకదా నేదిగబెట్టి వస్తా. నువ్వు ఇల్లా కుర్చీ వేసుకొని విశ్రాంతి తీసుకో వగలల్లా కూర్చున్నట్లేలేదు," అంది.

ఆమె ఎగతాళిని ఎరగనట్లు ప్రభాకరరావు "సరే వెళ్ళిరాండి" అన్నాడు రుక్మిణి అంతకు పూర్వం తాను తోడు రానవసరం లేదని నిరాకరించిన విషయం మరచి విజయ తోడు రావడం వలన కలిగే ఇబ్బందిని వివరించింది.

'అదికాదు. దిగబెట్టడానికి మళ్ళీనేను తిరిగి నాకోసం అదిక. మళ్ళీనేను...తెల్లవారేవరకూ ఇద్దరం రోడ్డు మీదనే వుండి పోవాలి.'

తన ప్రతిపాదనలోని అసందర్భాన్ని గ్రహించినట్లు విజయ ఉపసంహరించుకొంది.

ప్రభాకరరావు రిక్షాలు పిలవబోయేడు. మరల రుక్మిణికి అర్థాంతరం తెలిసింది ... "ఈ కాస్త దూరానికి మళ్ళీ రిక్షా ఎందుకు. వెన్నెల చల్లగావుంది. నడిచిపోదాం. రాండి" - అంది.

వెన్నెలలో పదుదం పరవళ్ళు తొక్కుతూంది ఎదురుగా దూరాన ఏదో పోస్టు దీపాలు మిల మిలలాడుతున్నాయి. పక్కకు తిరిగేసరికి ఆ పోడే వచ్చి నిలబడ్డట్లు అక్కడ పిల్లల హాస్టలు కనిపించింది. ఇంకా వస్తు మూగలేదు. గదులలో దీపాలు వెలుగుతున్నాయి

గేటులోకి వచ్చేక రుక్మిణి నిలబడి, వెనుదిరిగింది

'మీ చెల్లెలుగారిని పరిచయం చేశారు, సంతోషం.' అంది. "ఆమాట అనవలసింది నేను. మీ కార్యక్రమం మార్చుకుని వచ్చేరు" అంటూ ప్రభాకరరావు వినతి తెలిపేడు. ఆ వినతికి రుక్మిణి ఉక్కిరిబిక్కిరి అయింది. దానిని కప్పుకునేందుకు నవ్వింది.

"తమాషా మనుష్యులండీ" అంది. ప్రభాకరరావు ఏదో అనబోయి దానిని అవసరం లేదని ఆగేడు. రుక్మిణి అడిగింది.

"ఇంకా వుంటారా," కాని దానికి అర్థం తాను వుండమంటున్నట్లుగా భావిస్తారేమో నన్నట్లు" చెల్లెలిగారింటికి రాకపోక వచ్చినట్లున్నారు. కొన్నాళ్ళుండి వెళ్ళండి" అని సలహా ఇచ్చింది.

సలహా పూర్తిగా వినకుండానే ప్రభాకరం... వుండమంటారా?" అన్నాడు. అతని స్వరంలో హాస్యం పాలుకన్న ఆకాంక్ష భాగమే ఎక్కువగా వినిపించి రుక్మిణి మరింత కంగారు పడింది.

"నేను వుండమంటే మాయింటికి పిలవాలి గాని. మీ చెల్లెలిగారింటికి నేను పిలవడమేమిటి?" అంది ఒక్కనిముషం క్రితం తాను చేసినది అదేనన్నమాట మరిచి. ప్రభాకరరావు నవ్వేడు.

"వుండేటట్లయితే మీరు హాస్టలుకి రావచ్చునా?" అన్నాడు.

"చాలసంతోషం, తప్పకుండా."

రుక్మిణి లోపలికి వెళ్ళేవరకూ అక్కడే నిలబడి ప్రభాకరరావు వెనక్కి తిరిగేడు.

రుక్మిణి సంతృప్తి అనుభవిస్తూ [illegible]

గదిలో అడుగు పెట్టడానికి ఏలాగో అనిపిస్తోంది వెన్నెలనేలమీద పట్టికాళ్ళతో అడుగు పెట్టడానికి కలిగే చికాకు. ఇదివరకు ఎన్నడూ తట్టి వుండని ఒంటరితనం ఆ మసకచీకటిలో నిశ్శబ్దంగ వున్న గదిలో ప్రత్యక్షమయింది. ఒకమనిషికి ఓ గది దొరకడం హాస్టలులో ఒక హోదాలాంటిది. ఆ సౌకర్యం లభించినప్పుడు కలిగిన ఉత్సాహం ఇప్పుడు కనిపించలేదు. ఉత్సాహం, సంతోషంతో ఉన్నేలం అప్పుడు ప్రపంచంలోంచి గూర్చంలోకి తోసి తలుపేస్తున్నట్లనిపిస్తోంది.

ఇప్పుడే పదయింది. నిద్రపట్టినట్లులేదు. మరో గంటసేపు కబుర్లుచెప్తూ కూర్చుంటే బాగుండు ననిపించింది. ఆ చెప్పేందుకు ప్రభాకరరావే వుండాలి. అమెరికను యూనివర్సిటీలు, చదువులు, విద్యార్థులు అనేకానేక విషయాలు తెలుసుకోవలసినవి కనిపిస్తున్నాయి. అతనున్నంతసేపూ ఏదో బాతాఖానీతోనే గడిచి పోయింది. సరే. అనుకుంది. మళ్ళీ కనిపిస్తే తెలుసుకోవాలి. కాని కనిపిస్తాడాయని సందేహం ఒక మూల బాధిస్తూంది. తన అనుమానం సరికాదనే వుత్సాహం రెండోవేపున మెత్తెక్కిస్తూనే వున్నా.

స్విచ్ వేయబోతూంటే మరలా ప్రభాకరరావు కనిపించే అవకాశం వుంటేనేమో ఆలోచనలోపడింది. ఇంకా తనను మళ్ళీ చూడవచ్చునా అన్నప్పుడు తాను ఏ విధంగా సూచించిందో గుర్తురాలేదు. 'సంతోషం. తప్పక' అన్నవి పదిమాటలు. వానిని పలికేటప్పుడు గొంతులో వినిపించే ఉత్సాహం. అతురతవచ్చేటట్లు చేస్తాయి పోతే పట్టి మర్యాద సూచకాలుగా వూహకుంటాడు. తానే విధంగా అంకో. ఆ ఆలోచనలో స్విచ్ వేసుకుండానే చెయ్యితీసేసుకొని పోయి మంచంమీద కూర్చుంది. అసలు ప్రభాకరరావు ఆ ప్రశ్న వెయ్యడమే మర్యాద కోసం అయివుంటే.

మొట్టమొదటినుంచీ ఆ రోజున జరిగిన ఘటనలన్నీ తలచుకొని నెమరు వేసుకో సాగింది. అతను సాయంకాలం అయిదు గంటల ప్రాంతాలలో వచ్చేడు. పదిగంటలకు వెళుతున్నాడు. ఈ అయిదు గంటలకాలంలో అతను తనతో పరిచయం కలిగించుకోడానికి పెంచుకోడానికి ప్రయత్నించేడు. మొదట అతడెవరో తనకు తెలియదు. కాని రావడం బాగానేవుంది. వచ్చాక అతను చూపుతున్న ఆసక్తి తనకూ ఉత్సాహపరచింది. మధ్యలో అతడెవరో అర్థం అయింది. వారం క్రితం మనిషిని ఎరక్కుండానే తన తల్లి దండ్రుల ప్రశ్నల నుంచి తప్పించుకొనేందుకు ఓమాట అంది." అడగవలసిన మనిషి వచ్చినన్నే అడిగితే ఏం చెప్తానోమరి," అంది ఆనాడు. తండ్రి ద్వారా తనకు వచ్చేదు వెతికిస్తున్న అప్రయోజకుడని ఆ రోజున కలిగిన ఈసడింపు తనకిప్పుడు లేదు.

అడగవలసిన మనిషి వచ్చేడు. తలుపు తట్టుతున్నాడు తానేం సమాధానం ఇస్తుందోకూడా తన మనస్సుకు స్పష్టమవుతూంది. ఈ విషయంలో తానే మంచి స్థానంలోవుంది.

అతడికి తానెవరో తెలుసుననుకొంది మొదట. ఏమీ తెలియదని ధృవపడింది. తెలియదు. ఒక్క ప్రశ్న అడగలేదు. సరాసరి ముందుకు అడుగు వేస్తున్నట్లు కనిపిస్తున్నాడు. ఏమిటని ఆలోచన?......కేవలం మనిషిని చూసి, చదువును చూసి ముందడుగు వేసే యువకులు లేరని తన అభిప్రాయం. వారం క్రితం ఇతనిని గురించే రాసినప్పుడు చెప్పేసంబంధం కులాంతరం అని తన తల్లిదండ్రులు చదివించేరు. వాళ్ళ ఓటికి వరకూ కట్నం ఇవ్వబోతున్నా ఆ కామేశ్వరరావుతోనే మాట ముందు చేసుకుంటున్నారు. కుటుంబసూత్రాలు, సంప్రదాయాలు అన్నీవున్న మొగవాని చూసి తండ్రి కోరిన పిల్లను వెతుకుతూండే ఈతను ఎక్కువ సాగం ఎరగని తన వేపు వచ్చేడు. తనలో ఏం చూసేడు? — అన్నమాటె మొట్టమొదట పెద్ద ప్రశ్న అయింది.

నిజానికా రోజున హోల్డాల్ ప్లాట్‌ఫారం మీద గిరాటువేసినందుకు తనమీద సదభిప్రాయం ఏర్పడే అవకాశం వుందనిపించడంలేదు. కాని ఆ ఈనాటి సాన్నిహిత్యానికి కారణం అవుతూంది. అతని మనస్తత్వం చిత్రంగా కనిపించింది. తనమీద ఏదో ప్రేమ పుట్టి [illegible]

సౌందర్యం అంటే తాను అరాకాడికాదు. అంతవరకే. కాని ...

ఇవ్వాళ్ళ ప్రేమ అంటే తన మనస్సులో వున్న అభిప్రాయాలు ఏమయ్యేయో. నాలుగు - అయిదు గంటల పరిచయంతో తాను అతనినుంచి వివాహ ప్రతిపాదనకు ఎదురు చూస్తూంది. అతనినుంచి ఉత్తరం వచ్చిన మొదటి రోజునుంచీ దాని ప్రతిపాదనను ఎదురుచూస్తూందనడం లేదు గదా యనిపించింది. ఆమాట అనుకోడానికి కష్టంగా అవమానం అనిపించింది. ఏ మగవాడైనాసరే. ముందుకు వస్తాడు అనుకోడం తప్ప దాని అర్థం మరేమిటి? కాని, తానిప్పుడు కనబరుస్తున్న భావం మాత్రం?

మగవాడైతే చాలుననే భావం తన మనస్సులో కలిగించుకోవడంకూడా చిన్నతనం. అసహ్యం అనిపించింది. కాని తన ఎదుట వున్న మగాడు ప్రభాకరరావు. అతనిలో మగాడు కావడంగాక తనను ఆకర్షించిన లక్షణాలు ఏమిటో నెమరు వేసుకొంది.

మంచి విగ్రహం. మంచి చదువు. మంచి మనస్సు. అన్నీ మంచివే అనుకుంటూంటే నవ్వువచ్చింది. ఈ మాటు అవలక్షణాలకోసం వెతికింది. మీసాలు...కొత్త హెయిర్‌స్టైల్ వదిలి కాలేజిలో ప్రవేశించినప్పుడు లెక్కల లెక్చరరు కోర మీసాలు చూసి తానెంతా కిసుక్కున నవ్వింది. ఆ పెద్దమనిషి ముద్దుల్ని పెళ్ళాం భరించగలదా యని పెద్ద సమస్యగా గుసగుసలాడేవాళ్ళు. చివరకు తానే పెద్దగా చూసినట్లు "ఆయన్ని పెళ్ళాం ముద్దుపెట్టుకోనివ్వదు." అంది కావాలే ఆయనకు పిల్లలు ఎలా కలిగేరో ధర్మ సందేహంగా మిగిలిపోయింది. ఇరుగుపొరుగుండ వాళ్ళెవరైనా ఆ పుణ్యం కట్టుకొంటున్నారేమోనని కొన్నాళ్ళు లెక్కలు కూడా సేకరించారు. ఆ రోజుల జ్ఞాపకంవచ్చి నవ్వు వచ్చింది. ఆమె ఎవరోగాని రంపులు కటినంపుకు పాపం అనుకుంది. ఏమిలేదు. ఆలోచిస్తూంటే మీసం బాగానే వుందనిపిస్తూంది. కనీసం ప్రభాకరరావుకు ముఖం ఓ హుందాతనం ఇచ్చిందనిపిస్తూంది. అతడు ముఖం మీద ముఖం పెడితే ఎలా వుంటుందో వూహించబోయింది. కాని లాభంలేక పోయింది. నవ్వు వచ్చింది. ఆ ఆలోచనకి.

అనాలోచితంగా కురదవంగా వ్యవహరిస్తున్నాడో లోపం మచ్చుకైనా కనిపించింది. ఆ పనులు ఇబ్బందుల్లో పెట్టుకున్నా నష్టంలేదు. వాటిని సద్దానికి పైవాళ్ళు పూనుకోవలసిందే. లేకపోతే అవమాన పడతారు. చిన్నపుచ్చుకోవాలి. స్టేషనులో తానే సవరించుకొంది. ఇంకాకా చెల్లెలిగారి మనాయా పద తానే అతని బయట పడేసింది. కాని, ఆ లోపం ఇప్పుడు సాయి చూస్తే, అభిమానం కలిగిస్తున్నాయి. అతనికి అండగా నిలబడాలనిపిస్తున్నాయి. అలాటి తన సహాయం అవసరం కావడం రావడం సంతృప్తికరంగా కనిపిస్తూంది.

ఆ ఆలోచన కూడా నవ్వే కలిగించింది. తన పెత్తల్లి కూతురు భర్తకి అన్ని వస్తువులా అందించి వంచిచేగాని. ఆతడు ఏ పనీ చేసుకోలేడని ఆ మధ్య అక్క తన కాపురం ఎదురుకున్న కష్టానికి విసుగుకొంది. ఆ విధ్య పండుగకంటూ వచ్చి ఆ కాపురం నాలుగురోజులు లేకా వుండకుండా వెళ్ళిపోవడం ఆమెకు బాధ కలిగించింది. ఎట్లా [illegible] అంటిట. అయనకు (మగనికి) చొక్కా తొడగటో. ప్యాంటు సరిగ్గాండో. ముఖం తుడుచుకొనే తుండు ఎక్కడ పెట్టుకుంటాడో కూడా తెలియదట. బాక్స్ వెతికి చూసి ఇవ్వకపోతే ఆ మాసిన చొక్కాలో, మంచి సూట్ ఎదురుగా వున్నవేవో తగిలించుకు పోతాడట. అది పెద్ద అభిమానంగా చెప్పుకొంటూ అక్క నవ్వుకొంది. "మాయింటిలో పెళ్ళిళ్ళు చేసుకున్నాం. ఈ వసంతాల్లో, నరాలమీద [illegible] లేదు సుమా." అని తల్లి అంటే విసిరించేసింది. చుట్ట కాల్చుకొనేందుకు నిప్పుపెట్టి అందిస్తే ఇవ్వరా...అని కూతుర్ని వెక్కిరించేక ఇప్పుడు అగ్గిపెట్టె ఇవ్వడానికి కూడా సందేహంగా వుంటూందని ఆమె తన తల్లితో చెప్పుకొని ఒకటే ఇదయిపోతుంటే తను పెత్తల్లి కూతురు మీద కోపం వచ్చింది. అసహాయులైన పనికిమాలిన మగాళ్ళకి కొమ్ములు మొలిపిస్తూందని తన వ్యాఖ్య. కాని ఈ సమస్య తనదాకా వచ్చేసరికి ఆ అభిప్రాయం కలుగటంలేదు. పైగా అతనిని అనుకోవడంలో ఆదుకోవలసి వుంటుందనుకోవడంలో తనకు ఉత్సాహమూ గర్వమూ కలుగుతున్నాయి.

మరో పెద్ద లోపం ఆలోచించగా కనిపించింది. దానిమీద పెద్ద తర్జన భర్జనే చేయవలసి వచ్చింది.

తనను ఎవరో తెలియకుండా, ఎటువంటిదో ఎరగకుండా, ముందుగురించి ఇదంతా లోపంగా భావించవలసినదనిపించింది. తనను ఏమి చూసి పెళ్ళి చేసుకోవాలనుకొన్నాడనే అర్థం నిరర్థకం అని ప్రతిఫలం ఇంకాకా ఆలోచించమని వచ్చింది. ఆలోచించిన కొద్దీ తన వయసు [illegible]

—వై. బాలయ్య

హరించేశాకో ఏదో ఒకటి ఆకర్షించింది అనుకుంటే అంతకంటె చవుక. మానంగల వేరొకరు దొరికితే వెంటపడిపోరా. అటువంటి మన సత్యాన్ని నమ్మగలమా? నమ్మవచ్చునా? తన్ను తన్నుగానే చూసేవాని కోసం. కులమూ, కుటుంబమూ వగైరాలను పాటించని లేదని కోసం. ఆ క్షణంలో సంతోషకరంగా అనిపించలేదు.

ఆలోచనలతో కుస్తీ పట్టడం బాగుంటుందని పించింది. కాని, అప్పటికే రాత్రి పన్నెండు దాటింది. హాస్టలంతా నిద్రపోతూంది. ఆ రాత్రివేళ లేవడం ఎందుకనిపించింది. మరల పడుకొంది.

...అసలు తాను ఈ విధంగా ఆలోచనలు చేసేటందుకు అవసరం వున్నదా యనే ఆ శంక పెద్దదైంది. ఏపాటి. ఏదో ఉబుసుపోక మాటవచ్చిన పెద మనిషి సర్వాన్నా మాట్లాడుతున్నాడని, పెళ్ళి ప్రతిపాదన చేయబోతున్నాడని తాను కలలు కంటూందా?

మళ్ళీ సమస్య మొదటికి వచ్చింది అతని వలపులోకి ఎలా వుంది? మరి కవికలు ఏమిటి?

ఏకాంతం

— [illegible]

కామ్రేడ్ జోగ్లేకర్ విప్లవోద్యమస్మృతులు

కామ్రేడ్ జోగ్లేకర్ ప్రథమ ప్రపంచ సంగ్రామ కాలం నుండి భారత విప్లవోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన వ్యక్తి. కామ్రేడ్ డాంగేతో కలసి కార్మికోద్యమాన్ని, పార్టీని నిర్మించడంలో కృషిచేసిన వ్యక్తి మీరట్ కుట్ర కేసులో విడిపించబడి బి టి రణదివే ప్రభృతులు పిడివాద పంథాను అనుసరించి 1931 ప్రాంతంలో కమ్యూనిస్టుపార్టీని చీల్చి పోటీపార్టీని స్థాపించినతరుణంలో వీరి పిడివాద ఒంటెత్తు పోకడలను వ్యతిరేకించి పార్టీ పునర్నిర్మాణ కృషిని చేపట్టిన వారిలో శ్రీ జోగ్లేకర్ ఒకరు ఆయన ప్రస్తుతం 71 సంవత్సరాల వృద్ధమూర్తి ఆయన జీవితంలోని ఘటనలను రేఖామాత్రంగా ఈ ఇంటర్వ్యూ తెలుపుతూంది.

కామ్రేడ్ జోగ్లేకర్‌తో 1944 నుండి నాకు పరిచయం. ఈ సంవత్సరాలన్నీ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, ఆల్ ఇండియా రైల్వేమెన్సు ఫెడరేషన్ మహాసభలలో చూస్తున్నాను. గత 5, 6 సంవత్సరాలనుండి మాత్రం అనుకోకుండా కలిసి మెలిసి తిరిగే అవకాశం ఏర్పడింది. ఒకే చోట బసచేసేవాళ్ళం. కలిసి పర్యటించేవాళ్ళం. అందరం కలిసి భోజనానికి వెళ్ళేవాళ్ళం. అంతకుపూర్వమే కామ్రేడ్ జోగ్లేకర్‌నుగురించి కొంత విని వున్నాను. అలాగే చదివాను కూడా. వారు భారత కమ్యూనిస్టుపార్టీ స్థాపకులలో ఒకరు. అలాగే అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు కూడా మొదటినుండినడిపిస్తూవచ్చారు. పార్టీని గురించి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని గురించి ఆయన ద్వారా తెలుసుకోవాలనే కోర్కె కలిగింది. మద్రాసులోను, హైదరాబాద్‌లోను, విశాఖపట్టణంలోను ప్రయత్నం చేసాను. అయితే అనాడు ఉన్న పనుల వత్తిడి మూలంగా లాభంలేక పోయింది. చివరకు విజయవాడలో మొన్న ఆ అవకాశం దొరికింది. నేను కామ్రేడ్ జోగ్లేకర్‌ను కొన్ని ప్రశ్నలను వేశాను. వివరణలు కోరాను. ఆయన వాటికి జవాబులను యిచ్చారు. వాటి సారాంశమునే ఇలా పొందుపరుస్తున్నాను.

కామ్రేడ్ జోగ్లేకర్ కార్మికవర్గ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి బొంబాయిలో పోస్టుమాన్ అతడి సోదరుడు బట్టల మిల్లులో ఫిటరుగా పనిచేసేవాడు. అప్పుడప్పుడు దరదు నిరుద్యోగానికి కూడా గురయ్యేవాడు. అవి మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులు. బట్టల మిల్లు కార్మికులు తమ కోర్కెలకై రెండుసార్లు సమ్మె చేసారు. అప్పుడు వారికి యూనియన్ లేదు. ఆనాడు జోగ్లేకర్ 18, 19 సంవత్సరాల విద్యార్థి. కార్మికుల మధ్యనే తిరిగేవారు.

కామ్రేడ్ జోగ్లేకర్‌కు బాలగంగాధరతిలక్ అంటే గురి యేర్పడింది. తీవ్రవాద ఉద్యమం యొక్క ప్రభావం కూడా ఇతనిమీద పడింది. అయితే. వారితో మాత్రం యితడికి పరిచయాలు లేవు. బ్రిటిష్‌వారంటే అమితమైన కోపం. వారికి వ్యతిరేకంగా పోరాడాలనే పట్టుదల కూడా యేర్పడింది. తిలక్ సలహా మేరకు 1917 లో ఇండియా డిఫెన్సు ఫోర్సులో చేరారు. అప్పుడే లెనిన్ నాయకత్వం క్రింద రష్యాలో విప్లవం విజయాన్ని సాధించింది. ఈ విషయా లన్నింటిని పత్రికల మూలంగా చదివారు. ఎంతో ఉత్తేజాన్ని పొందారు.

ఈయన బి.ఏ. పట్టభద్రుడు. ఇతని ప్రధాన సబ్జెక్టులు పాలిటిక్సు, ఎకనామిక్సు అందుచేత ఆనాటి రాజకీయాలమీద ఇతని మనస్సు లగ్నమైంది. అలాగే పుస్తకాలలో సోషలిజాన్ని గురించి కూడ చదివేవారు. ఆ విధంగా వీరు రాజకీయాలవేపు. ముఖ్యంగా సోషలిస్టు భావాలవేపు ఆకర్షించబడ్డారు.

'సోషలిస్టు' పత్రిక నిర్వహణ

కామ్రేడ్స్ డాంగే, జోగ్లేకర్, [illegible] కలసి "సోషలిస్టు" అనే పత్రికను స్థాపించారు. తాము సోషలిస్టులుగా ప్రకటించుకొన్నారు. సోషలిస్టు పత్రికకు కామ్రేడ్ డాంగే సంపాదకుడు. కామ్రేడ్ జోగ్లేకర్ ప్రచురణకర్త. 1924 లో కాన్పూరు కుట్రకేసు సందర్భంగా కామ్రేడ్ డాంగే అరెస్టుకావటం మూలంగా 1925 [illegible] కామ్రేడ్ జోగ్లేకర్ సోషలిస్టు పత్రికకు సంపాదకుడయ్యారు తరువాత పత్రికా నిర్వహణలో ఈయనకు కామ్రేడ్ స్ప్రాట్ అనేక విధాలుగా తోడ్పడారు. కామ్రేడ్ డాంగే జైలులో వుండగానే భారత కమ్యూనిస్టుపార్టీ యేర్పడింది. పార్టీ స్థాపకులలో కామ్రేడ్ జోగ్లేకర్ కూడా ఒకరు.

ఆనాటి బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో కామ్రేడ్ జోగ్లేకర్. అతని మిత్రులు 17 మంది ఒక గ్రూపుగా పనిచేసేవారు. వారిని 'రాడికల్స్' అనిపిలిచేవారు. ఆరోజులలో మహాత్మాగాంధి కాంగ్రెసు [illegible] నిర్మాణ కార్యక్రమాన్నియిచ్చారు. కామ్రేడ్ జోగ్లేకర్‌తో సహా యీ గ్రూపుకు (రాడికల్సు) చెందిన కొంతమంది కామ్రేడ్స్ కార్మికులలో పనిచేయటం ప్రారంభించారు.

1920 అక్టోబరు 31 న మొదటి సారిగా అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ జరిగింది. ఇందులో కామ్రేడ్ జోగ్లేకర్ పాల్గొన్నారు. 1920లో పోస్టుమెన్స్ సమ్మె జరిగింది. ఈ సమ్మె చాలా నిర్మాణయుతంగా సాగటం మూలంగా బ్రిటిష్ ప్రభుత్వం లొంగిపోక తప్పిందికాదు.

1923 లో కామ్రేడ్ జోగ్లేకర్ మొట్టమొదటి సారిగా బట్టలమిల్లు కార్మికసంఘాన్ని బొంబాయిలో స్థాపించారు. దానిపేరు గిర్ని కాంగార్ మహామండల్ బట్టలమిల్లు యూని[illegible]

వచ్చింది. భారత దేశంలోని కామ్రేడ్స్‌తో సంబంధాలు పెట్టుకోటానికి ప్రయత్నిస్తూ వచ్చింది. నావికులు మూలంగా మద్రాసులోని సింగారవేలు చెట్టియారుతో సంబంధాలు యేర్పడ్డాయి.

బ్రిటిష్ లేబరుపార్టీ, బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు భారతదేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమనిర్మాణానికి కృషి చేస్తూ వచ్చాయి. దీనికి ప్రధాన కారణం భారతదేశంలోని బట్టలమిల్లు కార్మికులు చౌకగా లభ్యం కావటంచేత. మాన్చెస్టర్‌లో తయారయ్యే బట్టకంటె భారతదేశంలోని బట్ట చౌకగా దొరకసాగింది. దీని ఫలితంగా బ్రిటిష్ కార్మికులు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి దానినుండి బయటపడాలంటే భారతదేశంలోని బట్టలమిల్లు కార్మికులు తమ జీతాలను పెంచుకోవాలి. తమ హక్కులనురక్షించుకోవాలి. సంఘాన్ని యేర్పాటు చేసుకొని పోరాడాలి. అందుచేత భారతదేశంలో కార్మికసంఘాలను ఏర్పాటుచేయాలనే శ్రద్ధ బ్రిటిష్‌లేబర్‌పార్టీకి, బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు కలిగింది. 1919 లో గాంధి మహాశయునితో శ్రీ ఎన్. ఎం. జోషి [illegible] శ్రీ లాలాలజపతిరాయ్ కూడా అప్పుడు [illegible] వున్నారు. అప్పుడు బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం ఒకటి

శ్రీ ఎ. వి. రమణయ్య

కల్సుకొని, భారతదేశంలో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం చేయవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పటం జరిగింది.

బొంబాయిలో కార్మిక సమ్మె

1924.25 సంవత్సరాలలో బొంబాయిలో సమ్మె జరిగింది. ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికుల సహాయార్థం బ్రిటిష్ కార్మికులు 40 000 రూ పంపుటద్వారా తమ సుహృద్భావాన్ని ప్రకటించారు. అంతేగాదు. భారతదేశంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మాణం చేయుటకు, దాన్ని బలపర్చి ముందుకు తీసుకుపోవడానికి బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కూడా అన్ని విధాలా తోడ్పడింది. 1924 లో జరిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ పార్టీ గ్లాడింగ్స్ అనే కామ్రేడ్‌ను సౌభ్రాతృ ప్రతినిధిగా పంపింది. ఆయన భారతదేశంలోని పరిస్థితులను గమనించారు, ఈ ట్రేడ్ యూనియన్ మహాసభకు కామ్రేడ్ జోగ్లేకర్ ప్రతినిధిగా హాజరైనారు. కామ్రేడ్ డాంగే జైలులో వున్నారు.

1926 లో ఫిలిప్ స్ప్రాట్ అనే మరో బ్రిటిష్ కామ్రేడ్ [illegible] కాంప్‌బెల్ అను మారుపేరుతో, ఇక్కడి కామ్రేడ్స్‌కు పార్టీ నిర్మాణంలోను, ట్రేడ్ యూనియన్లను స్థాపించటంలోను తోడ్పడటానికి వచ్చారు. [illegible] కలిగివున్నారని చెప్పి ప్రభుత్వం ఆ కామ్రేడ్‌ను అరెస్టుచేసింది. ఇతనిని బొంబాయి జైలులో వుంచారు. కామ్రేడ్ స్ప్రాట్ మొట్టమొదట కామ్రేడ్ జోగ్లేకర్‌ను కలిశారు. ఇద్దరూ కలిసి పనిచేశారు. "కాంగార్" అనే మరాఠీ పత్రికను నడిపారు. తరువాత బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు. భారతీయుడు అయిన కామ్రేడ్ సక్లత్‌వాలా భారతదేశానికి వచ్చారు ఆయన తరువాత. స్ప్రాట్ రావటం జరిగిన రెండు నెలల తరువాత 1927 లో కామ్రేడ్ బ్రాడ్లే భారతదేశానికి వచ్చారు. 1928 లో ఆఖరి సారిగా వచ్చినవారు హచిన్సన్. కామ్రేడ్స్ స్ప్రాట్. బ్రాడ్లే. హచిన్సన్ వీరు ముగ్గురు మీరట్ కుట్రకేసులో నిందితులే. కామ్రేడ్ బ్రాడ్లే బొంబాయిలో పని చేస్తూ వుంటే. కామ్రేడ్ స్ప్రాట్ కలకత్తాలో పని చేస్తూ వచ్చారు.

ఆనాటి జి. ఐ. పి. వర్కర్సు యూనియన్‌ను నిర్మించి, రైల్వే కార్మికుల మధ్య పనిచేయ నారంభించారు. కామ్రేడ్ జోగ్లేకర్. ఈయనతోబాటే కామ్రేడ్ బెన్ బ్రాడ్లే కూడా పని చేశారు. అప్పటికే బి. బి. అండ్ సి. ఐ. రైల్వేవర్కర్సు యూనియన్ నిర్మాణం కాబడివుంది. అందులో మన కామ్రేడ్ పని చేయసాగారు.

1927 లో మద్రాసులో జరిగిన ఏ.ఐ.సి.సి. ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సభకు నిర్ణాయక కమిటీలో (సబ్జెక్టు కమిటీ) భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని కామ్రేడ్ జోగ్లేకర్ ప్రవేశపెట్టారు. దాన్ని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ బలపర్చారు. అప్పుడు ఆయన బొంబాయి కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా వున్నారు, అలాగే భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యులు. ఏ. ఐ. సి. సి [illegible]

కలకత్తా కాంగ్రెస్

1928 కలకత్తా కాంగ్రెసు సమావేశం [illegible]

దీనికి నిరుత్సాహపరిచింది. గాంధీ స్వాతంత్ర్య తీర్మానాన్ని వ్యతిరేకించారు. దీనికి బదులుగా డొమినియన్ ప్రతిపత్తినికోరుతూ తీర్మానించటం జరిగింది. దీన్ని కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. కలకత్తాలోని కార్మిక వర్గాన్ని సమీకరించి (జూట్, రైల్వే వర్కర్సు) కాంగ్రెస్ పెండాల్‌ముట్టూ పెద్ద ప్రదర్శన జరిపి, లోపల సమావేశాన్ని జరిపారు. ఈ సమావేశానికి కామ్రేడ్ జోగ్లేకర్ అధ్యక్షత వహించారు. నెహ్రూ కార్మికులను ఉద్దేశించి ఉపన్యసించారు. స్వాతంత్ర్యాన్ని కోరుతూ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. కాంగ్రెస్ పెద్దలైన మోతీలాల్ నెహ్రూ మొదలైనవారు కమ్యూనిస్టులతో సమాధానానికి వచ్చారు. స్వతంత్ర తీర్మానాన్ని పెండింగ్‌లో వుంచటానికి, బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించటానికి, అవి విఫలమైనప్పుడు భారత దేశ స్వాతంత్ర్య సాధనకై పోరాటాన్ని సాగించటానికి అంగీకరిస్తూ యీ పెద్దలు హామీ యిచ్చారు.

కలకత్తా కాంగ్రెసు సమావేశం జరిగిన మూడు నెలలకు కమ్యూనిస్టులు అరెస్టు కాబడ్డారు. భగత్‌సింగ్ తన సహచరులతో పార్లమెంటు భవనంలో బాంబులేసారు. ఈ ఘటనలన్నీ భారత దేశ స్వాతంత్ర్యానికై పోరాటం సాగించాలని నిర్ణయాన్ని కాంగ్రెసు చేపట్టేలా చేసాయి. 1930 జనవరి 26 న భారతదేశమంతటా "స్వతంత్రదినోత్సవాలు" జరపబడ్డాయి.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 6 వ కాంగ్రెస్ నిర్ణయాలను చర్చించటానికి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కామ్రేడ్ జోగ్లేకర్ అధ్యక్షతన 1928 డిశంబరు 6 వ తేదీన సమావేశమైంది. ఈ నిర్ణయాలను ఏకగ్రీవంగా తిరస్కరించటం జరిగింది. ఆ నిర్ణయాలు తప్పుడు ఎత్తుగడలతో కూడి వున్నాయని ఎత్తిచూపింది. భారత కమ్యూనిస్టుపార్టీ పాత్ర బ్రిటిష్ వ్యతిరేకపోరాటంలో కాంగ్రెసుతో నిలబడటం. ఈ ఇంటర్నేషనల్ డాక్యుమెంటులను కామ్రేడ్ జి. అధికారి తనతో బాటు తీసుకొని వచ్చారు. అతని సహకారంతోనే అందులోని సూత్రీకరణలు భారతదేశానికి వర్తించవని బహిరంగంగా నిర్ణయించటం జరిగింది.

1929 మార్చి 17 వ తేదీన రణదివే, దేశపాండే పార్టీ సభ్యులుగా తీసుకోబడ్డారు. సుహాసిని (సరోజినీ నాయుడు చెల్లెలు) జర్మనీ నుండి భారత దేశానికి తిరిగి వచ్చింది. హచిన్సన్ ఇంగ్లాండు నుండి వచ్చారు. వీరు బి. టి. రణదివేతో చేతులు కలిపారు. వారు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 6వ కాంగ్రెస్ నిర్ణయాలను చేబట్టి సెక్టేరియన్ పంథాను అవలంబించారు.

అనాడు బయటవున్నపార్టీ కామ్రేడ్ బి. టి. రణదివే, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతూవున్న జాతీయ పోరాటాన్ని వ్యతిరేకించవలసిందే వారిపని. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగే పోరాటం విప్లవాత్మకమైన పోరాటంగానూ, కాంగ్రెసు బూర్జువాసంస్థ. అందుచేత కాంగ్రెస్‌తో కలవకుండా స్వతంత్రంగా కమ్యూనిస్టుపార్టీ ఒకటే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలట. అందుచేతనే కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసునుండి దూరంకావలసి వచ్చింది. ఆ విధంగా బ్రిటిష్ వ్యతిరేక పోరాటం నుండి వేరుపడిపోయారు. రాజకీయ చైతన్యంగల ప్రజలచేత ఏవగించుకోబడ్డారు. ఈ తప్పుడు పద్ధతిని బ్రిటిష్, జర్మనీ, చైనా కమ్యూనిస్టుపార్టీలు ఉత్తరాలు వరిచేశాయి. తిరిగి బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో చేతులు కలిపారు. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో ఐక్యత సాధించారు

సుహాసిని మూలంగా కామ్రేడ్ దేశపాండే, బి. టి. రణదివేల మధ్య తగాదా యేర్పడింది. కామ్రేడ్ దేశపాండే తాను అవలంబిస్తూ వచ్చిన తప్పుడు పంథాను గుర్తించారు. జైలులోనున్న కామ్రేడ్సు సలహాను అనుసరించి పని చేయసాగారు. కొత్తగా వచ్చిన పార్టీ సభ్యుల నందరినీ సమీకరించసాగారు. కామ్రేడ్ రణదివే పార్టీని చీల్చి. పోటీ పార్టీని నిర్మించారు.

1930లో జైలులోనున్న కామ్రేడ్స్ గాంధీకి. ఆయన తలపెట్టిన ఉద్యమాన్ని బలపరుస్తామని హామీయిచ్చారు. అయితే, రణదివే అవలంబించిన తప్పుడు పద్ధతి మూలంగా యిచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోవటం జరిగింది.

1934 లో పార్టీ పునర్నిర్మాణం చేయబడింది.

కామ్రేడ్ పి. సి. జోషి, జి. అధికారి మొదలగువారు జైలునుండి విడుదల కావటం మూలంగా వారు పార్టీ నిర్మాణ కార్యక్రమానికి పూనుకొన్నారు. జోషి పార్టీకి కార్యదర్శి అయ్యారు. అప్పటినుండి "ప్రజాయుద్ధ కాలంవరకు" (పీపుల్సువార్) కామ్రేడ్ జోషి ప్రధాన కార్యదర్శిగావుండి పార్టీని శక్తివంతంగా నడిపించడమే గాక, పార్టీ అభివృద్ధికికూడ ఎంతగానో కృషి చేశారు ఈకాలంలోనే ప్రజాసంఘాలు నిర్మాణం చేయటకి పని చేయసాగాయి. "ప్రజా యుద్ధ" పంథా మన పార్టీని ప్రక్కదారిన పట్టించింది.

కామ్రేడ్ జోగ్లేకర్ [illegible] ఖండించారు. రణదివే ఇంకా [illegible] బలపర్చారు. కామ్రేడ్ జోగ్లేకర్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని బలపర్చారు. దాని ఫలితంగా రెండు సంవత్సరాలు (1942-43) శిక్షపడింది.

కామ్రేడ్ జోగ్లేకర్ పూర్తిపేరు కేశవ్ నీలకంఠ జోగ్లేకర్. ఈయన మహారాష్ట్రలోని రత్నగిరిలో 1896 ఆగష్టు 7 వ తేదీన జన్మించారు. ఇప్పుడు 71 సంవత్సరాల [illegible]

for acidity indigestion constipation

3

SOVEREIGN REMEDIES OF SADHANA

భాస్కర్ లవణ

అమ్ల పిత్తము, వాయురోగము, మలబద్దకము, గుండె మంట అతి ప్రసిద్ధమైనవి. జీర్ణశక్తి వృద్ధిపరచి, విశేషకారిగా పనిచేయును. అజీర్ణ రోగము లన్నింటికి మంచి ఆయుర్వేద మందు



అష్టాంగ లవణ

అజీర్ణమునకు, ఆకలి మందగించుట, అరుచి, పొట్ట భారంగావుండుట, రుచులు తనకు లేకపోవు మొదలైన వాటిని నిరోధించుటకు ఆ మెరుపైన ఔషధము. జీర్ణశక్తి పెంపొందించి, ఆహారమంతయు ఒంట పట్టునట్లు కలిగించును.



హరితకీ ఖండ

మల బద్ధకమునకు వెన్నతిన్న పొట్టను సాఫీగా పనిచేయునట్లు చేయును. క్రిముల గమన గతి [illegible] వున్న మల బద్ధకము పూర్తిగా పోగొట్టును.





అధ్యక్ష —
డా. జోగేశ్‌చంద్ర ఘోష్, ఎం. ఏ.
ఆయుర్వేదశాస్త్రి, F.C.S. (London)
M. C. S. (America)
భగల్పూర్ కాలేజీలో
పూర్వపు కెమిస్ట్రీ ప్రొఫెసరు

కలకత్తా సెంటరు
డా. నరేష్ సి. హెచ్. ఘోష్,
M. B. BS. (Cal) ఆయుర్వేదాచార్య

సాధనా
ఔషధాలయం
ఢాకా
సాధనా ఔషధాలయ రోడ్
[illegible] కలకత్తా - 48
శ్రీనివాస మెడికల్ అండ్ [illegible]
[illegible] P.O. గుంటూరు జి. (ఆం.ప్ర.)

కాలచక్రంలో కె. ఆర్. విజయ. గీతాంజలి తదితరులు

కాలచక్రం

"మారుతున్న కాలంవలె మనిషి మారకుండినచో మహిళల అభ్యుదయం మాట అటో వెలయునా?" అన్న ఆదర్శాన్ని చాటి చెప్పాలన్న ధ్యేయంతో ఈచిత్రం ప్రారంభమవుతుంది.

కుల, మత, భేదాలు, ధనిక, పేదవర్గాల తేడాలు పవిత్ర ప్రేమకు అడ్డంకాదు కాలేవు. పాశ్చాత్య నాగరికంపై మోజుతో నైట్ క్లబ్బులు, రాక్ అండ్ రోల్ నృత్యాలే నాగరికత అని భావించి, వాటిని అసహ్యించుకొనే వారిని రెండు, మూడు వందల సంవత్సరాల క్రితం జన్మించవలసినవారని ఆక్షేపించే వనితను వివాహమాడి జీవితంలో సుఖించడం సాధ్యమా?

మూఢనమ్మకాలతో కులం పేరిట, మతం పేరిట, సమాజ కట్టుబాట్ల పేరిట పెద్దలు చేసే తమ మౌఢ్య భావాలను యువతరం అనుకరించాలా లేక వ్యతిరేకించి అభ్యుదయ మార్గంలో పయనించాలా? యిత్యాది సమస్యలను చిత్రించిన సాంఘిక చిత్రం కౌముది పిలిమ్స్‌వారి కాలచక్రం.

* * *

మండపేటలో పెద్ద భూస్వామి రఘుపతి మూర్తి (నాగయ్య) ఆయనకు రాజా (సుం. జీ. రామచంద్రన్) మధు (రాజేష్) అను ఇద్దరు కుమారులు. రాజా విద్యాధికుడు క్రీడాకారుడు క్రీడోత్సవాలలో పాల్గొనేందుకు కలకత్తా వెళ్ళారు. రాజావెంట మధుకూడా వెళతాడు. క్రీడోత్సవాలనంతరం రమ (వాణి) ఉమ (గీతాంజలి)తో వారికి పరిచయం ఏర్పడుతోంది. శ్రీమంతుడయిన రఘుపతి కుమార్తెలైన రమ, ఉమలు. విద్యాధికుడు, క్రీడాకారుడు అయిన రాజాను ప్రేమిస్తుంది రమ. తానొక ఆధునిక యువతినని ఆమె నమ్మకం. అది మగ తోడు లేకుండా అందరితో కలిసితిరగటం నైట్‌క్లబ్‌లకు వెళ్ళడం నాగరిక లక్షణాలని ఆమె అభిప్రాయం. అవి మనసాంప్రదాయాలకు వ్యతిరేకమయిన వని కేవలం ఎండమావులు మాత్రమేనని రాజా ఉద్దేశం. రాజాను ఆకర్షించడానికి పలువిధాలా ప్రయత్నించి విఫలమౌతుంది రమ.

రాజా కలకత్తా వచ్చేటప్పుడే పరిస్థితుల ప్రభావంవల్ల కాంతి (కె. ఆర్. విజయ)తో పరిచయం ఏర్పడుతుంది. కాంతి రమ ఇంట్లో పనిచేసేది. ఆమె గుణవతి, రూపవతి కావడంవల్ల ఆమెతో రాజాకు ఏర్పడ్డ పరిచయం ప్రణయంగా మారుతుంది. ఈలోపు రఘుపతి తన స్నేహితుడయిన కన్నయమూర్తిని కలకత్తా పిలిపించి అన్నదమ్ములిద్దరికి, అక్కచెల్లెళ్ళ యిద్దరినిచ్చి వివాహం చేయాలని నిశ్చయిస్తాడు. అయితే రమను పెండ్లిచేసుకొనేందుకు రాజా అంగీకరించడు, దీనితో రెండు పెళ్ళిళ్ళు ఆగిపోతాయి.

ప్రేమించిన ఉమను వివాహమాడలేక పోయిన మధు త్రాగుడుకు లోనౌతాడు. రాజా రమను వివాహమాడానికి అంగీకరించినట్లయితే తనకీగతి పట్టేదికాదని, తాగివ్యసనానికి లోనుకావడానికి రాజా కారణమని నిందిస్తాడు. తనమూలంగా తమ్ముడు పతనం చెందటం యిష్టంలేని రాజా గత్యంతరంలేని స్థితిలో రమను వివాహమాడటానికి అంగీకరిస్తాడు. రాజా - రమ, మధు - ఉమల వివాహం కలకత్తాలో జరుగుతుంది.

తన ఆశలు అడియాసలు గావడంతో జీవితంమీద విరక్తిచెందిన కాంతి హుగ్లీనదిలో దూకుతుంది. ఆమెను ఎవరో ప్రమాదం నుండి తప్పించి ఆస్పత్రిలో చేరుస్తారు. ఈ వార్త విన్న రాజా శోభనపు గదిలో రమను వదలి '5 నిముషాలలో తిరిగి వస్తా'నని చెప్పి ఆస్పత్రికి వెళతాడు. తొలిరేయి హాయిగా గడపాలని ఉవ్విళ్ళూరుతున్న రమ హృదయంలో పరాభవాగ్ని ప్రజ్వరిల్లుతుంది. కాంతిని పరామర్శించి వచ్చిన రాజాను రమ తిరస్కరిస్తుంది. మరుసటిరోజు రాత్రి తన క్లబ్ స్నేహితుడు జోకర్ (మనోహర్) ఫోన్ చేయగా భర్తకు ప్రాయశ్చిత్తం చేయాలని నిర్ణయించుకున్న రమ జోకర్‌కు ప్రమాదంగా వున్నదని అత్తమామలకు '5 నిముషాలలో వస్తా'నని చెప్పి వెళుతుంది. అవకాశం దొరికింది గదా అని రమను బలాత్కరించేందుకు జోకర్ ప్రయత్నిస్తాడు. రాజా అక్కడకు వెళ్ళి ఆమెను కాపాడతాడు. జోకర్ రివాల్వర్ పేలుస్తాడు. ఆ దెబ్బ రమకు తగులుతుంది. హద్దుమీరి ప్రవర్తించినందుకు తగినశాస్తి జరిగిందని విలపిస్తూ రమ ప్రాణం వదుల్తుంది.

వివాహమాడిన పదవరోజునే పతి పోవడం ప్రేమించిన కాంతి దూరంకావడంతో రాజాకు మనశ్శాంతి కరువై సైన్యంలో చేరుతాడు.

సైన్యం నుండి రాజా తిరిగి వచ్చిన అనంతరం, తన కోసం త్యాగం చేసిన అన్నకు మళ్ళీ పెండ్లి చేయాలని సంకల్పించిన మధు తండ్రికి నచ్చజెప్పి రాజాకు కాంతితో వివాహం జరిపించడానికి ఒప్పించి కలకత్తా వెళ్ళి కాంతిని, ఆమె తండ్రి పరంధామయ్యను తీసుకొని వస్తాడు. పరంధామయ్యను చూడగానే రఘుపతిమూర్తి ఆగ్రహోదగ్రుడౌతాడు. కారణం [illegible] రాజా నిగ్రహించుకొని తన పొలంలో పనిచేసే ఈ పరంధామయ్య పంచమ కులమువాడు కనుక, అందువల్ల ఈ కులం తక్కువ వాడి కూతుర్ని చేసికోవడానికి అంగీకరించనన్నాడు. గ్రామపెద్దలు అట్లే అంటారు. దీని ప్రకారం కాంతి తన అత్త కూతురే గనుక వివాహమాడటానికి ఏమీ అభ్యంతరం లేదని రాజా వాదిస్తాడు.

కాంతినే వివాహమాడతానని రాజా పట్టుదలతో రఘుపతిమూర్తి వారిని ఇంటినుండి వెళ్ళగొడతాడు. ఆ గ్రామంలోనే వేరొకయింట్లో కాపురంపెట్టి రాజా కాంతిని వివాహమాడతాడు. కుటుంబాన్ని కలపాలని ఉవ్విళ్ళూరుతున్న మధు, రాజాకు పుట్టిన బిడ్డను తన బిడ్డ అని చెప్పి రఘుపతిమూర్తికి చూపుతాడు. మనుమనిపై అత్యంత ప్రేమానురాగాలు ప్రబలిన రఘుపతిమూర్తికి నిజం తెలుస్తుంది.

ఆ పరిస్థితిలో [illegible] వేస్తాడు. అయినప్పటికే మనుమడిపై ప్రేమానురాగం ప్రబలిన పరంధామయ్య [illegible] తన పెద్దకుమారుడు రాజాను తిరిగి ఇంటికి తెచ్చుకుంటాడు. సుఖాంతంగా చిత్రం ముగుస్తుంది.

కలకత్తాలో చిత్రీకరించిన హౌరాబ్రిడ్జి, విక్టోరియా మహల్, బొటానికల్ గార్డెన్, హుగ్లీనది నేత్రపర్వంగా వున్నాయి. రాజా కలలమయంలో రాక్ అండ్ రోల్ నృత్యాన్ని అద్భుతంగా చిత్రీకరించిన ఛాయాగ్రాహకుని ప్రతిభ అభినందనీయం. సందర్భోచితంగా ప్రవేశపెట్టిన ముసియాట్లు కూడా బాగున్నాయి. శ్రీ శ్రీ శ్రీ [illegible] రాసిన్న చిత్రంలో పరిచయమయిన నూతన నేపథ్య గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఈ చిత్రంలో చక్కగా పాడి తన భవిష్యత్తును సుగమం చేసుకున్నారు. సంగీతం ఫరవాలేదు. 'తారాబలం' బాగుంది.

తమిళంలో విజయవంతమయిన ఈ చిత్రాన్ని కౌముది ఫిలిమ్స్‌వారు తెలుగులోనికి డబ్ చేశారు. విజయా రిలీజ్‌వారు ఈ నెల 20వ తేదీన ఆంధ్రలో విడుదల చేశారు. ఈ చిత్ర నిర్మాత - శ్రీ యం. యస్. రెడ్డి. దర్శకత్వం: రామన్న. సంగీతం-యం. యస్. విశ్వనాథం.

— మ సు రా

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షునిగా శ్రీ సుందర్‌లాల్‌నహతా

దక్షిణ - భారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షునిగా 1967 - 68 సంవత్సరానికి శ్రీ సుందర్‌లాల్‌నహతా కో-ఆప్ట్ చేసుకో బడ్డారు. అంతకు ముందు ఆయన ఈ వాణిజ్యమండలి ఉపాధ్యక్షునిగా, కోశాధికారిగా వున్నారు.

శ్రీ నహతా వయస్సు 45 సంవత్సరాలు. ఆయన ప్రముఖ పంపిణీదారు, ప్రదర్శకుడుగానూ, చిత్ర నిర్మాతగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో ఆయన అనేక జయప్రదమైన చిత్రాలను నిర్మించారు.

ప్రస్తుతం ఆయన జితేంద్ర, బబితా నాయికా నాయకులుగా ఫర్జ్ అనే హిందీ చిత్రాన్ని ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్నారు.

ఆయన డిస్ట్రిబ్యూషన్ క్రింద దక్షిణ భారతంలో [illegible] ప్రముఖ పాశం, పెన్నిన్ పెరుమై, అన్న తమిళ చిత్రాలు, లవకుశ, శాంతినివాసం, సావిత్రి, జయం మనదే, అర్థాంగి తెలుగుచిత్రాలు, వీరకేసరి కన్నడచిత్రం అఖండవిజయం సాధించాయి.

ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ప్రతాప్ టాకీసును లీజుకు తీసుకున్నారు.

1964 సెప్టెంబర్‌లో జకార్తాలో జరిగిన తృతీయ ఆఫ్రో - ఆసియా చలన చిత్రోత్సవాలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహించారు.

భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షపదవిని [illegible] వున్నారు. ఆయన 1942 లో చిత్ర ప్రపంచంలో అడుగుపెట్టి ఇప్పటివరకూ ప్రముఖ నిర్మాతగా పంపిణీదారుగా వున్నారు.

ఆయనను [illegible] ఇండియా [illegible] సినీ [illegible] వ్యక్తిగా [illegible].

దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి 1967-68 సంవత్సరానికి ఉపాధ్యక్షునిగా [illegible] శ్రీ పి. ఏ. [illegible] శ్రీ [illegible] కో-ఆప్ట్ చేసుకోబడ్డారు.

మన దర్శక ప్రముఖులు-8

శ్రీ ప్రత్యగాత్మ

ఆంధ్రుడుగా పుట్టి ఆంధ్ర చలన చిత్ర సీమలో పెరిగి అన్ని శాఖలలో ఉద్దండులై నేడు హిందీ చిత్రరంగంలో అగ్రశ్రేణి దర్శకులుగా ఖ్యాతి సాధించినవారు బహు అరుదు.



శ్రీయుతులు ఎల్.వి. ప్రసాద్, టి. ప్రకాశరావు, ప్రత్యగాత్మలు అటువంటివారు. శ్రీ ప్రత్యగాత్మ తను చిత్రసీమలో ప్రవేశించిన అనతికాలంలోనే దర్శకునిగా పేరు తెచ్చుకొన్నారు. తొలి చిత్రం ద్వారా సంపాదించిన పేరును మరింత సుస్థిరం చేసుకొని నేడు హిందీ చిత్రరంగంలో సైతం అగ్రగణ్యులుగా గణనీయులైన శ్రీ ప్రత్యగాత్మ ప్రతిభ అసామాన్యమైనది. అద్వితీయమైనది. కృషి పట్టుదల ఈ రెండూ మానవునిలో ఉంటే ఆత్మ విశ్వాసంతో చేయలేని కార్యమే ఉండదు. పత్రికారంగ తొలిజీవితం ద్వారా సంపాదించిన ప్రతిభాభిమానం పట్టుదలతో ముందంజవేసి శ్రీ ప్రత్యగాత్మ అగ్రగణ్యులై నిలచారు.

శ్రీ ప్రత్యగాత్మ జన్మస్థలం కృష్ణాజిల్లా ముదునూరు. చిత్ర జీవితం ప్రారంభమైంది. 1955 లో "మిస్టర్ ప్రతాప్" వంటి డబ్బింగ్ చిత్రాల ద్వారా పైకి వచ్చిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సంస్థ మొదటిసారిగా ఒక స్ట్రెయిట్ పిక్ నిర్మించదలచింది. "[illegible]" చిత్రాన్ని శ్రీ టి. ప్రకాశరావు దర్శకత్వాన రూపొందించి, రజతోత్సవం జరుపుకొన్న చిత్రాన్ని నిర్మించి సుస్థిరం చేసుకొన్నారు. ఈ చిత్రానికి శ్రీ ప్రకాశరావు వద్ద శ్రీ ప్రత్యగాత్మ సహ దర్శకునిగా పనిచేశారు. పిదప పి. ఏ. పి. సంస్థ నిర్మించిన "భార్యాభర్తలు" చిత్రంతో శ్రీ ప్రత్యగాత్మ దర్శకునిగా పరిచయమైనారు. ఈ చిత్రం అఖండ విజయం సాధించి దర్శకునిగా శ్రీ ప్రత్యగాత్మకు మంచి పేరును తెచ్చిపెట్టింది. పిదప ఏ. ఏ. పి. వారి చిత్రాలు "కులగోత్రాలు" "పునర్జన్మ" "మనుషులు మమతలు" చిత్రాలకు శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వం వహించి శతదినోత్సవ సంస్థగా ఆ సంస్థను సుస్థిరం చేశారు. పై చిత్రాల ద్వారా తమను ప్రోత్సహించిన నిర్మాత శ్రీ అనుమోలు సుబ్బారావుకి సర్వదా కృతజ్ఞుడనంటారాయన. ఛాయ చిత్ర వారి "మంచిమనిషి" చిత్రం కూడా శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వం క్రిందే విడుదలయి ఆంధ్ర ప్రేక్షకుల మంచిమనసులు దోచుకొన్నది. స్వయంగా ఆత్మా ఆర్ట్స్ అన్నసంస్థను స్థాపించి తద్వారా తమదర్శకత్వంలో తీసిన "చిలకా గోరింకా" ఆంధ్ర ప్రదేశ్ ఎవార్డు సంపాదించింది. ఈ చిత్రం ద్వారా శ్రీ ప్రత్యగాత్మ శ్రీకృష్ణంరాజు అన్న నూతన నటుణ్ణి హీరోగా పరిచయం చేశారు. వాసూ మూవీస్ వారికై శ్రీ ప్రత్యగాత్మ రూపొందించిన "మావదిన" చక్కని యితివృత్తంతో, సినీనాయకచిత్రంగా ఖ్యాతి సాధించింది. వెండితెరకు అనువుగా చిత్ర కథలను రూపొందించి స్క్రీన్‌ప్లే చేయడంలో కూడా శ్రీ ప్రత్యగాత్మ సిద్ధహస్తులు. స్వయంగా రచయితలు, సుకవి ఆర్ట్ పిక్చర్స్ క్రింద తమ సోదరుడు శ్రీ హేమాంబరధరరావు దర్శకత్వం వహిస్తున్న "అడుగుజాడలు" చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ సంభాషణలు వ్రాశారు.

శ్రీ ప్రత్యగాత్మ కె. పి. ఆత్మగా రూపొందించిన "ఛోటా భాయి" అన్న హిందీ చిత్రానికి దర్శకత్వం వహించి విజయులయ్యారు. త్వరలో "తమన్నా" వారి దర్శకత్వం క్రిందే విడుదల కానున్నది. తమ ఆత్మాఆర్ట్స్ బానర్ క్రిందే శ్రీ అక్కినేని నాగేశ్వరరావు. కుమారి కృష్ణకుమారిలతో ఒక సాంఘిక చిత్రాన్ని తీయుటకు శ్రీ ప్రత్యగాత్మ సన్నాహాలను పూర్తిచేశారు. తెలుగు చిత్రదర్శకులు బొంబాయి వెళ్ళి హిందీ చిత్రాలకు దర్శకునిగా పనిచేయటం మాటలుకాదు. అంతటి క్లిష్టతర బాధ్యతను విజయవంతంగా నిర్వహించి అగ్రగణ్యులై నిలచిన శ్రీ ప్రత్యగాత్మ అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించగలరని ఆశిద్దాం.

— అట్లూరి శరత్‌బాబు

హైదరాబాద్ చరిత్ర సంస్కృతిపై చిత్రం

హైదరాబాద్, జూలై 12

హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిని ప్రాతిపదిక చేసుకొని తాను రూపొందిస్తున్న ఒక చిత్రం నిర్మించడానికి నిశ్చయించుకొన్నట్లు "మొఘల్-ఎ-ఆజామ్" చిత్ర దర్శక నిర్మాత శ్రీ కె. ఆసిఫ్ యిక్కడ ప్రకటించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం పాత్రికేయుల సంఘం ఏర్పాటుచేసిన ఇష్టాగోష్ఠి సమావేశంలో [illegible] తెలిపారు. [illegible] కథ తన మనసులో [illegible] పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ హైదరాబాద్‌లో చిత్రాలు నిర్మించే ప్రతి చిత్ర నిర్మాతకూ [illegible] సహాయం [illegible] అభినందించారు. దానితోపాటు హైదరాబాద్‌లో [illegible] అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

"[illegible]" చిత్ర నిర్మాత [illegible] ఆసిఫ్ [illegible].

[illegible] ఆక్టోబర్ [illegible] ప్రకటించారు.

సినిమా

తెలుగు చిత్ర వార్తలు

సత్యమే జయం

జూలై 28 న విడుదల

'ఆటబొమ్మలు' చిత్ర నిర్మాత శ్రీ టి. సి. సుబ్బన్న ఇందిరారమణ పతాకం క్రింద రాజశ్రీ, శోభన్‌బాబు రమణారెడ్డి మున్నగు వారితో శ్రీ పి. వి. రామారావు బి. ఏ. దర్శకత్వాన నిర్మించిన 'సత్యమే జయం' చిత్రాన్ని అజంతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్సువారు ఈ నెల 28 వ తేదీన విజయవాడ వినోదా టాకీస్‌లోనూ, ఇతర కేంద్రాలలోను విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి రచన శ్రీ డి. కృష్ణమూర్తి. సంగీతం శ్రీ కోదండపాణి.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం 10

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారి నూతన సాంఘికచిత్రం ప్రొడక్షన్ నెం 10 షూటింగ్ ఈ నెల 14 వ తేదీ ఉదయం హైదరాబాద్ సారథీ స్టూడియోలో ప్రారంభమైంది. ఈ సంస్థ లోగడ నిర్మించిన నవరాత్రి చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ తాతినేని రామారావు ఈ చిత్రానికి సైతం దర్శకత్వం వహిస్తారు. నవయుగ ఫిలిమ్స్ అధినేత, సారథీ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు ఈ ముహూర్తానికి విచ్చేసి ఆశీర్వదించారు.

ముఖ్య పాత్రలలో నాగేశ్వరరావు, జయలలిత, నాగభూషణం, చలం, రమాప్రభ, సూర్యకాంతం, ప్రభాకరరెడ్డి మున్నగువారు నటించిన ఈచిత్రం నవయుగ వారిద్వారా విడుదలవుతుంది. రచన: భమిడిపాటి రాధాకృష్ణ. పాటలు: సి. నారాయణరెడ్డి, సంగీతం; టి. చలపతిరావు కళ జి.వి. సుబ్బారావు. నిర్మాత ఎ. వి. సుబ్బారావు.

సురేష్ కంబైన్స్ వారి "స్త్రీ జన్మ"లో రామారావు, గీతాంజలి

కె. సి. ఆర్. పిలిమ్స్

కె. సి. ఆర్. పిలిమ్స్ అనే నూతనసంస్థ వారు తమ మొదటి ప్రయత్నంగా ఒక సాంఘికాన్ని నిర్మిస్తున్నారు. గ్రహబలం, రాశిబలం, హస్తసాముద్రికం, మానవుని జీవితంపై వీటి ప్రభావం, మూఢనమ్మకాలు, తత్పరిణామాలు మున్నగు అంగాలతో ఈ చిత్ర కథ రూపొందించబడింది.

రంగారావు, నాగయ్య, నాగేష్, శివాజీ గణేశన్, పద్మనాభం, కె. ఆర్. విజయ, రమాప్రభ ఎం. వి. రాజమ్మ నటించిన ఈ చిత్రానికి మాటలు పాటలు ఆత్రేయ కూర్చారు. నిర్మాతలు కె. వెంకటేశ్వరరెడ్డి ఆనందరెడ్డి. కథ దర్శకత్వం శ్రీ గోపాలకృష్ణన్.

శ్రీ విజయలక్ష్మి కంబైన్స్

శ్రీ విజయలక్ష్మి కంబైన్స్ అనే నూతన చలన చిత్ర నిర్మాణ సంస్థవారు మొదటి ప్రయత్నంగా ఒక సాంఘికాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఇందులో ముఖ్య పాత్రలను ఇప్పటి వరకూ రమణమూర్తి చంద్రమోహన్, నాగయ్య, శారద, పండరీబాయి, సూర్యకుమారి విజయలక్ష్మి ఎన్నికైనారు.

ఈ చిత్రానికి శ్రీ కె. ఎస్. ఎస్. శర్మ కథ సమకూర్చుతున్నారు. పాటలు, సంభాషణలు శ్రీ బి. ఎస్. ఎస్. ఆచార్య, దర్శకత్వం బి. ఎస్. ప్రకాశరావు.

ప్రతీకారం

శ్రీ రామకృష్ణ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి ప్రతీకారం అని పేరుపెట్టినట్లు తెలుస్తున్నది.

హరనాథ్, వాణిశ్రీ, శోభనబాబు, సత్యనారాయణ, రాజేశ్వరి, పద్మనాభం ముఖ్యపాత్రలు ధరిస్తున్న ఈ చిత్రానికి ఎం. నాగేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. మాటలు, పాటలు [illegible] నిర్మాత [illegible] రెడ్డి.

పెళ్ళిరోజు

[illegible] వారి పెళ్ళిరోజు చిత్రానికి ఈనెల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకూ మద్రాసులో షూటింగ్ జరిగింది. రామమోహన్, గీతాంజలి, [illegible] కొన్ని దృశ్యాలు [illegible] చిత్రీకరించారు. [illegible] ఈ చిత్రంలో రేలంగి, [illegible] విజయలలిత, [illegible] మున్నగువారు నటిస్తున్నారు.

రచన: [illegible] ఆత్రేయ. నిర్మాతలు: ఎం. ఎస్. శ్రీరామ, [illegible].

విజయపథ్ మూవీస్

[illegible] అనే ప్రసిద్ధ తమిళ నాటకం ఆధారంగా శ్రీ విజయపథ్ మూవీస్

అనే సంస్థ తెలుగులో ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగు జూన్ 30 న మద్రాసులోని శారదా స్టూడియోలో ప్రారంభమైంది.

నిర్మాతలు: సి. వెంకటేశ్వరరావు, ఎస్. ఎస్. భట్.

"జీవిత బంధం"

యువగా ఫిలింస్ పతాకం క్రింద రూపొందుతోన్న "జీవిత బంధం" అను సాంఘిక చిత్రం అక్టోబరు నెలలో విడుదలకు సిద్ధమవుతోంది. కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, విజయలలిత, సూర్యకాంతం, హేమలత రామకృష్ణ, చలం, రాజబాబు ప్రభృతులు నటిస్తోన్న ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, మరియు దర్శకత్వం శ్రీ యం. గోప నిర్వహిస్తున్నారు. కథ, మాటలు, పాటలు: విద్వాన్ కణ్వశ్రీ; సంగీతం: ఘంటసాల; ఛాయ: [illegible]; కళ: రంగారావు; [illegible]: అప్పు; నృత్యం: చిన్ని, సంపత్; ప్రెస్ పబ్లిసిటీ: కృష్ణ; నిర్మాత: ఎస్. [illegible]; స్టూడియో: వాహిని & శారద. యిప్పటికి 7 రీళ్ళు (ఎడిటెడ్ రీళ్ళు) పూర్తి అయింది చిత్రం. ఘంటసాల, సుశీల, ఎస్. జానకి, ఈశ్వరి, జానకి పాడిన 3 పాటలు యిప్పటికి రికార్డు చేయబడినవి. మళ్ళీ షెడ్యూలుప్రకారంగా యీ జూలై నెల 25 వ తేదీన శారదా స్టూడియోలో ప్రత్యేకంగా వేసిన ఒక భవనం సెట్‌మీద కెళ్ళి ఆగస్టు 7 వ తేదీవరకు షూటింగులు జరుపుతారు.

హిందీ చిత్ర వార్తలు

బహారోంకి మంజిల్

మీనాకుమారి నాయిక. ధర్మేంద్ర నాయకుడు. దర్శకుడు యాకోబ్ హసన్‌రిజ్వీ. రిజ్వీ బ్రదర్స్ పేరిట దర్శకుడు, నిర్మాత యాకోబ్ హసన్‌రిజ్వీ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రమిది. త్వరలో లీలా ఫిలింస్‌వారి ద్వారా ఆంధ్రలో విడుదల, సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్.

మేరే హమ్‌దమ్ మేరే దోస్త్

కేవల్‌జిత్ ప్రొడక్షన్సువారి వర్ణచిత్రం మేరే హమ్‌దమ్ - మేరే దోస్త్ చిత్రం షూటింగ్ ఇటీవల బొంబాయిలోని కర్దార్ స్టూడియోలో ప్రారంభమైంది. నిర్మాత కేవల్‌కుమార్: ధర్మేంద్ర, శర్మిలా ఠాగూర్, రెహమాన్, ముంతాజ్, అచలా సచ్‌దేవ్, స్నేహలత, సంతోష్ కుమార్, ఓం ప్రకాష్, నిగార్ సుల్తానా మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ అమర్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.

మంజ్లీ దీదీ

శరత్ నవల ఆధారంగా హేమంత కుమార్ నిర్మించబోతున్న నూతన చిత్రం మంజ్లీదీదీకి చిత్రీకరణ సన్నాహాలు జరుగుతున్నాయి. మీనాకుమారి, ధర్మేంద్ర, లలితాపవార్, బిపిన్‌గుప్తా, లీలాచిట్నిస్, దేవకీసేన్ మున్నగువారు నటించే ఈ చిత్రానికి హృషికేశ్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తారు.

కన్యాదాన్

రైజాన్ ప్రొడక్షన్స్‌వారు "కన్యాదాన్" అనే చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించబోతున్నారు. దీనిలో నాయిక పాత్రను ఆశాపరేఖ్ ధరిస్తున్నది. నిర్మాత: రాజేంద్ర భాటియా, దర్శకత్వం: మోహన్ సైగల్.

రజతోత్సవ చిత్రనిర్మాత నసీర్ హుస్సేన్

ప్రముఖ హిందీ చలనచిత్ర దర్శక నిర్మాత నసీర్‌హుస్సేన్ ఇంగ్లీష్ పర్షియన్ భాషలలోను, తత్వశాస్త్రంలోను ఎం. ఏ. పట్టా పొందిన విద్యావంతుడైనే సంగీతం బాల్యమునుండి తెలియును. విదేశాంగ శాఖలో చేరవలసినదిగా ఒకప్పుడు మాస్కోలో ఇండియా రాయబారిగా పనిచేసిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సలహాయిస్తే, ఆయన తన మామ మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను సంప్రదించారు. ఆయన వద్దన్నారు.

అప్పుడు ఫిలిం రంగంలో చేరారు. ఆయన సినీ గురువు ఎస్. ముఖర్జీ. పది చిత్రాలకు నసీర్‌హుసేనే రచయిత. ఆరు చిత్రాలకు దర్శకుడు. నాలుగు చిత్రాలకు నిర్మాత. ఆయన నిర్మించిన తుంసా నహీ దేఖా, దిల్ దేకే దేఖో, జబ్ ప్యార్ కిసీసే హోతాహై, ఫిర్ వోహీ దిల్ లాయాహూ చిత్రాలు పూర్తిగా వినోదాత్మకాలు ఒక తీసీ మంజిల్ క్రైమ్ చిత్రం, అన్నీ రజతోత్సవాలు చేసుకొన్నాయి.

నసీర్ హుసేన్ నిర్మించిన కొత్త చిత్రం బహారోంకె సపనే భారత ప్రజల ప్రస్తుత స్థితిగతుల ప్రతిబింబం. విద్యాధికుడైన నిరుద్యోగి జీవితంలోని కష్టనిష్ఠూరాలను ఎలా ఎదుర్కొన్నాడో, పేద ధనిక వర్గాల మధ్య అనివార్యమైన సంఘర్షణను కొన్నిరాజకీయ వర్గాలు ఏవిధంగా స్వార్థానికి ఉపయోగించి విధ్వంసనకు, విద్వేషాలకు దారి తీసినదీ ఈ చిత్రంలో వివరించారు.

హింసాత్మక చర్యల దుష్ఫలాన్ని స్పష్టీకరించారు.

ఏనాడో కాలేజీలో చదువు కొంటూ విశ్వవిద్యాలయం నిర్వహించిన కథల పోటీకై వ్రాసిన ఈ కథను చివి ఎస్. ముఖర్జీ నిరుత్సాహ పరిచినా, చివరకు దీనినే చిత్రంగా నిర్మించాలను కున్నాడు.

"ఎక్కడో అటకమీద దొరుకుతుందని ఫైల్ వెదికి తీయవలసివచ్చింది, ఈ కథనే చిత్రంగా నిర్మిస్తానని ఆయన అన్నప్పుడు" అంది ఆయన సతీమణి.

'బహారోం కె సపనే' చిత్రంలో ఆశాపరేఖ్

ఎడింబరో ఉత్సవంలో భారతీయ ఫిలిములు

ఎడింబరో, జూలై 19

ఆగస్టు 20 న ప్రారంభమయ్యే ఎడింబరో ఉత్సవంలో 33 దేశాలనుండి వచ్చిన 250 ఫిలిములను చూపిస్తారు. ఉత్సవం మూడు వారాలు జరుగుతుంది. మొదటి రెండు వారాలు ఫిలిమ్ ప్రదర్శనలు జరుగుతాయి. ఆయా దేశాలనుండి వచ్చే విద్యార్థులకి ఫిలిములను ఒక వారం రోజులు చూపిస్తారు.

ఉత్సవంలో చూపించే భారతీయఫిలిములు [illegible], ది ఛాలెంజ్ ఆఫ్ ఎవరెస్ట్ తదితర డాక్యుమెంటరీలు.

ఉత్సవంలో చూపించే ఫిలిమ్ లన్నిటికి యోగ్యతా పత్రాలు లభిస్తవి. ఉత్తమ చిత్రాలుగా నిర్ణయించే 20 ఫిలిములకు డిప్లొమా ఆఫ్ మెరిట్ లభిస్తుంది.

త్వరలో [illegible] 'తమ్ముడి కుటుంబం'లో విజయలక్ష్మి, రామారావు

ఈయేడు చలన చిత్రాలకు అదనపు బహుమతులు

చలన చిత్రాలకు జాతీయ బహుమతుల ప్రదానానికి సంబంధించిన నిబంధనలను కేంద్రం సవరించారు. లోగడ లేని కొత్త బహుమతులు కొన్నిటిని ఇకనుండి ఇవ్వబోతున్నారు.

తొలి చిత్రాన్ని నిర్మించినవారిలోనూ, చిత్ర నిర్మాణంలో సరికొత్త ప్రయోగాలు చేసినవారిలోనూ అగ్రగణ్యులకు బహుమతులిస్తారు. కథాచిత్రాల విభాగంలో, కథా రచయితలలోనూ, లేదా చిత్ర కథా రచయితలలోనూ ఉత్తములుగా ఎన్నికైనవారికి, మొట్టమొదటిసారిగా 2,500 రూపాయల బహుమతి ఇవ్వబోతున్నారు.

ఇకనుండి కథాచిత్రాలు, డాక్యుమెంటరీలు, విద్యా విషయక చిత్రాలు, బాలల చిత్రాలు, ప్రయోగాత్మక చిత్రాలు - అనే అయిదు రకాల చిత్రాలకు బహుమతులు లభిస్తాయి. కథాచిత్రాలలోనే ఏదైనా [illegible] ఆధారంగానిర్మించినవి చరిత్రాత్మకాలు దేశ సమైక్యతకు, ప్రజలలో భావ సమైక్యతకు దోహదం చేసేవి. బహుమతి ఉన్నతమైన జాతీయ సాంఘిక ప్రయోజనాలకోసం నిర్మించినవి, కుటుంబ నియంత్రణ ప్రచారానికి ఉపయోగపడే చిత్రాలను, బహుమతులకు [illegible] ఎంపికచేస్తారు.

'మూగజీవులు' చిత్రంలో ప్రసన్నలక్ష్మి

లండన్‌లో భారతీయ రంగు ఫిలిమ్‌ల ప్రదర్శన

ఫిల్మేనియా సొసైటీ ఆధ్వర్యాన భారతీయ రంగు ఫిలిములను లండన్‌లో వారం రోజులు ప్రదర్శిస్తున్నారు. బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయులూ, పాకిస్తానీలకోసం ప్రత్యేక ఫిలిమ్ ప్రదర్శనలను ఏర్పాటుచేసే రెండు సంస్థలలో ఒకటి ఫిల్మేనియా. బ్రిటన్‌కు భారతీయ ఫిలిములను అందజేసే సంస్థలలో ఒకటైన డీలక్స్ ఫిలిమ్స్ సహకారంతో సాక్ దిల్ అవాజ్, మేరే మెహబూబ్, హిమాలయా కీ గోద్ మెన్, గుమ్‌నామ్, ప్యార్ మొహబ్బత్ ఫిలిములను ప్రదర్శిస్తున్నారు.

స్కాలా థియేటర్‌లో, ప్రతి ఆదివారమూ ప్రదర్శనలను నిర్వహిస్తుంది ఫిల్మేనియా. ఇండియా ఫిలిమ్ సొసైటీ ప్రతి ఆదివారమూ భారతీయులూ, పాకిస్తానీ వినోదానికి హర్ మెజెస్టీస్ థియేటర్‌లో ఫిలిమ్ ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుంది.

అమెరికా - చైనా రాయబారాలు

(3 వ పేజీ తరువాయి)

ఈ ఒడంబడిక అధికార పూర్వకంగా రికార్డులో వ్రాయబడిందని అన్నారు. ఫ్రాన్స్ సోయిర్ పత్రికా విలేకరి యుజెని మానోని ఇవి ఎక్కడ జరిగిందో ఆ ప్రదేశాన్నికూడా పేర్కొన్నారు. అండే వార్సా సమావేశాలలో జరిగిందని వ్రాశారు.

ఈ వాస్తవాల దృష్ట్యా అమెరికా చైనా రాయబారాల మధ్య జరిగే సమావేశాలు వెంటనే పెకింగ్‌లో సోవియట్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలు పదునుగా ఎందుకు జరుగుతున్నాయో స్పష్టమైంది. ఈవిధంగా ఈ రెండూ ఒకే పర్యాయం జరగడం మావో ముఠా సోషలిస్టు శిబిరానికి ద్రోహం చేసేమార్గంలో మరింత ముందుకు పోవ నిర్ణయించుకున్నదని, ముఖ్యంగా వియత్నాం ప్రజా పోరాటాన్ని కుంటుపరచ చేయనిస్తున్నదని తెలియచేస్తూవుంది. పెకింగ్ విచ్ఛిన్నకుల సోవియట్ వ్యతిరేక ప్రచారంవల్ల ప్రధాన ఫలితం, వియత్నాంవీర ప్రజలకు సోవియట్ యూనియన్ ఇచ్చే సహాయానికి ప్రతిబంధకాలు కల్పించడమని, అన్యాయపూరితమైన యుద్ధాన్ని ఇంకా విస్తృతం చేసేందుకు అమెరికాలోని అత్యంత దురాక్రమణ వర్గాల పరిస్థితిని బలపరచడమని ప్రపంచ పత్రికలు వ్రాస్తున్నాయి.

అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ సింగపూర్ విలేకరి యస్. కార్నో చెప్పినట్లు, చైనా అమెరికా ఉద్యోగుల మధ్య దౌత్య సంబంధాలు నాలుగేళ్ళుగా [illegible] తెలిసిన దానికన్నా విస్తృత ప్రాతిపదికపైన కొనసాగుతున్నాయి.

మరో మాటలో చెప్పాలంటే వాషింగ్టన్, పెకింగ్‌ల మధ్య రాయబారుల సమావేశాలు [illegible] ఇతర రహస్య సంబంధాలు పెకింగ్-వాషింగ్టన్‌ల మధ్య ఉన్నాయని దీని భావం.

ఆ విధంగా మావోయిస్టు ముఠా [illegible] వాస్తవంగా చేసే తీరులు [illegible]. పెకింగ్ నాయకులు అమెరికాను [illegible] సంబంధాలను నడపటం [illegible]. అమెరికా [illegible] వాదానికి వ్యతిరేకంగా "పెకింగ్ పత్రికలు" [illegible] ప్రకటించుతూ [illegible] కొనసాగుతున్నాయి.

([illegible])

రేడియో

సోమవారం - జూలై 24

శక 1889 ★ శ్రావణ 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. భక్తి రంజని, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె; 7.30 సంస్కృత పాఠము: 7.45 సంగీత శిక్షణ ([illegible]): 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 హైదరాబాద్ వలె: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 చిత్రతరంగిణి: 1.30 ఆం. వా; 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 వాద్య సంగీతం; 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ప్రకటింపబడును; 6.30 వంటసీమలు; 7.00 తె. వా: 7.15 గాంధీకి ఆత్మకథ పఠనము: 7.30 హైదరాబాద్‌వలె; 7.45 లలిత సంగీతం: 8.00 విశ్వవిద్యాలయాలకు; 8.30 ఢిల్లీనుండి రిలే; 8.45 సుబ్బ సంగీత్; 8.50 ఈ రోజు పార్లమెంటు; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 హైదరాబాద్‌వలె; 10.30 ఆం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళధ్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా. 7.15 తె. రాజలక్ష్మి - గాత్రం; 7.30 సంస్కృత పాఠము: 7.45 కర్ణాటక సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వి. అంకయ్య - గాత్రం: 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 క్లారినెట్; 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, క్లారినెట్: 2.10 హైస్కూళ్ళకు, 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలితసంగీతం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఉర్దూ (హైదరాబాద్ - కడపలు మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 ఆత్మకథ; 7.30 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష; 7.45 రసతరంగం; 8.00 విశ్వవిద్యాలయాలకు; వి. రిలే; 8.30 ఢి. రిలే: 8.40 చిత్రసీమ; 8.50 ఈరోజు పార్లమెంటు; 9.00 ఆం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 మృత్యు-హేల నాటిక; 10.30 ఆం. వా: 10.35 హిం. వా; 10.40 జనగణమన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 1.00 [illegible]; 1.10 ఉ. వా: 2.20 సుగమ సంగీత్; 2.30 [illegible]; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ శ్రోతలకు; 8.30 [illegible]; 9.00 సంగీత శిక్షణ; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూ కార్యక్రమం; 10.00 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం; 6.40 బజారుధరలు; 6.45 సంగీతామృతం; 7.00 తె. వా: 7.15 [illegible]; ఎ. నారాయణ అయ్యర్; 7.30 వయోలిన్; 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ [illegible]; 1.00 ఆంగ్లం; 1.30 ఆం. వా 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై గూడా)

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ [illegible]; 6.15 విరామ సంగీతం: 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు; కార్యక్రమ వివరణ; 6.45 [illegible] కవి కృతులు; 7.00 తె. వా: 7.15 [illegible]; 7.30 గీత మాలిక; 8.00 ఆంగ్లం; 8.15 వాద్య సంగీతం: 8.30 ఢిల్లీ రిలే; 8.45 విరామసంగీతం; 8.50 ఈరోజు పార్లమెంటు; 9.00 ఆం. వా. 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 నాటిక: హై. రిలే; 10.30 ఆం. వా; 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

బస్తీ మే సవాల్

[illegible] బస్తీమేసవాల్ అన్న చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీ ఎస్. డి. [illegible] దర్శకత్వాన ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ చిత్రాన్ని విజయ పిక్చర్స్‌వారు విడుదల చేస్తున్నారు.

కేరళ మార్క్సిస్టులలోని అరాచక శక్తులకు శ్రీ నంబూద్రిపాద్ హెచ్చరిక

అసెంబ్లీలో అల్లరిచేసిన 8 మంది సస్పెన్షన్

తిరువనంతపురం, జూలై 22

కేరళ అసెంబ్లీ భవనం ప్రేక్షకుల గ్యాలరీలో నిన్న అల్లరిచేసిన మార్క్సిస్టు పార్టీ సభ్యులు 8 మందిని పార్టీనుంచి సస్పెండ్ చేస్తూ కేరళ మార్క్సిస్టు కమిటీ కార్యనిర్వర్గం తీర్మానించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ స్వయంగా నిన్న శాసన సభలో ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీ సభ్యులు కొందరు శాసన సభ ప్రేక్షకుల గ్యాలరీలో 'విప్లవం వర్ధిల్లాలి' 'మాకు బియ్యం కావాలి' అంటూ నినాదాలిచ్చి, అల్లరి చేశారన్న వార్త తెలిసిన వెంటనే, రాష్ట్రకమిటీ కార్యదర్శివర్గం సమావేశమై, వారిని సస్పెండ్ చేస్తూ నిర్ణయించినదని, పార్టీనుండి ఎందుకు బహిష్కరించకూడదో సంజాయిషీ చెప్పాలని కూడా వారికి నోటీసులు జారీ చేసినదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

రాష్ట్రంలో అరాచకం సృష్టించి, ప్రజల ఐక్యతను దెబ్బతీయడానికి ఏ పార్టీ సభ్యులు ఎవరు ప్రయత్నించినప్పటికీ తీవ్ర చర్యలు తీసుకొనగలమని శ్రీ నంబూద్రిపాద్ హెచ్చరించారు.

మార్క్సిస్టు పార్టీనుండి మాజీ పార్లమెంటు సభ్యుని సస్పెన్షన్

తిరువనంతపురం, జూలై 23

మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ యస్. సి. శేఖర్‌ను మార్క్సిస్టుపార్టీ నుండి సస్పెండ్ చేశారు.

తిరువనంతపురం సమీపంలోని బలరామపురంలో గురువారంనాడు వాహనాలను ఆపివేయటం వల్ల ఏర్పడ్డ పరిస్థితి ఎదుర్కొనుటలో ఆయన అనవసరంగా ప్రవర్తించినాడని అందు ఫలితంగా సస్పెండ్ చేయటం జరిగిందని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పార్టీనుండి ఎందుకు బహిష్కరించకూడదో కారణం తెలుపవలెనని శ్రీ శేఖర్‌ను కోరినట్లు ప్రతినిధి చెప్పారు.

కేరళ ముఖ్యమంత్రికి ఆహారశాఖ బదలాయింపు నిరాకరణ

ప్రభుత్వ సమన్వయకమిటీచే

తిరువనంతపురం, జూలై 22

కేరళ మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరిని ఆమె నిర్వహిస్తున్న ఆహార శాఖ నుండి తప్పించి, ఆ శాఖను ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్‌కు ఇవ్వాలని కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వ విధాన నిర్ణాయక సమన్వయ కమిటీ నిన్న రాత్రి ఆహార పరిస్థితిపై జరిపిన చర్చలలో ఆ కమిటీ కన్వీనరు శ్రీ అజిగోడన్ రాఘవన్ (మార్క్సిస్టు) చేసిన సూచనను సమన్వయ కమిటీ తిరస్కరించింది.

ఆహారశాఖను ముఖ్యమంత్రి నిర్వహించాలని నిన్న సాయంత్రం కేరళరాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యవర్గం చేసిన ప్రకటనలో తెలియజేసింది.

తాను చేసిన వాగ్దానం మేరకు కేరళకు ఆహార ధాన్యాలు సరఫరా చెయ్యటంలో కేంద్రం విఫలమైనందున, రాష్ట్రంలో ఆహార పరిస్థితి తీవ్రంగా వుందని చెప్పడానికి, అవసరమైన ఆహార ధాన్యాలను పంపవలసిందిగా కోరడానికి జూలై 31 న కేంద్రం వద్దకు ఇం. ఎం. ఎస్. నాయకత్వాన అఖిలపక్ష ప్రతినిధి వర్గం రాయబారం వెళుతుందని శ్రీ రాఘవన్ పత్రికల వారితో చెప్పాడు.

కేంద్రం నుండి కేరళకు అవసరమైన ఆహార ధాన్యాలు రాబట్టడానికి ఐక్య ప్రజాందోళనకు ప్రజలను సమాయత్తం చెయ్యాలని కూడా కమిటీ అభిప్రాయపడింది.

భూమిసమస్యపై చర్చను తీసుకుని, వచ్చే సమావేశంలో ఆ సమస్యను పరిశీలించాలని, చర్చను వాయిదా వేసింది.

[illegible] కమ్యూనిస్టులు వ్యతిరేకంగా ఆగస్టు 9 న స్వాతంత్ర్యపోరాట సంగ్రామ [illegible] దినోత్సవం జరుపుకున్నారు.

నగరంలో నేటిసినిమాలు

దుర్గాకళామందిరం	ఉమ్మడి కుటుంబం
అలంకార్	డాక్టర్ చక్రవర్తి
రాజకుమారి	దేవుని గెలిచిన మానవుడు
శ్రీ సరస్వతి	[illegible]
దీప్ మహల్	[illegible] హాంగ్‌కాంగ్
శ్రీనివాస	కాలచక్రం
విజయా	మమత
ఈశ్వర్ మహల్	[illegible]
వినోదా	[illegible]
మారుతి	[illegible]
రామా	శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న
జైహింద్	చదరంగం
నవరంగ్	Istambul Orders To Kill
లీలా	[illegible]
లక్ష్మి	సాక్షి
దుర్గామహల్ (పటమట)	మురళీకృష్ణ

కేరళలో పాఠశాలల మూసివేత

సోమవారం నుండి మూడురోజులపాటు

తిరువనంతపురం, జూలై 22

లోయర్ ప్రాథమిక విభాగం మినహా రాష్ట్రంలోని విద్యాసంస్థలన్నింటినీ జూలై 24 (సోమవారం) నుండి 3 రోజులపాటు మూసివేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినట్లు ఒక ప్రభుత్వ అధికార ప్రకటన వెలువడింది.

బియ్యం కావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు గత మూడురోజులుగా తరగతులకు హాజరుకాని విషయం పాఠకులకు విదితమే.

కేరళలో ప్రజలచే బియ్యం స్వాధీనం

తీవ్రరూపం దాల్చిన ఆహార పరిస్థితి

కాలికట్, జూలై 22

కేరళలో కన్ననూర్ జిల్లా పెరుంబావో ప్రజలు నిన్న 32 బస్తాల బియ్యం మోసుకుపోతున్న లారీని ప్రజలు ఘెరావో చేసి, ఆ బియ్యాన్ని కిలో 1 కి రు 2 లు చొప్పున ప్రజలకు అమ్మించారు.

కన్ననూరులోని మరొక బియ్యం లారీనికూడా స్థానిక ప్రజలు ఘెరావో చేశారు. అయితే సకాలంలో పోలీసులువచ్చి, ఈ బియ్యం ఒకరేషన్ షాపుకు సరఫరా చేయవలసినదని చెప్పగా, ప్రజలు ఆ లారీని వదలిపెట్టారు.

కాలికట్‌లో నిన్న 30 బస్తాల బియ్యపు మోపును వెళుతున్న లారీని ప్రజలు అం చేసి, 8 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకొన్నారని, పోలీసులు వచ్చేసరికి ఆ లారీ వరారై పోయినదని తెలుస్తున్నది.

పోలీసులు ఒక వ్యక్తివద్ద నుంచి బస్తా బియ్యాన్ని మాత్రం వశపరచుకొన్నారు. ఈ ఘటన కాలికట్‌లోని మిమున్‌బజారులో జరిగింది.

మరొక మూడు బియ్యపు లారీలను 200 మంది ప్రజలు ఘెరావో చేశారు. దానిలో ఆలారీలు బియ్యాన్ని విసుగుతిచేయ కుండానే, వెళ్ళిపోయాయి.

ఇలాంటి ఘటనలు ఇంకా మరికొన్ని నగరంలో జరిగాయి. దీనితో, మార్కెట్లు నుండి బియ్యం మటుమాయమైపోయాయి. కిలో 1 కి రు 3.50 లు మొదలుకొని, రు 4.00 ల వరకు మార్కెట్లలో బియ్యం ధర వుంది.

విద్యార్థుల సమ్మెలు

కేరళలో తీవ్రమైన ఆహార సమస్యపట్ల నిరసన తెలుపుతూ వివిధ కేంద్రాలలో విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరుపుతున్నట్లు వార్తలు అందుతున్నాయి.

షొరనూరులోని మార్క్సిస్టుపార్టీ కార్యాలయంపై కేరళ స్టూడెంట్స్ యూనియన్‌కు చెందిన విద్యార్థులు నిన్న దాడిజరిపి, పార్టీ జెండాను చించివేసినట్లు తెలుస్తున్నది.

తరువాత ఆ ప్రదర్శనలో విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలతో ఘర్షణ పడారు. ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేశారు. దానిపై విద్యార్థులు పోలీసు స్టేషన్‌పై ఘెరావో జరిపారు. తరువాత పోలీసులు విద్యార్థులను వదలి పెట్టారని వార్తా నం చేశారు. స్థానిక పాఠశాలలో జరిగిన ఎన్నికలలో 7 గురు కేరళ స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధులూ, ఒకవిద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధి ఎన్నికయ్యారు.

కాలికట్‌లో విద్యార్థుల ప్రదర్శన

ఆహార ధాన్యాలకోసం

కాలికట్, జూలై 22

పట్టణంలోని కొన్ని ప్రాథమికపాఠశాలల విద్యార్థులు ఆహారం కావాలని కోరుతూ నేడు ప్రదర్శన జరిపారు. వారు రెండు ప్రభుత్వ రవాణా బస్సులను నిలిపి చక్రాల్లో గాలి తీసినారు. పోలీసులు రాగానే వారు పారిపోయారు.

పట్టణంలో నిన్న జరిగిన ఘెరావ్ సందర్భంగా ఆరుగురు వ్యక్తులు అరెస్టు చెయ్యబడ్డారు.

కాలికట్ మార్కెట్లు నుండి, గ్రామీణ ప్రాంతాలలోను బియ్యం పూర్తిగా మాయమయ్యాయి.

హైదరాబాద్‌లో వార్తా పత్రికల సంపాదకుల సభ

స్వాగతసంఘం కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జూలై 20

అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ ఆగస్టు చివరివారంలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ ఘటనలు

మంత్రి వివరణ

హైదరాబాద్, జూలై 21

మే 11 వ తేదీన కొత్తగూడెంలో వున్న కొత్తగూడెం ఎరువుల కర్మాగారంలో జరిగిన ఘటనలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర సహకార కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసన సభకు తెలియజేశారు.

నేటి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సత్యనారాయణరాజు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఇలా చెప్పారు: ఒక ఏరియా పోర్‌మన్ 'రిమూవల్ స్టేషన్‌లో ఎందుకు వున్నావని పోస్ పోరెక్ యూనిట్ రిమూవల్ సిగ్నల్‌మెంటు అసిస్టెంట్ సూపరింటెండెంటును ఆ ఘటన జరిగిన రోజున ప్రశ్నించటం జరిగిందనీ. ఆ పోర్‌మన్ ఫెర్టిలైజర్స్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఎలక్ట్రిక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూడాను ఇది అధికారికి, ఉద్యోగుల మధ్య వాగ్వాదం. ఆ అధికారి ఏరియా పోర్‌మన్‌ను కొట్టడానికి దాని తీసిం దన్నారు. ఆ ఏరియా పోర్‌మన్‌పై మరో సాంకేతిక అధికారి కూడా దౌర్జన్యం చేసినట్లు ఆరోపించబడింది. ఈ ఘటన చూసిన కార్మికులు ఆక్రోశించారు. కార్మికులు రావటాన్ని చూసిన అధికారులు సమీపంలోని హౌసింగ్ కాలనీలోనికి పరుగెత్తారు. లోపలికి ఎవరినీ ప్రవేశించనీయవద్దని వాచ్‌మన్‌కు ఆదేశించారు. తమ యూనియన్ కార్యదర్శికి అధికారులు క్షమాపణ చెప్పుకోవాలని పికెటింగ్ చేస్తూ కార్మికులు కాలని ద్వారాన్ని ముట్టడించారు. జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు, లేబర్ యూనియన్ అధ్యక్షులు, కంపెనీ మేనేజిమెంటు ప్రతినిధి కృషిఫలితంగా అప్పాయింట్ మెంటు ఇవ్వటానికి పరిశీలిస్తామని [illegible] తెలియజేయటంతో ఆ గొడవ ముగిసింది.

ఈ ఘటన ఫలితంగా కొంతమంది సాంకేతిక ప్రవీణులు ఫ్యాక్టరీని వదలి వెళ్ళారని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

గూడూరులోని ప్రభుత్వ సిరామిక్ ఫ్యాక్టరీ, గ్లాస్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌లోని తోళ్ళ పరిశ్రమను చిన్న తరహా పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు మార్పిడి జరిగిందని పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి చెప్పారు. ఈ విభాగాలను ఇంకా సమర్థవంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ పునర్నిర్మాణం జరిగిందన్నారు.

అధిక ఆహారోత్పత్తిని సాధించే నిమిత్తం రాష్ట్రంలోని పిలిం పాడి మోలకు సరఫరాచేసే విత్తనాల్లో కల్తీ జరగలేదనీ ఈ సంవత్సరంనుండి పెరాలిన్ విత్తనాల్లో కల్తీ నిర్ధారించినట్లు ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1967 మార్చి 31 వ తేదీనాటికి 104 ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, 3 అపెక్స్ సహకార సంఘాలు వున్నాయని పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు తెలియజేశారు.

శ్రీ పాపిరాజు అడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ పశ్చిమగోదావరి జిల్లా కైకారంకు చెందిన శ్రీ రాజానుకుం లక్ష్మణస్వామి 1967 మే 9 వ తేదీన భీమవరం అమెరికన్ ఆస్పత్రిలో మరణించారని ముఖ్యమంత్రి చెప్పారు. ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారని చెప్పారు.

హోం మంత్రికి ఆయన సోదరుడు పంపిన పెటిషన్ అందిందనీ, ఆ పెటిషన్ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుకు పంపారనీ. దర్యాప్తు జరిపి వివరమైన నివేదిక పంపమని రాశామనీ, నివేదిక ఇంకా అందలేదని చెప్పారు.

వాంతి ట్రాన్స్‌పోర్టు అధికారులు స్టేట్ ట్రాన్స్‌పోర్టు అధికారులు మోటార్ వాహనాల చట్టంలోని నిబంధనలను పాటించాలని ప్రకారమే రూట్ పర్మిట్లు మంజూరు చేస్తున్నారని శ్రీ [illegible] ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

160 కిలోమీటర్లకు మించిన దూరం వున్న రూట్లకు [illegible] ట్రాన్స్‌పోర్టు అధికారులు మంజూరు చేశారన్నారు.

1166 లో సాధ్యమైనంత, ఏజెన్సీ ప్రాంతాల మధ్య తాత్కాలిక పర్మిట్లను స్టేట్ ట్రాన్స్‌పోర్టు అధికారులు మంజూరు చేయలేదన్నారు. 1166 లో అమలాపురం, కాకినాడల మధ్య రెండు తాత్కాలిక పర్మిట్లు ఇవ్వబడ్డాయని చెప్పారు.

ఫ్రాన్సులో రెండు భిన్న ధోరణులు

ప్యారిస్, జూలై 22

ఫ్రాన్సులో ఆగస్టు 15 న జరుగుతున్న జాతీయ ఫ్రాంకోఫోన్ అధ్యక్షుడు [illegible] ముందున్న రెండు ప్రధాన సమస్యల మధ్య కూడా తప్పక రానున్నాయని. అందులో ఒకటి స్నేహపూర్వక వ్యాపారాన్ని బలపర్చేదిగా వుంటుందని, రెండవది గాంధియా ఆదర్శాలపై ఆధారపడిన రాజకీయ సమాజాన్ని కోరేదిగా వుంటుందని తెలుస్తున్నది.

ప్రొఫెసర్ హాలు హుమాయూన్ కబీర్ ప్రతిపాదిస్తున్న మధ్యేమార్గం ద్వారా స్నేహపూర్వక వ్యవస్థను బలపర్చారు. కాగా, మహారాష్ట్ర భారతీయ ఫ్రాంకోఫోన్ నాయకులు శ్రీ [illegible] ప్రతిపాదిస్తున్న మహారాష్ట్ర పునాదులపై సామాజిక సామరస్యాన్ని బలపర్చారు.

బొంబాయిలో సిటిజన్‌కు చెందిన ఒక మిలిటెంటుకు చెందిన 3 వేల రూపాయలను మొన్న ఎవరో దొంగిలించారు.

సత్వరమే సాగర్ క్రస్టుగేట్ల నిర్మాణం

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ అభిప్రాయం

హైదరాబాద్, జూలై 22

ప్రస్తుత దశలో నాగార్జునసాగర్ క్రెస్టుగేట్లను నిర్మించటం అత్యవసరం గనుక, ఆ నిర్మాణం పనిని సత్వరం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ ఈరోజు అభిప్రాయపడింది.

శాసనసభ భవనంలోని కమిటీ హాలులో జరిగిన ఈ సమావేశం మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాల వకటనదృష్ట్యా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్యను చర్చించినట్లు తెలుస్తోంది.

శాసన సభలోని ఇతర పార్టీల నాయకులను కూడా ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

"తాత్కాలికంగా ఆంధ్రకు 264 శతకోటి ఘనపుటడుగుల నీటిని కేటాయించిన కేంద్ర నిర్ణయానికి అనుగుణమైనదిగా క్రెస్ట్‌గేట్ల నిర్మాణం" అని ఈ సమావేశం అభిప్రాయపడింది.

పబ్లిక్ వర్క్సుశాఖ రెండవ కార్యదర్శి శ్రీ ఎ కృష్ణస్వామి, పి. డబ్ల్యు. డి. శాఖ అడిషనల్ కార్యదర్శి చీఫ్ ఇంజనీర్ అయిన శ్రీ జి. ఎ. నరసింహారావు కూడా ఈసమావేశానికి హాజరయ్యారు.

"ఎటువంటి జాప్యం లేకుండా క్రెస్టుగేట్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని. ఈ సమావేశం అభిప్రాయపడింది" అని కాంగ్రెస్ శాసనసభ పార్టీ ప్రతినిధి పత్రికల వారితో అన్నారు.

సాగర్ నిర్మాణానికి పత్తి బంధకాలు తొలగించాలని ప్రధానికి పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 22

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయుటంలో ఏవిధమైన అవరోధాలు లేకుండా, పనిని ఇందిరా గాంధీ మైసూర్ మహారాష్ట్రలనుసమ్మతిచెయ్యాలని కోరుతూ కొంత మంది ఇతరరాష్ట్రాల సభ్యులతో సహా 36 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానికి మెమోరాండం అందజేశారు.

ఈ మెమోరాండంపై సంతకాలు చేసిన వారిలో ఇద్దరు మైసూరు, మహారాష్ట్ర సభ్యులుకూడా వున్నారు.

ఒరిస్సా, గుజరాత్, మద్రాసు, కేరళ, ఢిల్లీ సభ్యులు ఈ మెమోరాండంపై సంతకాలు చేశారు.

తగినంత ఆర్థిక సహాయం లేకపోయి నందున ఇప్పటికే పూర్తికావలసిన [illegible] అయి ఆయొప్పటి పనికి కాలం వృధా అయ్యిం

కె.సి. కెనాల్ మరమ్మత్తు పనులకు శ్రీ ఈశ్వరరెడ్డి రాయబారం

న్యూఢిల్లీ, జూలై 21

ఆంధ్ర పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి యడవల్లి కేంద్ర నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ కె. యల్. రావును కలుసుకొని. కె. సి. కెనాల్‌ను తుంగభద్ర ప్రాజెక్టుతో అనుసంధానం చేయాలని కోరారు. ఆ కాలువ శిథిలమై [illegible] పనిచేస్తున్నట్లు వివరించారు.

మంత్రి ఈ పరిస్థితిపట్ల తమ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తుంగభద్ర కంటే 30 సంవత్సరాలు ముందు నిర్మించబడిన కె సి కాలువ ఏమైనాలో యిలా జరగటం చాలా ఆశ్చర్యంగా వుందని, ఇతర కాలువలకంటే దానికి సర్వ ప్రాధాన్యత యివ్వటం అవసరమని, ఏది యేమైన యీ విషయంపై తగిన [illegible] త్వరలో తగిన ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. (వి. ప

లక్ష్మీపతిశాస్త్రి సత్యాగ్రహం విరమణ

మచిలీపట్నం, జూలై 22

డిపోలకు మంచి బియ్యాన్ని విడుదల చేయుటకు జిల్లా పౌరసరఫరాల అధికారి వాన్యం కొనుగోలు చెయ్యటానికి ఉత్తర్వు చేసిన ఫలితంగా మంచి బియ్యాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం చేస్తున్న శ్రీ పెమ్మరాజు లక్ష్మీపతి శాస్త్రి తన సత్యాగ్రహాన్ని విరమించారు.

బియ్యాన్ని విడుదల చేసేందుకు మిల్లర్లు తిరస్కరించిన పక్షంలో తక్షణం బియ్యాన్ని తనిఖీ చేసేందుకు సిబ్బందిని నియమించమని పౌరసరఫరాల అధికారి ఆదేశించారు.

వని, సకాలంలో తగిన సహాయం యిచ్చి వుంటే, ఈనాటికే 22 లక్షల ఎకరాలు నాగులోకి వచ్చి, ప్రస్తుతం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్న బియ్యంకంటే ఎక్కువ బియ్యమే ఉత్పత్తి జరిగేదని సభ్యులు తమ మెమోరాండంలో పేర్కొన్నారు.

పశ్చిమాసియా సమస్య తిరిగి భద్రతా సంఘానికి నివేదన

జనరల్ అసెంబ్లీలో ప్రతినిధులు ఇజ్రాయిల్ బలాల ఉపసంహరణను కోరుతున్నప్పటికీ, సామ్రాజ్యవాదుల ఒత్తిడి వల్ల అది నెగ్గలేదని ఆండ్రీ గ్రోమికో వివరణ

ఐరాస, జూలై 21

పశ్చిమాసియా సమస్యను తిరిగి భద్రతా సంఘానికి నివేదిస్తూ, ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడింది.

ఈ ప్రత్యేక సమావేశంలో ఇజ్రాయిల్ దురాక్రమణకు ఏదో ఒక రూపంలో అంగీకరించిన దేశాల సంఖ్య, ఇజ్రాయిల్ దురాక్రమణ బలాల ఉపసంహరణను డిమాండు చేసిన దేశాల సంఖ్య అత్యధికంగా వుందని సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం చర్చలను సమీక్షిస్తూ ముగింపు సమావేశంలో పేర్కొన్నారు.

అరబ్బులపట్ల శత్రుత్వ వైఖరి అవలంబించిన సామ్రాజ్యవాద శక్తులు, ముఖ్యంగా అమెరికా ఇజ్రాయిల్ కొమ్ముకాస్తూ, ప్రదర్శించిన తీవ్ర ప్రతిఘటనవల్ల జనరల్ అసెంబ్లీ ఎలాంటి నిర్ణయం చేయలేకపోయిందని ఆయన వివరించారు.

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం వద్ద వివరాలను ఐరాస ప్రధాన కార్యదర్శి భద్రతా సంఘానికి నివేదించవలెన్నారా, ఇవి కంటే పూర్వ పశ్చిమాసియా పరిస్థితిని భద్రతా సంఘం వెంటనే పరిశీలించడానికి మార్గం సుగమం చేయాలని జనరల్ అసెంబ్లీ నేడు ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానంలోని ఈ పేరాను ప్రత్యేకంగా ఓటు తీసుకొన్నారు. ముఖ్యమైన ఈ పేరాను అనుకూలంగా సోవియట్, అమెరికా, బ్రిటన్‌లతో సహా 62 దేశాలు ఓటు వేశాయి. అరబ్ దేశాలతో సహా 27 దేశాలు వ్యతిరేకంగా ఓటు చేశాయి (ఫ్రాన్స్), ఇజ్రాయిల్‌తోసహా 27 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదావేస్తూ, అవసరమైనప్పుడు జనరల్ అసెంబ్లీని తిరిగి సమావేశపర్చే అధికారాన్ని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పజ్వాక్‌కు అధికారమిచ్చే తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో 63 దేశాలు అనుకూలంగాను, 26 దేశాలు వ్యతిరేకంగాను ఓటుచేశాయి. 27 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పశ్చిమాసియా సమస్యను భద్రతా సంఘానికి తిరిగినివేదించేతీర్మానాన్ని ఆస్ట్రియా, ఫిన్లాండ్, స్వీడన్ దేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా జనరల్ అసెంబ్లీలో ఇరాక్, టాంజానియా, సౌదీ అరేబియా, మాలి, అల్జీరియా, ఆఫ్రికా ప్రతినిధులు ప్రసంగించారు.

సమస్యను భద్రతాసంఘానికి తిరిగి నివేదించే సలహా తీర్మానం ముందితోలగిస్తే, తాను ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేస్తానని ఇరాక్ ప్రతినిధి తెలిపారు.

అల్జీరియా ప్రతినిధి తీర్మానాన్ని బలంగా ఖండిస్తూ ఇజ్రాయిల్ బలాల ఉపసంహరణ కోసం జనరల్ అసెంబ్లీలో డిమాండ్ చేసినదానికి వీలులేకుండా సామ్రాజ్యవాదులు నిరాకరించిన దృష్ట్యా, ఈ సమస్యను తిరిగిభద్రతా సంఘానికి నివేదించటం అవసరమని వక్కాణించారు.

ఐరాంతిక చర్చలు

ఇజ్రాయిల్ దురాక్రమణ బలాలను ఉపసంహరించాలని, ఇజ్రాయిల్‌ను అరబ్ దేశాలు గుర్తించాలనికోరే రాజీ తీర్మానాన్ని ఐరాంతిక చర్చలలో సోవియట్, అంగీకరించినందున కూడా అరబ్ దేశాలు దీనిని వ్యతిరేకించినాయని సి. బి. ఎస్ పరిశీలకులు తెలుపుతున్నారు.

ఈ రాజీ తీర్మానానికి కొన్ని అరబ్ దేశాలు అనుకూలంగా వుండగా, మిగతా అరబ్ దేశాలను బలపరుస్తున్న కొన్ని దేశాలుకూడా దాని విషయంలో అనేకాలు ప్రదర్శించినవి. ఈ రెండు కారణాలవల్ల సోవియట్ ఆ రాజీ తీర్మానానికి అంగీకరించి వుంటుందని తెలుస్తున్నది.

ఈ రాజీతీర్మానాన్ని అల్జీరియా, సూడాన్, సిరియా, సౌదీ అరేబియా దేశాలు అరబ్ ప్రత్యేక సమావేశంలో వ్యతిరేకించినవనీ. మిగతా అరబ్ దేశాల ప్రతినిధులు తమ ప్రభుత్వాలనుంచి ఆదేశాలకోసం ఎదురుచూస్తున్నామని చెప్పారని తెలుస్తున్నది.

పట్టణాలలో స్థిరాస్తులపై పన్ను రద్దు

పంజాబు ప్రభుత్వ నిర్ణయం

చండీఘర్, జూలై 21

పట్టణాలలోని స్థిరాస్తులపై పన్నును యీ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీనుండి సంవత్సరానికి 20 శాతం చొప్పున ఐదు సంవత్సరాలలో రద్దుచెయ్యటానికి పంజాబు ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ఆర్థిక, స్థానిక సంస్థలమంత్రి శ్రీ సత్యపాల్ డాంగ్ నేడిక్కడ ప్రకటించారు.

ఆ పన్నును పూర్తిగా రద్దుచేయుటంవల్ల రాష్ట్ర ఖజానాకు 87 లక్షల నష్టం వస్తుందని, స్థానిక సంస్థలపై వచ్చేమొత్తం ఆదాయంపై 10 శాతంపన్నువిధిస్తామనికూడా ఆయనచెప్పారు.

మునిసిపాలిటీలు వసూలు చేసే పన్నులు అలాగే వుంటాయని. భవిష్యత్తులో ఇంటి పన్నును నిర్బంధం చెయ్యాలావద్దా అనే అంశాన్ని ప్రభుత్వంపరిశీలిస్తోందని అన్నారు.

పన్నుల పెంపుదల భారం భరించగలవారిపై పడుతుంది. భరించగలవారికే ఎక్కువ భారం తీసుకుంటామని కూడా అన్నారు.

ప్రస్తుతం మునిసిపాలిటీలలో యిల్లు పన్ను నిర్బంధంకాదని తమ రాష్ట్రంలోని కొన్ని మునిసిపాలిటీలు యింటిపన్ను వసూలు చెయ్యటంలేదనీ కూడా తెలియజేశారు.

శ్రీ ఎం. వి. భద్రం తీర్మానంపై జూలై 28 న రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 22

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలకు సంబంధించిన కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై ఈ నెల 28 న రాజ్యసభలో చర్చ జరుగుతుంది.

మధ్యప్రదేశ్ పరిస్థితి: మిశ్రా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు శ్రీమతి తారకేశ్వరిసిన్హా, శ్రీ పార్థసారథి మధ్యప్రదేశ్‌లో సంభవించినపరిణామాలు అరిచితం మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పార్లమెంటరీపార్టీ నిపాకరియల మేరకు తన మంత్రివర్గాన్ని 20 మందితో సరిపెట్టు కోవలసి వచ్చిందని, తత్ఫలితంగా అసంతృప్తిచెందిన సభ్యులైనట్టు మాజీ మంత్రుల నాయకత్వాన శాసనసభ్యులు కాంగ్రెస్‌నుండి నిష్క్రమించారని శ్రీ మిశ్రా చెప్పారు.

ఒక మాజీ ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గంలో కొనసాగేటట్లుగా, లేదా ఆర్థికశాఖపై పెత్తనం పొందాలని ఆశించారు. వారి జన కాంగ్రెస్ శాసనసభ్యులలో పెద్దమందిని ఆకర్షించి తిరిగి వ్యతిరేకించటంవల్ల ఆయనను మంత్రివర్గంలో చేర్చుకోలేదని శ్రీ మిశ్రా చెప్పారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా మాట్లాడుతూ, ఈ సమస్యలో సాలాగా విశ్వాసం. రాజ్యాంగ సంబంధమైన అంశాలేగాక, రాజకీయమైన అంశాలున్నాయని అన్నారు. శాసనసభను సత్వరం సమావేశపరచవలసిందిగా కోరటం లేదు. కాంగ్రెస్‌నుండి విడిపోయిన శాసనసభ్యులను తిరిగి పార్టీలోకి రాబట్టుకోవటంలో ముఖ్యమంత్రి విఫలమైనట్లు భావిస్తారని అన్నారు.

శాసనసభా సమావేశం జరుగుతుండగా. సమావేశాన్ని అర్థాంతరంగా వాయిదా వేయటం భావ్యంకాదని, సభను రద్దు చేసి మధ్యంతర ఎన్నికలు జరపవలెనని, సముచిత మని శ్రీమతి తారకేశ్వరిసిన్హా అన్నారు.

ప్రజల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోకుండా, లోగడవసరి సభను రద్దు చేయరాదని శ్రీ అక్బర్ అలీఖాన్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా పార్లమెంటరీబోర్డు సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్‌నుంచి విడిపోయిన శాసనసభ్యులలో ఒక్కరినికూడా తాను కట్టుకోలేకపోయానని, ఈ పరిస్థితిలో శాసనసభలో కాంగ్రెసు బలాన్ని గురించి స్పష్టంగా చెప్పజాలనని అన్నారు.

పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నిరాకరించారు.

రాష్ట్రపతితో పార్లమెంటు సభ్యుల భేటీ

ప్రతిపక్షాలకు చెందిన 17 మంది పార్లమెంటు సభ్యులు నేడు రాష్ట్రపతిని కలుసుకొని మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్ష ఐక్యసంఘటన నాయకుని ఆహ్వానించవలసిందిగా గవర్నర్‌నకు ఆదేశమివ్వవలసిందిగా కోరారు.

రాష్ట్రపతిని కలుసుకొన్న పార్లమెంటు సభ్యులలో ప్రముఖులు ఆచార్యకృపలానీ సమరగుహ, జగన్నాథరావు జోషి, ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రభృతులు వున్నారు.

రాజ్యాంగ నిబంధనల ననుసరించి తాను వ్యవహరించగలనని రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది.

ఐక్యసంఘటనకు శాసనసభలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ ఉన్నదని పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతికి వివరించారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ఐక్యసంఘటనకు తగిన బలం శాసనసభలో లేదని గవర్నర్ గట్టిగా అభిప్రాయపడిన పక్షంలో మాత్రమే మధ్యంతర ఎన్నికలకు ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు.

151 మంది సభ్యులు రాష్ట్రపతి ఎదుట హాజరు

మధ్యప్రదేశ్ శాసనసభకు చెందిన ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులు, కాంగ్రెసుకు సలాంకొట్టిన కాంగ్రెసు సభ్యులు మొత్తం 151 మంది నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు.

మధ్యప్రదేశ్ శాసనసభలో ఐక్యసంఘటనకు మెజారిటీ వున్నదని నిరూపించేందుకు వారు నిన్న ఢిల్లీ వచ్చారు.

శాసనసభలోని మొత్తం స్థానాల సంఖ్య 296 రాష్ట్రపతి భవనంలోని అశోకాహాల్‌లో రాష్ట్రపతి శాసనసభ్యులను 15 నిమిషాలపాటు కలుసుకున్నారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీని వెంటనే సమావేశపర్చాలని ప్రధానికి ప్రతిపక్షాల సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 22

కాంగ్రెసుకు సలాం కొట్టిన సభ్యులతోసహా మధ్య ప్రదేశ్ శాసన సభలోని ప్రతిపక్ష సభ్యులు ఈ రోజు ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకొని, శాసనసభలో ఎవరికి మెజారిటీ వుందో తేల్చుకోవటానికి వెంటనే రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

భోపాల్‌లో హర్తాల్

మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని రద్దుచేసి, ప్రతిపక్షాల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేఅవకాశం యివ్వాలని కోరుతూ భోపాల్ పట్టణంలో మరోసారి, మార్కెట్లు ఈరోజు మూసివేశారు.

మధ్యప్రదేశ్ ఐక్య సంఘటన హర్తాళ్‌కు పిలుపు యిచ్చింది.

రాష్ట్రంలోని మిగతా పట్టణాలలో కూడా హర్తాళ్ జరిగినట్లు రాజధానికి వార్తలందాయి. నగరంలో ఎటువంటి దుర్ఘటనలూ జరగలేదు. పరిస్థితి ప్రశాంతంగావుంది.

రాయపూర్, మరి రెండితర పట్టణాలలోనుంచి సంపూర్ణ హర్తాళ్ జరిగినట్లు వార్తలు తెల్పుతున్నాయి.

ఫిరా ఉద్యోగుల సమ్మెకు పార్లమెంటుసభ్యులతోడ్పాటు

ఆటోమేషన్ సమస్యను పునః పరిశీలించేందుకు తక్షణం సమావేశాన్ని జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 22

జూలై 25 వ తేదీన సమ్మె చేయనున్న 40 వేల మంది జీవితభీమా కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మెను బలపరుస్తూ పార్లమెంటులోని వివిధ ప్రతిపక్షాల సభ్యులు నేడు ఒక ప్రకటన చేశారు.

"జీవితభీమా కార్పొరేషన్‌లో ఆటోమేషన్ ప్రవేశపెట్టె సమస్యను తిరిగి పరిశీలించేందుకు తక్షణం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ఆటోమేషన్ సమస్య ఒక్క జీవిత భీమా కార్పొరేషన్ లోనే గాక ప్రయివేటు ప్రభుత్వ రంగాలలోని వివిధ సంస్థలలోని ఉద్యోగులను కూడా దెబ్బతీయగలదని వారు స్పష్టీకరించారు. ఇది ఉన్నత స్థాయిలో తక్షణం పునః పరిశీలించవలసిన విషయం అని పేర్కొన్నారు.

ఈసమస్యను పునః పరిశీలించేంతవరకు కంప్యూటర్లను ప్రవేశపెట్టే చర్యను ఆపు చేయాలని కోరారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు యస్. ఎ. డాంగే. యం. యం. బెనర్జీ. ఇనాసెరియస్ ఉమానాథ్. హెచ్. యన్. ముఖర్జీ, ఫెర్నాండెజ్, సురేంద్రనాథ్ ద్వివేది, డాక్టర్ మైత్రేయికోస్. కె. యల్. గుప్తా. యస్. యం. జోషి. సి. కె. వాసుదేవన్ నాయర్. యస్. ఎ. హెండర్, టి. కె. చౌదరి వున్నారు.

గొల్లపూడి ఐ. ఎల్. టి. డి. కార్మిక నాయకునిపై హత్యా ప్రయత్నం: ఐ. ఎన్. టి. యు. సి. గూండాలచే

విజయవాడ జూలై 22

ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధింపబడిన గొల్లపూడి ఐ. ఎల్. టి. డి కంపెనీ వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ గంగూరి సుబ్బారావు జూలై 19 వ తేదీ రాత్రి 9 గంటలవేళ సి టి బస్సు షాపువద్ద నిలబడి వుండగా ఐ యన్ టి యు సి కి చెందిన గూండాలు ఆయనను హత్య చెయ్యాలనే ఉద్దేశంతో కర్రలతోను. ఇనుపరాడ్‌లతోను విపరీతంగా కొట్టి తీవ్రంగా హింసించారు. ఆయన ఆసుపత్రిలో ప్రమాద స్థితిలో వున్నారు.

విజయవాడ రావటంకోసం ఆయనతో వచ్చిన ఆయనవ్యక్తి ఎంత వారించినా వారు వినిపించుకోలేదు. దెబ్బలకు తాళలేక, ఆయన వృత్తాంతాన్ని చెప్పేసరికి వారు పారిపోయారు. ఆయన రెండుకాళ్ళూ ఎడమచెయ్యి చితక కొట్టారు. రొమ్ముపైన, తలపైన తీవ్రంగా కొట్టారు.

సుబ్బారావుపై దాడిచేసిన వారిలో వల్లా రామయ్య, వల్లా వీరయ్య, వల్లా విశ్వేశ్వరరావు, బొప్పల సుందరరావు, బొప్పల వేణు, గురివిందగుంట నర్సయ్య, బెజ సత్యం, దాతం కోటయ్య, బిందెల జాన్, కొనకం జయలయ్య వున్నారు.

వీరు యిద్దరి ఎవరికి హాజరుకుంటున్నారని తెలిసి, జూలై 4 న సుబ్బారావు పోలీసు పిటిషను పెట్టారు.

లోగడకూడా యిదే విధంగా వీరు గోవిందయ్య, అతని భార్యను కొట్టగా, అకేసు ప్రస్తుతం విచారణలో వుంది. వీరికి కొంత వర్గాలే వృత్తి అయిపోయింది.

గొల్లపూడిలోని స్త్రీ పురుషులను, కంపెనీలోని స్త్రీ పురుష కార్మికులను యీ విధంగా హడలకొట్టి, లొంగదీసుకోవాలని ఆ విధంగా తమ ఆటలు సాగించుకోవచ్చునని యీ దుష్కృత్యాలకు వీరు పూనుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్ మేనేజిమెంటు చేత గుర్తింపు పొందటం, అది ఎ. ఐ. టి. యు. సి కి అనుబంధింపబడివుండటం గొల్లపూడి బ్రాంచి సంఘ కార్మికుల సమస్యలను చిరకాలంగా పరిష్కరిస్తూ రావటం, వారి ఆదరాభిమానాలను చూరగొనటమే ఆ బ్రాంచి సంఘ అధ్యక్షుడు గంగూరిసుబ్బారావుపై ఐ. ఎన్. టి యు సి. తరపు గూండాలు హత్యచెయ్యటానికిప్రయత్నించటానికికారణం. సుబ్బారావును హత్యచేస్తే ఇక గొల్లపూడిలో ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధింపబడిన యూనియన్ వుండదనీ, కొద్దిమందితో యిట్లే వలతాము పెట్టిన పోటీసంఘమే కార్మికులలో పనిచేయవచ్చునని వారి ఆశయుదేశం.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి సి. కంపెనీ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం యీ వార్త తెలియగానే, జూలై 21 న ఆసుపత్రికివెళ్ళి శ్రీ సుబ్బారావును చూసి విషయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కొల్లూరి సత్యనారాయణ యీ వార్త తెలియగానే హైదరాబాదునుండి వచ్చి సుబ్బారావుని చూశారు.

దక్షిణ మధ్య రైల్వే

ముఖ్య ప్రకటన

ఈ రైల్వేకు సంబంధించిన నంద్యాల రైల్వే స్టేషను అజమాయిషీ క్రిందవున్న "అమ్మలమడుగు అవుట్ ఏజెన్సీ" అన్ని విధముల ట్రాఫిక్ 24-7-67 నుండి తిరిగి తెరువబడును. ఈవిషయమై లోగడ ప్రకటించిన పత్రికా ప్రకటన దీనిమూలముగా రద్దవుతుంది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్

Pub 66/67 సికింద్రాబాద్

గోవిందసాహె మృతి

లక్నో, జూలై 21

ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడు, రాష్ట్ర కాంగ్రెసుకమిటీ కార్యదర్శులలో ఒకరు అయిన శ్రీ గోవిందసాహె నేడిక్కడ మరణించారు.

గత 15 రోజులుగా ఆయన అస్వస్థులుగా వున్నారు. ఆయన వ్యక్తిత్వం శాసనసభను నేడు వాయిదా వేశారు. ముఖ్యమంత్రితదితర మంత్రివర్గ సభ్యులు ఆయనభౌతికకాయాన్ని సందర్శించి వచ్చారు.

పాక్ గూఢచారిగా చెప్పబడుతున్న అలీ షాహ్ అనే వ్యక్తి నిన్న న్యూఢిల్లీ నుంచి పాకిస్తాన్ వెళ్ళారు.

రేపల్లెలో 5గురు స్త్రీలతో సహా 53గురు సత్యాగ్రహుల అరెస్టు

జైళ్ళలో చేనేత సత్యాగ్రహుల యిక్కట్లు

రేపల్లె, జూలై 21

రేపల్లె తాలూకా చేనేత కార్మిక సంఘం నడుపుతున్న సత్యాగ్రహం ఉధృతరూపం దాల్చింది. ఈ నెల 18, 19, 20 తేదీల్లో 53 గురు చేనేత కార్మికులు సత్యాగ్రహం చేసి అరెస్టయ్యారు. మూడు రోజులుగా సత్యాగ్రహ ఉద్యమానికి శ్రీయుతులు పసవల కోటి మల్లేశ్వరరావు, కంచుల శివయ్య, గుర్రంటి వెంకటనరసింహారావు, తిరుపతి హనుమంతరావు నాయకత్వం వహించారు. కోనేటిపురం నుంచి 6 గురు, చెరుకుపల్లి నుంచి 5 గురు, పేటేరు నుంచి 18 మంది, భట్టిప్రోలు నుంచి 21 మంది సత్యాగ్రహం చేసినవారిలో వున్నారు. భట్టిప్రోలు నుంచి 5 గురు మహిళలు కూడా పాల్గొన్నారు.

"చేనేత పరిశ్రమను రక్షించండి" "చేనేత కార్మికులకనీసభృతినివ్వాలంటే" అనే నినాదాలతో 12 నుంచితాలూకాచేనేత కార్మికసంఘం ఆధ్వర్యాన సత్యాగ్రహం జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే. ఈ ఉద్యమం గ్రామ గ్రామానికి విస్తరించింది. స్త్రీలు, పిల్లలు, వృద్ధులతో సహా కుటుంబాలకు కుటుంబాలే వచ్చి అరెస్టు అవుతున్నారు. ఇప్పటికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన 110 మంది అరెస్టయ్యారు.

అరెస్టయిన సత్యాగ్రహులను జైళ్ళలో నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కనీససౌకర్యాలు కూడా కలిగించేందుకు అధికార్లు నిరాకరిస్తున్నారు. సత్యాగ్రహులు రాజకీయ ఖైదీలుగా వార్తాపత్రికలు యివ్వడం కూడా నిరాకరిస్తున్నారు. బంధువులు వచ్చి సత్యాగ్రహులను అరసినంత యిచ్చేందుకు కూడా నిరాకరిస్తున్నారు.

ఒక్కొక్క గదిలో 20 మందివరకు కుక్కుతున్నారు. ఈ గదిలో ఇరుకు మురుగు మధ్య వుంచుతున్నారు. [illegible] సత్యాగ్రహులను ప్రత్యేకంగా చూస్తున్నారు. అందుకే సత్యాగ్రహులను క్రిమినల్ ఖైదీలతో సమానంగా చూస్తున్నారు. ఇవే అరెస్టులు జరుగుతున్నాయి. సత్యాగ్రహులను జైళ్ళలో పెట్టి హింసిస్తున్నా సత్యాగ్రహం ఆగదు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని సత్యాగ్రహులకు రాజకీయ ఖైదీల సౌకర్యాలు కల్పించాలని, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. సత్యాగ్రహులు అరెస్టయిన వెంటనే వారిని కోర్టులో పెట్టాలి అనే విషయమై నెలరోజులుగా సబ్ జైల్ సూపరింటెండెంట్ వివాద ంలో సత్యాగ్రహులు తిరస్కరిస్తున్నారు. ఈ సమస్యలను అధికార్ల దృష్టికి తెచ్చినా ఏ మార్పు లేదు.

సభలు-సమావేశాలు

తుమ్మలపాలెం కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభ సమావేశం ది. 25.7.67 తారీఖున ఉదయం 11 గంటలకు జరుగును. సభ్యులంతా సమావేశమునకు హాజరు కావలసినదిగా కార్యదర్శి కోరుచున్నారు.

ఎజండా:

పార్టీ నిర్మాణం. పార్టీ సభ్యత్వం. ఇతర విషయాలు.

ఖమ్మం జిల్లా గీత కార్మికుల సభ

ఖమ్మం, జూలై 20

ఖమ్మంజిల్లా గీత కార్మికుల మహాసభ ఈ నెల 25 వ తేదీన ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు కార్యాలయంలో ఏర్పాటు చేయబడినది. మహాసభకు ప్రదేశ్ గీతపనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ధర్మభిక్షంగారిని ఆహ్వానించడమైనది. సమావేశంలో నేడు ప్రభుత్వం గీత కార్మికుల ఎడల అవలంబిస్తున్న పటిష్ఠ వైఖరి వలనను గీత కార్మికులు పడుతున్న కష్టాలను సమగ్రంగా చర్చించి కార్యక్రమమును నిర్ణయించుట కొరకే ఈ సమావేశము ఉద్దేశింపబడింది. కావున గీత కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సమావేశమును జయప్రదం చేయాలని జిల్లా గీతపనివారల సంఘ అధ్యక్షులు శ్రీ సంపెట రామారావు కోరుచున్నారు.

ఉత్తర వియత్నాంపై బాంబుదాడిని ఆపుచేయాలి

అందుకు సైగాన్ ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించాలని అమెరికాలోని సైగాన్ మాజీ రాయబారి వివరణ

డర్హామ్ (న్యూహాంప్‌షైర్) జూలై 22

ఉత్తర వియత్నాంపై బాంబు దాడులను విరమించవలసినదిగా దక్షిణ వియత్నామ్ అమెరికాను కోరవలసి వుందని అమెరికాలోని దక్షిణ వియత్నామ్ మాజీ రాయబారి ట్రాన్ వాన్ దిన్ నేడిక్కడ సూచించారు.

ఈ అభ్యర్థనను అమెరికా అంగీకరించిన పక్షంలో వియత్నామ్ యుద్ధం అంతం కాగలదని ఆయన నిన్న ఇక్కడ న్యూహాంప్‌షైర్ యూనివర్శిటీలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఉత్తర, దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరగాలని, దక్షిణ వియత్నామ్ ప్రజలు స్థానిక కమ్యూనిస్టు ప్రభుత్వం క్రింద జీవించడానికైనా అవకాశం కావాలని, విదేశీ పాలనకు సమ్మతించ రాదని ఆయన వివరించారు.


జూలై 28 విడుదల!
ఇందిరా రమణ పిక్చర్స్
సత్యమేజయం
నిర్మాత: టి. సి. సుబ్బన్న, దర్శకత్వం పి.వి.రామారావు. B.A.
రచన జి కె మూర్తి. సంగీతం. కోదండపాణి. ఛాయ కన్నప్ప
ఆంధ్ర అరుణ, సీడెడ్ శ్రీలలితా పిక్చర్స్, నైజాం. పాలేశ్వర్, మైసూరు: శ్రీ నటరాజ్

తూర్పుగోదావరి సుజాతా పిక్చర్స్. విజయవాడ



[illegible] విజయవాడ-4